

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-10-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 250, పేజీలు : 10+4 వెల : 6.50



నటి సోనాలీ హత్య వెనుక రూ.10 కోట్ల డీల్! 5లో

నేటి నుంచి ఐసెట్ వెబ్ ఆప్షన్లు 7లో


## కేంద్ర ఉద్యోగులకు హెచ్‌ఆర్‌ఎ పెంపు?



**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులకు కరువుభత్యం పెంచిన మోడీ సర్కారు ఉద్యోగులకు ఇంటిభత్యం కూడా పెంచుతోంది. ఇంటిఅద్దె భత్యం కూడా దీపావళికానుకగా ఇవ్వాలని నిర్ణయించినట్లు ఉద్యోగ వర్గాలు చెపుతున్నాయి. గత ఏడాది హెచ్‌ఆర్‌ఎను పెంచిన కేంద్రం అదే సంవత్సరంలో డిఎ కూడా 28 శాతానికి పెంచింది. ఈ ఏడాది ఇటీవలే కరువుభత్యం 34నుంచి 38శాతానికి పెంచింది. అందువల్ల విధిగా ఈసారి ఇంటి అద్దె అలవెన్స్‌ను కూడా పెంచవచ్చని ఆశతో ఉన్నారు. అయితే ఎంత హెచ్‌ఆర్‌ఎ పెంచాలన్నదానికి ఒక లెక్కఉంది. 2017లోనే ఇందుకు సంబంధించిన నిబంధనలు వచ్చాయి. వాటి ప్రకారం చూస్తే కరువు ≫2



# తాంత్రిక్‌రాజ్ బిజెపిదే!

### యుపిలో భూత వైద్యం కోర్సులు చెప్తున్నారు...
### మాకు లోక్‌తాంత్రిక్ విద్య మాత్రమే తెలుసు
### మోటార్లకు లొంగితే రేపు మీటర్లు పెడతారు
### నిర్మలా సీతారామన్‌పై హరీశ్‌రావు నిశిత విమర్శలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్9:** మునుగోడు ప్రజలు అభివృద్ధికే పట్టం కడతారని రాష్ట్ర వైద్య ఆరోగ్య,ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. గతంలోనే మునుగోడు ప్రజలను మోసం చేశారని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల కోసం టిఆర్ఎస్ ఎన్నో పథకాలు తెచ్చిందని ఆయన తెలిపారు. క్షుద్ర పూజలంటూ బిజెపి నేతలు మాట్లాడటం దారుణమన్నారు. ప్రజాస్వామిక పద్ధతిలో ఉద్యమాలు చేసి అధికారంలోకి వచ్చామని మంత్రి గుర్తు చేశారు. తాంత్రిక విద్యలపై కోర్సులు పెట్టింది బిజెపినే అని హరీశ్ ఆరోపించారు. మునుగోడులో ఓడిపోతామనే భయంతోనే బిజెపి ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు. తెలంగాణకు బిజెపి ఏం చేసిందో చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చేందుకు మతం పేరుతో రాజకీయం చేసేది బిజెపి యేనని. మంత్రతంత్రాలు,మత కల్లోలాలు బిజెపికి తెలిసినంత ఎవ్వరికీ తెలియవన్నారు. భూత వైద్యం కోర్సులను యుపీలో ప్రభుత్వం అమలు చేస్తోందని, బండి సంజయ్ యూపికి వెళ్లి భూత వైద్యం కోర్సు నేర్చుకుంటే బెటర్ అని ఎద్దేవా చేశారు.. తెలంగాణ పథకాలు బాగున్నాయి కాబట్టే... కాపీ కొట్టి కేంద్ర ప్రభుత్వం దేశంలో పేర్లు మార్చి అమలు చేస్తోంది నిజం కాదా? అని మంత్రి హరీశ్ ప్రశ్నించారు. కేంద్ర మంత్రి సీతారామన్ కూడా ఆధారాలు లేకుండా దివాళా కోరుతనంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆమె ఆయుష్మాన్ భారత్,కాళేశ్వరంపై గతంలోనే నాలుక కరచుకున్నారని పేర్కొన్నారు. రూపాయి విలువ దిగజార్చిన సీతారామన్ ఇప్పుడు రాజకీయంగా దిగజారి మాట్లాడుతున్నారని, నిర్మలగారు మాకు తెలిసింది తాంత్రిక్ విద్య కాదు, లోక్‌తాంత్రిక్ విద్య మాత్రమేనని చెప్పారు. నీళ్లు,నిధులు,నియామకాల్లో టిఆర్ఎస్ విఫలం అనే హక్కు సీతారామన్‌కు ఉందా కేంద్రమే కదా పంట కొనలేమని చేతులెత్తేసింది, ఇది సీతారామన్‌కు కనిపించడం లేదని పేర్కొన్నారు. మంత్రతంత్రాలతో మేము అధికారంలోకి రాలేదని, ప్రజా ఉద్యమాలతో మేము ≫2



గుజరాత్‌లోని మోధేరాలో ఆదివారం సోలార్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ

# దేశంలోనే తొలి 'సూర్య గ్రామం'

### గుజరాత్‌లోని మోథేరా అంతటా సౌర విద్యుత్ వెలుగులే
### నేడు మరిన్ని ప్రాజెక్టులు ప్రారంభం

**గాంధీనగర్, అక్టోబరు 9:** దేశంలోని మొట్టమొదటి సంపూర్ణ సోలార్ విద్యుత్‌గ్రామాన్ని ప్రధాని మోడీప్రకటించారు. మూడురోజులపర్యటనకోసం గుజరాత్‌కువెళ్లిన ప్రధానిమోడీ ఆదివారం సాయంత్రం దేశంలోనే తొలి 24 గంటలుపనిచేసే సోలార్ విద్యుత్‌గ్రామంగా మెహసానా జిల్లాలోని మోథేరా గ్రామాన్ని ప్రకటించారు.ప్రాంత ప్రజలకు శరద్‌పూర్ణిమ, వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని సూర్యదేవాలయం ఉన్న గ్రామంగా మోధేరా దేశానికి తెలుసనని ఇకపై దేశ ప్రజలంతా దీన్ని సూర్యగ్రామంగానే గుర్తిస్తారని వ్యాఖ్యానిస్తారు. అంతేకాకుండా మోధేరా గ్రామాన్ని భారత్‌లో మొట్టమొదటి సౌరవిద్యుత్‌గ్రామంగా తీర్చిదిద్దేందుకు అన్నివర్గాల సమిష్టికృషి నిలిచిందని ప్రశంసించారు. భూమిపై సోలార్ విద్యుత్‌ప్లాంట్‌తోపాటు 1300కిపైగా రూఫ్‌టాప్ సోలార్ ≫2


## డిఎంకె చీఫ్‌గా మళ్లీ స్టాలిన్



**చెన్నై,అక్టోబరు 9:** తమిళనాడు డిఎంకె పార్టీ అధ్యక్షుడుగా ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నీటి పారుదలమంత్రి దురైమురుగన్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా మరోసారి ఎన్నికకాగా కోశాధికారిగా కేంద్ర మాజీ మంత్రి టిఆర్‌బాలు ఎన్నికయ్యారు. ఇక డిఎంకె కీలక మండలిలో ఈసారి అత్యంత ప్రధానమైన నిర్ణయాలు తీసుకున్నారు. ఎంపి కణిమోజిని ఈసారి పార్టీ డిప్యూటి జనరల్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆమెతోపాటు సహకార మంత్రి ఐ.పెరియస్వామికూడా ఎన్నికయ్యారు. ఉన్నత విద్యాశాఖమంత్రి కె.పొన్‌ముడి, మాజీ కేంద్ర మంత్రి ఎ.రాజా, ఎంపి అంతియూర్ సెల్వరాజ్‌లు కూడా డిప్యూటి కార్యదర్శులుగా ఎంపికయ్యారు. మాజీ మంత్రి సుబ్బులక్ష్మి జగదీశన్ తన పదవికి ఇటీవలే రాజీనామాచేసారు. ఈ పదవికి కణిమోజిని ఎంపికచేసినట్లు పార్టీవర్గాలు వెల్లడించాయి.

# మునుగోడులో టిడిపి పోటీపై తర్జనభర్జన

### తెలంగాణ టిడిపి నేతలతో చంద్రబాబు బేటీ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్9:** తెలంగాణ టీడీపి నేతలతో ఆ పార్టీ జాతీయ అధినేత,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం తన నివాసంలో సమావేశమయ్యారు. రాష్ట్రంలో తాజారాజకీయపరిస్థితులపై సమీక్షించారు. తెలంగాణలోపార్టీ బలోపేతం,క్షేత్ర స్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణ అమలుపై చర్చ చేశారు. ఇకపై తరుచుగా రాష్ట్ర పార్టీ ఆఫీస్‌ను సందర్శిస్తానని చంద్రబాబు తెలిపారు. నిరంతరం ప్రజల్లో ఉండాలని, సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ, టిడిపి పాలనలో అభివృద్ధి,సంక్షేమం ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన చేశారు. ఈ భేటీలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బక్కని నర్సింహులు, పోలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, అరవింద్‌కుమార్‌గౌడ్, రాష్ట్రవ్యవహారాల ఇన్‌చార్జ్‌కంభంపాటి రామమోహన్‌రావు,జాతీయ పార్టీ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి, ఇదిలా ఉండగా, మునుగోడు ఉప ఎన్నికలలో టీడీపి పోటీ చేయాలా? లేదా? అనే అంశంపై చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గ నాయకులతో సమావేశం అయ్యారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కలి ఐలయ్య యాదవ్,పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు కృష్ణమాచారి, ఉపాధ్యక్షులు బడుగు లక్ష్మయ్య, చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షులు ఎండీ హన్నుబాయ్ తదితరులు ఈ భేటీలో పాల్గొన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేతం అయితేనే బీసీలకు భవిష్యత్ అని, మునుగోడునియోజకవర్గంలో టిడిపి పోటీ చేసిన 3పర్యాయాలు బీసీలకే అవకాశం కల్పించానని చంద్రబాబు చెప్పారు. 90శాతంకు పైగా పేద వర్గాలు ఉన్నప్పటికీ గుర్తింపులేదని, అధికారంలో ఉన్నప్పుడు గెలుపు ఓటమితో సంబంధం లేకుండా టిక్కెట్ ఇచ్చి బీసీ నాయకత్వానికి ప్రోత్సహించానని చెప్పారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు ఫ్లోరిన్ ప్రాంతమైన మునుగోడు నియోజకవర్గానికి కృష్ణా జలాలను త్రాగునీరుగా ఇచ్చింది తెలుగుదేశం ప్రభుత్వమని, ప్రతి డెవలప్మెంట్ చేసింది టిడిపి ప్రభుత్వమేనన్నారు.



## 29 లేదా 30న మునుగోడుకు కెసిఆర్? 2లో



ఆదివారం నర్సాపూర్ సభలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి భూపేందర్

# బిఆర్ఎస్‌కు విఆర్ఎస్ ఖాయం

### మార్పు కోసమే ప్రజలు బిజెపి వైపు
### రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారు
### కేంద్ర మంత్రి భూపేందర్‌యాదవ్

**నర్సాపూర్,,అక్టోబర్ 9 .ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమంలో నీళ్ళు నిధులు, నియామకాలు అంటు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రగల్బాలు పలికి అమరుల త్యాగాలపై తెలంగాణ సాధించుకున్న తరువాత ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చాడని కేంద్ర మంత్రి భూపెందర్‌యాదవ్ అన్నారు. ఆదివారం నర్సాపూర్‌లో బిజెపి పార్టీలో చేరికల సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ భహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి భూపెందర్‌యాదవ్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన సమయంలో తెలంగాణా రాష్ట్రం ధనిక రాష్ట్రంగా ఉండేదని కాగా ప్రస్తుతం కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా మార్చాడన్నారు. తెలంగాణ ప్రజలు కెసిఆర్ పాలనతో విసుచెందిఉన్నారని దీంతో మార్పు కోసం తెలంగాణ ప్రజలు బిజెపి పార్టీలోచేరుతున్నారని తెలిపారు. ప్రధాని నరేంద్రమోడి నాయకత్వంలో బిజెపి ప్రజస్వామ్య పార్టీగా ఎదుగుతూ రామ మందిర నిర్మాణం, 370 అర్టికల్ వంటి వి ప్రవేశపెట్టి దేశ సమగ్ర అభివృద్ధికి ప్రదాన మంత్రి విశేషంగా కృషి చేస్తున్నాడని అన్నారు.తెలంగాణ ప్రజలు త్వరలోనే బిఆర్ఎస్ పార్టీకి సిఆర్ఎస్ ఇవ్వనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలోబిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్, రాష్ట్ర ఇంచార్జీ తరుణ్‌చుగ్, జాతీయ కార్యదర్శి సత్యకుమార్, చేరికల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే ఈటెల రాజెందర్, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు,జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, మాజీ మంత్రి బాబుమోహన్, నియోజకవర్గ ఇంచార్జ్ సింగాయిపల్లి గోపి, నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ మురళీయాదవ్, మాజీ జడ్పిచైర్ పర్సన్ రాజమణి మురళీయాదవ్,గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు చిన్న రమేష్‌గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ గోడ రాజెందర్, కౌన్సిలర్ బుచ్చేష్‌యాదవ్, తలరమేశ్‌యాదవ్, జిల్లా అధికార ప్రతినిది కొత్త శ్రీనివాస్ గుప్త, మండల అధ్యక్షులు బాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నాయకులు నర్సింగరావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి బడులు పునః ప్రారంభం



**హైదరాబాద్, అక్టోబరు 09, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని విద్యా సంస్థలు దసరా సెలవుల అనంతరం నేటి(సోమవారం) నుంచి పునః ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలోని పాఠశాలలకు సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్9 (ఆదివారం) వరకు దసరా (మొదటి టర్మ్) సెలవులు కొనసాగగా.. నేటి నుంచి ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ అన్ని యాజమాన్యాల స్కూల్స్ పునః ప్రారంభం కానున్నాయి. ఇక జూనియర్, డిగ్రీ కాలేజీలకు అక్టోబర్ 2 నుంచి దసరా సెలవులు కొనసాగగా నేటి నుంచి కాలేజీలు కూడా పునః ప్రారంభం అవుతున్నాయి. పాఠశాలలకు 14 రోజులపాటు.. కాలేజీలకు 8 రోజులపాటు దసరా సెలవులు ఇచ్చారు. అయితే ఉస్మానియా యూనివర్సిటీలో మాత్రం సెప్టెంబర్26 నుంచి ఆదివారం వరకు దసరా సెలవులును ≫2

# ఇసికి ఫిర్యాదు చేస్తాం

### టిఆర్ఎస్ వసూళ్లను బహిర్గతం చేస్తాం
### ఎంపి కోమటిరెడ్డి ప్రచారానికి వస్తారు
### బిజెపి, టిఆర్ఎస్ మధ్య శత్రు భేదం లేదు.. మిత్ర భేదమే..
### కాంగ్రెస్ సీనియర్లు భట్టి, దామోదర్‌రెడ్డి తదితరులు



హైదరాబాద్‌లో ఆదివారం సమావేశమైన కాంగ్రెస్ సీనియర్ నేతలు భట్టి, దామోదర్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త:** బిజెపి,టిఆర్ఎస్‌ల మధ్యమిత్రభేదమే తప్ప శత్రుభేదం లేదని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం హైదర్‌గూడ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఏఐసిసి సెక్రటరీలో భేటి అయ్యారు. ఈ భేటిలో సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీనియర్ నేతలు రాంరెడ్డి దామోదరరెడ్డి, అంజన్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మునుగోడు ఉపఎన్నిక ప్రచారంపై ముఖ్యనేతలతో చర్చించామన్నారు. ఈనెల 14 వరకు ముఖ్యనేతలతంతా మునుగోడున ప్రచారంలోనే ఉంటారన్నారు. ఎంపి కోటిమరెడ్డి వెంకటరెడ్డి ప్రచారానికి వస్తారన్నారు. రాహుల్ పాదయాత్ర ఈనెల 23న ఉదయం 7గంటలకు తెలంగాణలో ప్రారంభం అవుతుందన్నారు. అక్టోబరు 31న ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా నెక్లెస్ రోడ్లుఒ భారీ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని, ఈ కార్యక్రమంలో రాహుల్‌గాంధీ పాల్గొంటారన్నారు. 2రోజుల్లో పాదయాత్ర రూట్‌మ్యాప్‌పై స్పష్టత ఇస్తామన్నారు. వాటల పంపకం విషయంలోనే టిఆర్ఎస్, బిజెపి మధ్య పంచాయతీ నడుస్తుందన్నారు. విక్రమార్కుడు సినిమాలోరవితేజ, బ్రహ్మానందతో టిఆర్ఎస్, బిజెపిని పోల్చారు. గులాబి వసూళ్లపై సెంట్రల్ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికపైనే ప్రధానంగా చర్చ జరిగిందన్నారు. మునుగోడులో గెలుపుమాదే అన్నారు. నవంబరు 6న అద్భుతమైన ఫలితాలను చూస్తారన్నారు. మంత్రి కెటిఆర్ కాంగ్రెస్ ఎంపిలపై చేసిన వ్యాఖ్యలు నిరాధారణమైవని అన్నారు. నేను భారత్ జోడో కో -ఆర్డినేటర్‌గా ఉన్నానన్నారు. కాంగ్రెస్‌లో కోవర్టులు ఎవరూ లేరన్నారు. ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మునుగోడు ప్రచారంలో పాల్గొంటారన్నారు. సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ మునుగోడులో ఎలాంటి వ్యూహం అవలంభించాలన్నదానిపైనే చర్చించామన్నారు. ముఖ్య నేతలంతా మునుగోడుపై దృష్టిసారించామన్నారు. ఎంపి కోమటిరెడ్డిపై ఎలాంటి అనుమానాలు వద్దని, పార్టీ విజయం కోసం పనిచేస్తారన్నారు.



ఆదివారం ఇసికి ఫిర్యాదు చేస్తున్న టిఆర్ఎస్ నేతలు

# రాజగోపాల్‌ను అనర్హుని చేయండి

### రూ.18వేల కోట్ల కాంట్రాక్ట్ ప్రాజెక్టు తీసుకొని బిజెపిలో చేరారు
### ఇసి ప్రధానాధికారి వికాస్‌రాజ్ ఇంటికి వెళ్లి టిఆర్ఎస్ ఫిర్యాదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్9:** మునుగోడు బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిపై టిఆర్ఎస్ నేతలు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. వేల కోట్ల ప్రాజెక్టు తీసుకొని బిజెపిలో చేరానని చెప్పిన ఆయనను అనర్హుడిగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్‌ను ఆయన ≫2

# బిజెపిదే

అధికారంలోకి రాలేదన్నారు. ప్రజా ఉద్యమాలతో అధికారంలోకి వచ్చామని, బిజెపి ప్రభుత్వం వారణాసి హిందు విశ్వవిద్యాలయంలో భూత వైద్యం కోర్సు ప్రారంభించిందన్నారు. ఈ కోర్సుకు రూ.50వేల ఫీజుగా నిర్ణయించారన్నారు. నల్ల పిల్లులు, చేతబడులు, నిమ్మకాయలు, మిరపకాయలు ఇవన్నీ బిజెపికి తెలుసునన్నారు. మునుగోడు ఉప ఎన్నిక బిజెపి తెచ్చి పెట్టిన ఉప ఎన్నిక అని, బిజెపి దొడ్డిదారిన కేంద్రంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఉప ఎన్నికలో గెలవాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. ఒక్కో నేతకు ఒక్కో రేటు చెల్లించి బిజెపి కొనుగోలు పర్వానికి తెర లేపిందన్నారు. నేతలకు ఇవ్వడానికి బిజెపి 200 బ్రిజాకార్లు, 2వేల మోటార్ బైక్‌లు బుక్ చేసినట్లు మాకు స్పష్టమైన సమాచారం అందిందన్నారు. మా టిఆర్ఎస్ కార్యకర్తలు నిరంతరం నిఘా పెట్టారని చెప్పారు. ఏఏ ఏజెన్సీల్లో బుక్ చేశారో మాకు సమాచారం ఉందని చెప్పారు. మునుగోడు ప్రజలు ఆత్మగౌరవం గెలవాలా, రాజగోపాల్‌రెడ్డి ధనం గెలవాలా ఆలోచించుకోవాలి పేర్కొన్నారు. రూ.15కోట్ల కాంట్రాక్టుకోసంరాజగోపాల్‌రెడ్డి తెచ్చిన ఉప ఎన్నిక ఇదిఅని, ఈ8ఏండ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసింది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏం చేసిందనేది మునుగోడు ప్రజల కళ్ల ముందు ఉందనితెలిపారు.తెలంగాణ చేసిన పనులకు కేంద్రమే అవార్డులు ఇస్తున్న పరిస్థితి ఉండగా, బిజెపికి చెప్పుకోవడానికి ఏం లేక దిక్కుమాలిన దిగజారు రాజకీయం చేస్తోందన్నారు. అమ్ముడు తప్ప బిజెపికి ఏం తెలియదు, రైళ్లు, విమానాశ్రయాలు అన్నింటినీ అమ్మేస్తున్నారని ఆరోపించారు. దేశంలో 16 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే వాటిని నింపరని, రూపాయి విలువ దిగజార్చారని పేర్కొన్నారు. సైన్యంలో కేంద్రం కాంట్రాక్టు పద్ధతి తెచ్చిందని, మేము చేసినవి చెప్పుకోవడానికి చాలా ఉన్నాయని బిజెపికి ఏం లేకనే క్షుద్ర విద్యలు, మూఢ నమ్మకాలు అంటూ పుకార్లు సృష్టిస్తున్నారని చెప్పారు. ఆ విద్యలన్నీ బిజెపికి తెలుసునని పేర్కొన్నారు. ఎనిమిదేళ్లలో భర్తీ చేసిన ఉద్యోగాలపై మేము శ్వేతపత్రం ప్రకటిస్తామని, కేంద్ర ఉద్యోగాలపై మీరు ప్రకటిస్తారా అని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను ప్రశ్నించారు. తప్పుడు ప్రకటనలు చేసి బిజెపి తెలంగాణ ప్రజల మనసు గెలవలేదని, మునుగోడులో టిఆర్ఎస్ గెలుస్తుందని మాకు సంపూర్ణ విశ్వాసం ఉందని పేర్కొన్నారు. మోటార్లు కావాలా మీటర్లు కావాలా అని మునుగోడు ప్రజలను ప్రశ్నించారు. బిజెపి చెప్పేవి నీతులు తవ్వేవి గోతులు, మునుగోడులో బిజెపి చేసే అరాచకాలపై నిఘా పెడతామని, ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.




ఆదివారం ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన అఖిల భారత వైశ్ మహాసమ్మేళన్‌లో ప్రసంగిస్తున్న సమ్మేళన్ జాతీయ అధ్యక్షుడు డా. గిరీష్‌కుమార్ సంఘీ. సభకు హాజరైన ప్రతినిధులు

# రాజకీయాల్లో న్యాయమైన వాటా కోసం ఉద్యమిద్దాం

## వైశ్ సామాజికవర్గానికి డా.గిరీష్ కుమార్ సంఘీ పిలుపు

**ప్రయాగ్‌రాజ్, అక్టోబర్ 9 :** వైశ్ సామాజికవర్గం రాజకీయాల్లో తమకు రావాల్సిన న్యాయమైన వాటా కోసం ఉద్యమం చేయాలని వైశ్ మహాసమ్మేళన్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీసభ్యుడు గిరీష్‌కుమార్ సంఘీ పిలుపునిచ్చారు. అందుకోసం గ్రామాలకు వెళ్లాలని ఆయన సూచించారు.
ఉత్తర్‌ప్రదేశ్‌లో వైశ్ సామాజికవర్గం 20 నుంచి 25 శాతం వరకూ ఉన్నారని.. అయితే, జనాభాకు అనుగుణంగా వారికి రాజకీయ ప్రాతినిధ్యం లేదని తెలిపారు. యుపిలో బిజెపి గెలవని స్థానాలు మా సామాజిక వర్గానికి ఇస్తే గెలిచి చూపిస్తామని సంఘీ ధీమా వ్యక్తం చేశారు. బిజెపి యుపి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, ప్రస్తుతం ఆ రాష్ట్ర జలశక్తి మంత్రి స్వతంత్రదేవ్‌సింగ్ సమక్షంలోనే గిరీష్ సంఘీ ఈ డిమాండ్ చేశారు. దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థల్లో వైశ్ సామాజికవర్గం కీలక పాత్ర పోషిస్తుందని గిరీష్‌సంఘీ గుర్తు చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైశ్ సామాజికవర్గానికి మూడు, నాలుగు రెట్లు సీట్లు కేటాయించాలని సంఘీ డిమాండ్ చేశారు. సదస్సులో ప్రసంగించిన స్వతంత్రదేవ్‌సింగ్..భారత సమాజానికి వైశ్ సామాజికవర్గం అందిస్తున్న సేవలను కొనియాడారు. వైశ్ సామాజికవర్గం తమ నైపుణ్యతతో ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్నారని సింగ్ గుర్తు చేశారు. యోగి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత యుపిలో వైశ్ సామాజికవర్గంపై వేధింపులు లేవని ఆయన స్పష్టం చేశారు. కరోనా సమయంలోనూ వైశ్ సామాజికవర్గం పేద ప్రజలకు సాయం చేసిందని తెలిపారు. బీహార్ మాజీ ఉపముఖ్యమంత్రి తార్కిషోర్ ప్రసాద్ మాట్లాడుతూ..వైశ్ సామాజికవర్గం వివిధ ప్రాంతాల్లో వివిధ పేర్లతో ఉన్నదని గుర్తు చేశారు. ఈ సామాజికవర్గం వ్యవస్థీకృతం కావాల్సి ఉన్నదని ఆయన సూచించారు.

# 29 లేదా 30న మునుగోడుకు కెసిఆర్?

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్9:** మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సన్నద్ధమయ్యారు. ఈమేరకు ఈనెల 29 లేదా 30న ఆయన మునుగోడు వెళ్లనున్నారు. మునుగోడు ఉప ఎన్నికపై ఆయన పూర్తి స్థాయిలో దృష్టి సారించారని తెలుస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలకు కీలక బాధ్యతలు కట్టబెట్టారు. మునుగోడు గెలుపుతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో టిఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసుకోవాలని టిఆర్ఎస్ అధిష్ఠానం భావిస్తోంది. అదీగాక సాధారణ అసెంబ్లీ ఎన్నికలకు సంవత్సరం వ్యవధి మాత్రమే ఉంది. ఇలాంటి సమయంలో మునుగోడు నియోజకవర్గానికి ఉప ఎన్నికను సిఎం కెసిఆర్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఈ విజయంతో ఒక దెబ్బకు రెండు పిట్టలు అన్న చందంగా బిజెపి, కాంగ్రెస్ పార్టీలను మళ్లీ రెండు, మూడు స్థానాలకే పరిమితం చేయాలని చూస్తున్నారు. ఈ రెండు పార్టీలకు డిపాజిట్లు కూడా దక్కకుండా ఉప ఎన్నిక మొత్తం వన్‌సైడ్‌గా జరిగే విధంగా కెసిఆర్ ప్రణాళికలను రూపొందిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నాగార్జునసాగర్, హుజూర్‌నగర్ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు జరిగాయి. ఇందులో హుజూర్‌నగర్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ నుంచి టిఆర్ఎస్ పార్టీ భారీ మెజారిటీతో విజయాన్ని దక్కించుకున్న విషయం తెలిసిందే. ఆ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించిన అప్పటి పీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నల్లగొండ ఎంపీగా విజయం సాధించడంతో ఎన్నిక అనివార్యంగా మారింది.

# దేశంలోనే తొలి 'సూర్య గ్రామం'

వ్యవస్థలను ఏర్పాటుచేసిన గ్రామంగా మోఢేరా గ్రామం రూపుదిద్దుకుంది. నివాసితభవనాలు, ప్రభుత్వ భవనాలుమొత్తం సోలార్ విద్యుత్‌తోనే నడుస్తాయి. ఇందుకోసం గుజరాత్‌ప్రభుత్వంతోపాటు మెహసానా జిల్లా యంత్రాంగం, మోఢేరా గ్రామ ప్రజాప్రతినిదులు కూడా అకుంఠిత దీక్షతో కృషిచేసి గ్రామం మొత్తాన్ని సోలార్‌గ్రామంగా ప్రకటించేందుకు సంపూర్ణ సహకారం అందించారు. అలాగే మోఢేశ్వరిమాత ఆలయాన్ని సందర్శిస్తారు. గుజరాత్‌లోని రెండుజిల్లాల్లోపర్యటించి 14,600 కోట్ల అభివృద్ధిపనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలుచేస్తారు. ఆదివారం మెహసానా జిల్లాలోని మోదేరా గ్రామంలో 3900 కోట్ల విలువైన అభివృద్ధిప్రాజెక్టులకు ఆదివారం సాయంత్రమే శంకుస్థాపనలుచేసారు. అక్కడే ఉన్న సూర్యమందిరంలోకూడా ప్రార్థనలునిర్వహిస్తారు. అలాగే సోమవారం ప్రధాని భారుచ్‌జిల్లాలో 8వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను జాతికి అంకితంచేస్తారు. అహ్మదాబాద్‌లో మోడీషైక్షానిక్ శంకుల్ విద్యాసంస్థల కాంప్లెక్స్‌ను కూడా ప్రారంభిస్తారు. అలాగే జామ్‌నగర్‌లో 1460 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టుకు శంకుస్థాపనచేస్తారు. మంగళవారం పిఎం మోడీ రాజ్‌కోట్‌జిల్లాలోని జామ్‌కన్‌దోర్నా లో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. అహ్మదాబాద్‌లో 1300 కోట్లతో సివిల్ ఆసుపత్రికి కూడా శంకుస్థాపనచేస్తారు. పొరుగుననే ఉన్న మధ్యప్రదేశ్‌లో ఉజ్జయిని మహాకాళేశ్వరీ మాత దేవాలయాన్ని సందర్శిస్తారు. ఈ ఏడాదిచివరిలో గుజరాత్‌శాసనసభకు ఎన్నికలు ప్రకటించనుండటంతో ప్రధానిమోడీ స్వరాష్ట్రంపై ఫోకస్‌పెంచారు. పదిరోజుల వ్యవధిలోనే రెండోసారి గుజరాత్‌లోని వివిధ జిల్లాల్లోపర్యటనలకు వచ్చారు. ఎన్నికలు సమీపించేకొద్దీ మోడీ స్వరాష్ట్రంపై ఫోకస్ మరింతపెంచుతారన్న భావన వ్యక్తం అవుతోంది.

# కేంద్ర ఉద్యోగులకు హెచ్‌ఆర్ఎ పెంపు?

భత్యం అనేది 25శాతానికి దాటితే ఇంటి అద్దె అలవెన్స్‌ను కూడా పెంచాలి. ఏడో వేతన సంఘం ప్రకారం ఎక్స్ కేటగిరీ పట్టణాల్లోని ఉద్యోగులకు హెచ్‌ఆర్ఎ మూలవేతనంలో 27శాతంగా ఉండాలి. వైకేటగిరీ పట్టణాల ఉద్యోగులకు మూలవేతనంలో 18శాతం జడ్‌కేటగిరీ ఉద్యోగులకు హెచ్‌ఆర్ఎ బేసిక్ వేతనంలో తొమ్మిదిశాతంగా ఉండాలి. అయితే ఈమూడు కేటగిరీల్లోని పట్టణాల్లో ఉద్యోగులకు కనీస హెచ్‌ఆర్ఎ వరుసగా రూ.5400, రూ.3600, రూ.1800గా నిర్ణయించారు. ఎక్స్‌కేటగిరీలోని ఉద్యోగులకు హెచ్‌ఆర్ఎ 4నుంచి ఐదుశాతంపెరుగుదల ఉంటుందని అంచనా. వైకేటగిరీ ఉద్యోగులకు రెండుశాతం, జడ్‌కేటగిరీలోని వారికి హెచ్‌ఆర్ఎ ఒకటిశాతం అయినాపెరుగుతుందన్న అంచనాలున్నాయి. 25వేల మూలవేతనం ఉన్న ఉద్యోగికి ప్రస్తుతం హెచ్‌ఆర్ఎ 27శాతంగా ఉంది. నాలుగుశాతంపెంచితే 31శాతం అఈవుతుంది. అప్పుడు హెచ్‌ఆర్ఎ 7750గా మారుతుంది. అదే దామాషాలో ఇతర కేటగిరీ ఉద్యోగులకు కూడా హెచ్‌ఆర్ఎ పెరిగే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఆశతో ఉన్నారు.

# నేటి నుంచి బడులు పునః ప్రారంభం

ఇచ్చారు. మిగిలిన యూనివర్సిటీలు మాత్రం అక్టోబర్ 2 నుంచి 9 వరకు దసరా సెలవులను ప్రకటించాయి. రాష్ట్రంలోని అన్ని రకాల విద్యా సంస్థలకు కూడా ఆదివారం వరకు దసరా సెలవులు కొనసాగగా.. నేటి నుంచి విద్యా సంస్థలు యధావిధిగా ప్రారంభం కానున్నాయి.



చెన్నై మైలాపూర్ మార్కెట్లో ఆదివారం కూరగాయలు కొంటున్న కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్

# సామాన్యగృహిణిలా ఆర్థికమంత్రి కూరగాయల కొనుగోలు

## చెన్నై మైలాపూర్ మార్కెట్‌లో కేంద్రమంత్రి సీతారామన్ ప్రత్యక్షం

**చెన్నై,అక్టోబరు 9:** దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఓసాధారణ గృహిణిలా కూరగాయల మార్కెట్‌లో కనిపించారు. తమిళనాడు రాజధాని చెన్నైకు చేరుకున్న ఆమె అక్కడ మైలాపూర్‌ప్రాంతంలో కూరగాయల మార్కెట్‌కువెళ్లి పలురకాల కూరగాయలను కొనుగోలుచేసారు. ధరల వివరాలను తెలుసుకుని ఆమె స్వయంగా కూరగాయలు ఎలా ఉన్నాయో పరిశీలించి మరీ వాటిని కొనుగోలుచేసారు. అక్కడే ఉన్న కూరగాయల వ్యాపారులతో స్థానిక ప్రజలతో మాట్లాడారు. ఓ కేంద్రమంత్రి స్వయంగా కూరలు కొనేందుకు మార్కెట్‌కు రావడంతో స్థానికులు ఆమెతో మాట్లాడేందుకు ఎగబడ్డారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు, విడియోను నిర్మలా సీతారామన్ తన అధికారిక ట్విట్టర్‌ఖాతాలోపోస్టుచేసారు. ఇవి సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. నిజానికి ధరల పెరుగుదల విషయంలో ఆర్థికమంత్రిని కేంద్రాన్ని ప్రతిపక్షాలనేతలు విమర్శిస్తున్నారు. అలాంటి సమయంలో ఆమె ఓ సామాన్య మహిళగా వెళ్లి కూరగాయలు కొనుగోలుచేయడం సంచలనం కలిగించింది. ధరలు పెరగలేదని సంకేతాలిచ్చేందుకే ఇలా సామాన్యుల్లో కలిసారని విశ్లేషకులు చెపుతున్నారు. నిర్మలా పోస్టులకు సోషల్‌మీడియాలోమిశ్రమ స్పందన వస్తోంది. పెరిగినధరలను తెలుసుకునేందుకు వెళ్లినందుకు ధన్యవాదాలు అంటూ కొందరు పోస్టులు పెడితే ఓ ఆర్థికమంత్రే ప్లాస్టిక్‌క్యారీబ్యాగ్‌లు ఉపయోగించడం ఏమిటని కొందరు ప్రశ్నించారు. గతంలో తెలంగాణ పర్యటనలోకూడా ఓరేషన్ దుకాణానికివెళ్లి మోడీ ఫ్లెక్సీ ఫోటో ఎందుకు పెట్టరని నిలదీసారు. రేషన్‌బియ్యంలో కేంద్రంవాటా, రాష్ట్రవాటా, లబ్దిదారులనుంచి ఎంత తీసుకుంటున్నారని కామారెడ్డిజిల్లాకలెక్టర్‌నుప్రశ్నించారు. ఇపుడుహటాత్తుగా చెన్నై కూరగాయల మార్కెట్‌లోప్రత్యక్షం కావడం వెనుక ధరల పెరుగుదలపై విపక్షాల నిరసనలను పక్కనపెట్టించేందుకేనని రాజకీయ పార్టీల్లో వినవస్తోంది.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:09/10/22

DAY - SINGAM SERIES Dr No:155
1st Prize Rs.100000/- 225816
2nd Prize Rs.7000/- 44565
3rd Prize Rs.3500/-
00741 31891 38636 47654 61445
70162 73439 82511 89492 97861
4th Prize Rs.200/-
0957 1444 2101 2601 2720 3285 5912
5960 9245 9363
5th Prize Rs.100/-
1604 2772 3130 3359 5040 7169 7225
7441 7883 9334
6th Prize Rs.50/-
0141 1551 2240 4201 5706 7280 8552
0204 1601 2622 4493 5753 7544 8607
0240 1635 3018 4559 5997 7567 8617
0281 1644 3140 4770 6205 7598 8953
0290 1648 3266 4833 6229 7648 9178
0333 1659 3385 4936 6255 7692 9236
0592 1686 3501 5070 6258 7698 9244
0636 1741 3516 5088 6275 8034 9262
0721 1790 3792 5218 6448 8054 9263
0961 1887 3961 5274 6517 8083 9991
0974 1966 3966 5349 6653 8176
1149 2012 3987 5382 6749 8242
1338 2068 4047 5530 6987 8372
1385 2156 4065 5672 7150 8438
1408 2159 4154 5690 7268 8467

DAY - KUIL SERIES Dr No:155
1st Prize Rs.100000/- 842397
2nd Prize Rs.7000/- 11844
3rd Prize Rs.3500/-
23156 29735 52859 54439 62022
79197 83524 84433 90710 91252
4th Prize Rs.200/-
0380 0825 1792 2545 3591 3920 4454
5678 8445 8794
5th Prize Rs.100/-
0041 0205 1206 2955 5096 5180 6044
6053 6290 9133
6th Prize Rs.50/-
0057 1821 3006 4631 6185 7991 9032
0089 1822 3188 4712 6258 8155 9092
0230 1957 3195 4786 6304 8183 9254
0468 2008 3243 4892 6327 8289 9263
0492 2161 3408 5249 6354 8292 9511
0505 2232 3505 5254 6728 8321 9727
0629 2266 3808 5373 6743 8429 9851
0862 2420 3979 5471 6750 8463 9854
1029 2431 4122 5503 6810 8602 9897
1110 2441 4249 5569 6817 8773 9959
1211 2498 4395 5730 6911 8817
1221 2510 4417 5776 6984 8876
1280 2626 4490 5820 7417 8892
1310 2660 4534 5892 7838 8917
1352 2668 4552 6024 7900 8975

ROSA DEER SILVER SUNDAY
DrawDate on:09/10/22

DAY - ROSA SERIES Dr No:155
1st Prize Rs.100000/- 472252
2nd Prize Rs.7000/- 61276
3rd Prize Rs.3500/-
00972 02465 04238 11420 16631
30298 77920 86040 94194 94526
4th Prize Rs.200/-
0944 2173 2553 3558 4603 4713 5428
6239 7688 9223
5th Prize Rs.100/-
0065 0068 1811 2170 4569 4709 6649
7059 7797 9132
6th Prize Rs.50/-
0081 1715 2904 4592 6443 7756 9025
0290 1843 2908 4632 6657 7939 9066
0322 1945 3064 4665 6844 7974 9282
0378 1965 3360 4762 6862 7983 9322
0418 1988 3387 4824 6872 8016 9397
0441 2081 3465 4889 7144 8047 9507
0451 2091 3643 4971 7246 8112 9656
0461 2255 3658 5082 7371 8218 9827
0570 2366 3735 5161 7382 8393 9855
0584 2411 3774 5386 7430 8434 9986
0664 2519 3791 5416 7451 8449
0981 2596 3807 5818 7485 8647
1006 2663 3859 5932 7511 8690
1161 2664 4006 5991 7562 8821
1558 2772 4571 6183 7614 8928

DAY - DEER SERIES Dr No:155
1st Prize Rs.100000/- 387139
2nd Prize Rs.7000/- 78098
3rd Prize Rs.3500/-
05587 23774 33357 35838 39916
43007 54340 78549 79153 99859
4th Prize Rs.200/-
0343 0542 0985 1474 2068 3432 5957
7568 9595 9719
5th Prize Rs.100/-
2018 2372 2489 5822 7332 7775 7889
8112 8588 9359
6th Prize Rs.50/-
0204 1172 2353 4126 6273 7625 8931
0272 1199 2406 4168 6335 7675 8991
0464 1221 2548 4188 6369 7724 9080
0509 1308 2645 4468 6503 7735 9373
0519 1310 2655 4832 6592 7768 9416
0645 1587 3195 5006 6837 7830 9604
0649 1672 3225 5029 6901 7962 9620
0730 1676 3415 5270 6909 8141 9684
0802 1686 3620 5323 6928 8328 9807
0807 1842 3719 5409 7019 8387 9861
0829 2001 3746 5432 7157 8443
0841 2060 3777 5446 7171 8598
1002 2152 3861 5499 7229 8770
1016 2172 3977 5670 7249 8867
1119 2347 4068 6122 7504 8918

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:09/10/22

DAY - THANGAM SERIES Dr No:155
1st Prize Rs.100000/- 561748
2nd Prize Rs.7000/- 55405
3rd Prize Rs.3500/-
00985 02411 03084 16098 27924
34205 42235 70701 89848 94448
4th Prize Rs.200/-
2331 2894 2950 3596 4755 9405 9473
9593 9601 9815
5th Prize Rs.100/-
1567 2027 3665 5231 6165 6477 7402
8934 9066 9226
6th Prize Rs.50/-
0050 1938 3187 4343 6197 7777 8989
0059 1969 3254 4456 6270 8173 9021
0243 1970 3378 4612 6323 8195 9215
0451 2055 3391 4616 6351 8217 9342
0478 2126 3393 4661 6501 8526 9699
0534 2248 3711 4673 6594 8637 9751
0604 2292 3736 5004 6602 8733 9802
0694 2467 3760 5054 6970 8744 9896
0744 2630 3816 5228 7010 8773 9901
0821 2702 3872 5357 7445 8791 9911
0912 2761 3883 5375 7447 8800
1000 2860 3902 5471 7586 8816
1639 2932 4071 5771 7655 8821
1890 2991 4118 6014 7661 8869
1913 3024 4209 6062 7740 8955

DAY - VAIRAM SERIES Dr No:14
1st Prize Rs.50000/- 243426
2nd Prize Rs.7000/- 22341
3rd Prize Rs.3500/-
00558 06576 22483 32857 37519
53988 57632 60007 60983 64986
4th Prize Rs.200/-
1821 2950 3357 7430 7702 8211 8325
8987 9575 9675
5th Prize Rs.100/-
0147 2727 3361 5208 5591 5821 7061
7187 9510 9751
6th Prize Rs.50/-
0022 1698 3283 5022 6515 7826 9225
0025 1709 3459 5070 6643 7837 9404
0272 1768 3517 5532 6749 7845 9584
0516 1812 3610 5534 6938 7930 9634
0597 1927 3635 5577 7003 7937 9718
0734 1984 3710 5582 7011 8260 9793
0750 2062 4046 5700 7069 8327 9872
0908 2100 4089 5732 7131 8508 9915
1051 2412 4866 5801 7167 8515 9957
1142 2414 4883 5979 7203 8710 9981
1374 2505 4933 6051 7293 8770
1391 2537 4942 6158 7437 8821
1465 2676 4944 6204 7552 9144
1666 2763 4974 6217 7586 9150
1695 2955 5006 6437 7820 9200

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:09/10/22

DAY - NALLANERAM SERIES Dr No:155
1st Prize Rs.50000/- 191719
2nd Prize Rs.7000/- 37270
3rd Prize Rs.3500/-
01014 05030 07132 25375 34782
44854 68207 92219 92268 93770
4th Prize Rs.200/-
2206 4116 4471 6545 7145 7263 7855
8100 8878 9841
5th Prize Rs.100/-
0467 2438 3452 3682 3899 3977 5580
6816 7552 8897
6th Prize Rs.50/-
0066 1806 3761 4556 5987 7577 8806
0320 1810 3762 4615 6211 7631 9028
0492 2234 3763 4651 6379 7678 9167
0509 2306 3771 4931 6803 7787 9265
0631 2664 3835 4992 6831 7801 9331
0834 2769 3838 5047 6898 7860 9405
0846 2796 3906 5086 6975 8143 9463
1076 2917 3935 5176 7012 8225 9481
1205 2958 3981 5496 7095 8231 9526
1303 3277 4040 5572 7108 8404 9713
1341 3352 4074 5635 7158 8478
1367 3376 4137 5652 7185 8509
1600 3477 4395 5674 7226 8716
1628 3562 4407 5708 7278 8719
1682 3659 4432 5935 7547 8720

DAY - MANI SERIES Dr No:14
1st Prize Rs.50000/- 637327
2nd Prize Rs.7000/- 06747
3rd Prize Rs.3500/-
45122 47096 51598 64104 68067
79693 83560 95830 95966 97447
4th Prize Rs.200/-
3868 4253 4344 4825 7249 7630 8208
9082 9370 9553
5th Prize Rs.100/-
0311 0693 1783 2489 3820 4030 4289
6574 8985 9465
6th Prize Rs.50/-
0332 1474 2850 4686 6457 8252 9470
0400 1825 2967 5150 6482 8366 9573
0572 1854 2979 5216 6843 8451 9581
0591 1953 3011 5314 6886 8483 9613
0688 2008 3091 5432 7007 8495 9678
0779 2069 3305 5558 7276 8597 9682
0801 2093 3375 5612 7349 8606 9739
0828 2231 3530 5638 7392 8666 9795
1153 2241 3637 5695 7529 8667 9926
1177 2546 3735 5777 7651 8779 9930
1393 2583 3826 5780 7837 8794
1420 2595 4170 5988 7911 9031
1442 2635 4207 6090 8165 9129
1445 2645 4439 6161 8187 9302
1452 2784 4441 6179 8193 9449

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:09/10/22

DAY - KUMARAN SERIES Dr No:155
1st Prize Rs.50000/- 736245
2nd Prize Rs.7000/- 23331
3rd Prize Rs.3500/-
04362 43274 62066 74034 78008
83052 87438 87532 98222 99549
4th Prize Rs.200/-
0176 0965 1632 1819 3504 3631 3804
6514 6571 8469
5th Prize Rs.100/-
0584 0862 3205 4089 4221 6287 6405
9102 9722 9980
6th Prize Rs.50/-
0025 1080 2850 4309 5578 7294 9011
0074 1418 3030 4614 5599 7317 9142
0162 1422 3191 4682 5617 7332 9548
0190 1565 3418 4853 5640 7404 9634
0279 1610 3427 4951 6093 7448 9647
0376 1804 3589 5011 6168 7833 9698
0427 1811 3647 5068 6316 7998 9785
0594 2040 3733 5082 6577 8085 9789
0597 2190 3819 5297 6701 8174 9878
0738 2308 3826 5327 6706 8231 9937
0945 2343 3953 5373 6877 8517
0980 2490 4050 5425 6944 8527
1001 2498 4052 5433 6982 8604
1006 2503 4086 5535 7065 8900
1079 2788 4097 5553 7270 8977

DAY - VISHNU SERIES Dr No:155
1st Prize Rs.50000/- 837934
2nd Prize Rs.7000/- 45129
3rd Prize Rs.3500/-
01355 05253 09005 19299 25973
43630 49294 79386 87359 94220
4th Prize Rs.200/-
0793 1881 2100 3160 3666 4384 7642
7740 8283 9026
5th Prize Rs.100/-
0816 1955 2148 3434 3712 5037 6096
6248 8434 9065
6th Prize Rs.50/-
0006 1044 2574 4666 6018 7767 9446
0103 1171 2621 4735 6187 7859 9524
0158 1225 2744 4958 6294 7928 9603
0217 1281 2819 5151 6407 8049 9642
0427 1720 2855 5284 6776 8070 9694
0438 1781 2894 5316 6953 8205 9758
0472 1987 3142 5362 7006 8324 9808
0605 2225 3247 5407 7055 8402 9905
0622 2362 3268 5472 7194 8579 9957
0684 2398 3377 5617 7198 8606 9998
0832 2432 3577 5642 7214 8614
0982 2527 3785 5723 7269 8679
0987 2560 3904 5759 7530 9109
0997 2564 4177 5764 7573 9237
1022 2565 4457 5815 7730 9398

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:09/10/22

SWARNALAXMI SERIES Dr No:155
1st Prize Rs.50000/- 532292
2nd Prize Rs.7000/- 76172
3rd Prize Rs.3500/-
19638 21374 32199 32955 43534
54449 65331 76599 87438 98916
4th Prize Rs.200/-
0659 3302 4040 4644 6080 6264 6472
7195 8098 8952
5th Prize Rs.100/-
0986 1284 1789 2009 3421 3735 4684
5191 9987 9995
6th Prize Rs.50/-
0093 1383 2590 5174 6627 7645 8801
0117 1432 2644 5356 6691 7703 9021
0171 1481 2906 5596 6754 7794 9033
0362 1634 3064 5762 6898 7801 9046
0383 1655 3309 5770 6927 7911 9076
0466 1723 3437 5795 7029 8127 9105
0570 1779 3816 5874 7079 8235 9505
0572 1807 3993 5890 7165 8270 9567
0608 1845 4484 5950 7315 8384 9733
0768 1866 4611 6094 7368 8517 9769
0774 1894 4656 6266 7394 8543
0958 1964 4670 6288 7508 8697
1015 2044 4786 6386 7529 8710
1166 2400 4901 6442 7582 8734
1363 2431 5110 6600 7592 8752

DAY - LION SERIES Dr No:14
1st Prize Rs.50000/- 929121
2nd Prize Rs.7000/- 31704
3rd Prize Rs.3500/-
18792 29406 31229 42778 53202
64849 75327 86415 86759 97631
4th Prize Rs.200/-
0917 1497 1999 3839 5421 5472 5626
6301 8155 9901
5th Prize Rs.100/-
0383 2381 2473 4608 4794 4993 5792
6519 8752 9018
6th Prize Rs.50/-
0029 1126 2456 3224 4643 6156 7984
0097 1218 2462 3287 4683 6212 8029
0133 1397 2471 3300 4689 6386 8172
0230 1436 2519 3593 4891 6647 8257
0449 1692 2643 3930 4966 6687 8616
0477 1705 2702 4051 5025 6864 8768
0527 1771 2717 4190 5278 6877 9013
0592 1946 2871 4194 5338 6946 9092
0613 1983 2955 4201 5339 7265 9130
0687 1995 2970 4375 5364 7392 9567
0703 2001 3026 4396 5457 7447
0871 2042 3049 4465 5594 7575
0887 2061 3113 4471 5675 7732
0939 2379 3117 4488 5689 7745
1008 2446 3142 4523 6037 7859

## వారం - వర్జ్యం

**10-10-2022 సోమవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తె హస్త
పాడ్యమి రా.01-04; రేవతి సా.04-36
శేష వర్జ్యం ఉ.06-17
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** చిరకాల కోరిక తీరుతుంది. స్త్రీలకు స్థిరాస్తులు లభిస్తాయి.

**వృషభం:** విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం లభిస్తుంది. ప్రయాణ సూచన.

**మిథునం:** మిత్రులను కలుసుకుంటారు. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కర్కాటకం:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. క్రీడాకారులకు ప్రోత్సాహం.

**సింహం:** ముఖ్యమైన పనులు వాయిదా. విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కన్య:** వృధా ఖర్చులను నియంత్రిస్తారు. చిరు వ్యాపారులకు పోటీ అధికం.

**తుల:** ఎదురు చూస్తున్న ఉద్యోగం లభిస్తుంది. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**వృశ్చికం:** అకారణంగా మానసిక సంఘర్షణకు లోనవుతారు. రుణాలు లభిస్తాయి.

**ధనుస్సు:** శుభ కార్య చర్చలు వాయిదా. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ప్రయాణ సూచన.

**మకరం:** వివాదాలకు దూరంగా వుండడం మంచిది. సాహస నిర్ణయాలు అమలు.

**కుంభం:** కుటుంబంలో కలతలు. భాగస్వామ్య వ్యాపారులకు లాభం.

**మీనం:** వృత్తి వ్యాపారస్తులకు బాగుంటుంది. వాక్చాతుర్యంతో పనులు పూర్తి చేస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# అనర్హుని చేయండి

నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఎన్నికల అధికారిని కలిసిన వారిలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే గాదరి కిషోర్, పార్టీ ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, సోమ భరత్ ఉన్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. మునుగోడులో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తాను రూ.18వేల కోట్ల ప్రాజెక్టు తీసుకుని బిజెపిలో చేరానని ఓ న్యూస్ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారని, అందుకని రాజగోపాల్‌రెడ్డిని మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికలో పోటీ చేయకుండా అనర్హుడిని చేయాలని ఎన్నికల ప్రధానాధికారికి మెమోరాండం సమర్పించినట్లు తెలిపారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉంటూనే బిజెపి ప్రభుత్వం నుంచి రూ.18వేల కోట్ల కాంట్రాక్టు తీసుకున్నట్లు ఓ టీవీ చానల్‌లో స్వయంగా చెప్పారని ఎంపీ బుడగుల లింగయ్య యాదవ్ పేర్కొన్నారు. ఇది ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా అవహేళన చేసే చర్య అని, రిప్రజెంటేషన్ ఆఫ్ పీపుల్ యాక్ట్‌ను గాలికి వదిలేశారని విమర్శించారు. ఇచ్చిపుచ్చుకోవడం కింద ఇలాంటి పనులు చేసారని ఎన్నికల ప్రధాన అధికారికి విన్నవించామని చెప్పారు. మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చి రాజగోపాల్‌రెడ్డిని మునుగోడులో పోటీ చేయకుండా డిస్క్వాలిఫై చేయాలని ఆయన ఈసీని కోరారు. కాంట్రాక్టులలో వచ్చిన డబ్బు సంచులతో మునుగోడులో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. బిజెపి నాయకులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ విచారం వ్యక్తం చేశారు. ఇలాంటి వారిని ఎన్నికల్లో నిలబడేందుకు ప్రోత్సహించవద్దని ఎన్నికల అధికారిని కోరామని చెప్పారు. ఈటల రాజేందర్, వివేక్‌లకు కూడా వాటా ఇస్తానని రాజగోపాల్‌రెడ్డి చెప్పినట్లు తెలిసిందని అన్నారు.
రాజగోపాల్‌రెడ్డి మునుగోడు ప్రజల ఆత్మగౌరవాన్ని మోదీ, అమిత్‌షా కాళ్ల దగ్గర తాకట్టు పెట్టాడని దుయ్యబట్టారు. ఇలాంటి వారికి ప్రజలు చెప్పుతో కొట్టేలా తీర్పు ఇస్తారని తాను భావిస్తున్నట్లు చెప్పారు. ప్రజల కోసం మునుగోడు అభివృద్ధి కోసం రాజగోపాల్‌రెడ్డి ఏనాడూ పని చేయలేదని, కేవలం పైసల అహంకారం ఆయనలో ఉన్నదని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దేశ వ్యాప్తంగా వస్తున్న ఆదరణ చూసి బిజెపి వాళ్లు కృతిమ ఎన్నిక తెచ్చారని, రాజగోపాల్‌రెడ్డి, బిజెపి కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు, ఇలాంటి దొంగలను ప్రజలు తరిమి కొట్టడం ఖాయమని, మునుగోడులో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# మూడు రోజులుగా తిండి, నీళ్లు లేవు.. ఆదుకోండి

## దుబాయి ఎయిర్‌పోర్టు వద్ద సిరిసిల్ల యువకులు

### తక్షణమే స్వదేశానికి రప్పించాలంటూ విదేశాంగ శాఖకు లేఖ రాసిన బండి సంజయ్



**సిరిసిల్ల, ప్రభాతవార్త :** విదేశీ ఉద్యోగ మోజులో పడి దుబాయిలో మోస పోయి స్వదేశానికి రాలేక విలవిల్లాడు తున్న రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన యువకుల మొరపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ స్పందించారు. తక్షణమే ఆ యువకులను స్వదేశానికి తీసుకొచ్చేలా చర్యలు చేపట్టాలంటూ విదేశాంగశాఖ మంత్రి జైశంకర్‌తో పాటు ఆ శాఖ ఉన్నతాధికా రులను కోరారు. ఈ మేరకు విదేశాంగ శాఖ మంత్రిత్వ కార్యాలయానికి స్వయంగా లేఖ రాశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి, కోనరావుపేట, ఎల్లారెడ్డిపేట మండలాలకు చెందిన గుగులోతు అరవింద్, గద్దల స్వామి, అనిల్, రాములుతో పాటు నిజామాబాద్ జిల్లా నర్సింగపల్లి గ్రామానికి చెందిన నరేందర్‌లకు దుబాయిలో పెద్ద ఉద్యోగం ఇస్తానని ఆశజూపి వారి వద్ద పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేసిన స్థానిక ఏజెంట్.. వారిని అక్రమంగా దుబాయి పంపి చేతులు దులుపుకున్నారు. అయితే దుబాయిలో తాను పంపిన సంస్థ ఉద్యోగం ఇవ్వకపోవడం, దుబాయి ఎయిర్‌పోర్టు అధికారులు స్వదేశానికి పంపేందుకు అంగీకరించకపోవడంతో గత మూడు రోజులుగా ఏం చేయాలో దిక్కుతోచక అల్లాడుతున్నారు. తమను ఆదుకోవాలంటూ సిరిసిల్ల జిల్లాలోని తమ స్నేహితులకు మొర పెట్టుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న బండి సంజయ్ వెంటనే ఆయా యువకుల పాస్ పోర్టు వివరాలు తెప్పించుకుని విదేశాంగ శాఖ కార్యాలయానికి పంపడంతో పాటు తక్షణమే వారిని స్వదేశానికి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ లేఖ రాశారు.

# పోరాటయోధుడు కుమ్రంభీమ్‌కు ఘన నివాళులు

## నివాళులర్పించిన భీం మనవడు సోనేరావు

## గిరిజన గుండెల్లో సదాస్మరణీయుడు : మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



కుమ్రంభీం విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**ప్రభాతవార్త బ్యూరో ఉమ్మడి ఆదిలాబాద్/కెరమెరి:** ఆదివాసిల ఆరాధ్య దైవం రైతాంగ సాయుధ పోరాటవీరుడు కుమ్రంభీం గిరిజన గుండెల్లో సదా స్మరణీయుడని అటవీ, పర్యావరణ, సాంకేతిక, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. ఆదివారం కుమ్రంభీం 82వ వర్ధంతి సందర్భంగా కెరమెరి మండలంలోని జోడేఘాట్‌లో భీం సమాధి వద్ద కలెక్టర్ రాహుల్‌రాజ్, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఉట్నూర్ ఐటిడిఏ పీఓ వరుణ్‌రెడ్డి , అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, జిల్లా ఎస్పీ సురేష్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ కోవ లక్ష్మి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, ఎమ్మెల్సీ దండె విఠల్‌తో కలిసి ఘనంగా నివాళులర్పించారు. మంత్రి మాట్లాడుతూ నిజాం పరిపాలనలో రైతుల సంక్షేమం కోసం వీరోచిత పోరాట చేశారని, భీం చేసిన సేవలు మరువలేనివని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక టీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ భీం జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉంద న్నారు. అమరుడు కుమ్రంభీం పోరాట ప్రదేశం జోడేఘాట్‌ను అన్ని హంగులతో అభివృద్ధ చేయడం జరిగిందన్నారు. భీం స్మారక చిహ్నం స్మృతి వనం, 25 కోట్ల రూపాయలతో గిరిజన మ్యూజియం ఏర్పాటుచేసి భీం పోరాట పటిమను భవిషత్ తరాలకు తెలియపర్చేవిధంగా అన్ని సౌకర్యా లను కల్పించడం జరిగిందన్నారు. హట్టి నుండి జోడే ఘాట్ వరకు రోడ్డు, రెండు పడకల గదులు, ఆశ్రమ పాఠశాల నిర్మాణం, అనేక సౌకర్యాలను కల్పించారని తెలిపారు. ట్యాంక్ బండ్‌పై కుమ్రం భీం విగ్రహాన్ని ప్రతిష్ఠిం చడంతో ఆదివాసీల ఆత్మగౌరవాన్ని తెలిపేలా 55 కోట్ల రూపాయలతో ఆదివాసి భవనాన్ని నిర్మించి ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలోని వట్టి వాగు, కుమ్రం భీం చెలిమెల వాగు ప్రాజెక్టుల సమస్యలు ఉండడం వాస్తవమేనని దానికి పరిష్కారానికి కృషిచేయడంతో పాటు రెండో దశలలో మరికొన్ని చెక్‌డ్యామ్‌లు నిర్మాణానికి త్వరలోనే అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పోడు భూముల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ప్రస్తుతానికి పోడు భూముల సర్వే పనులు కొనసాగుతున్నాయని కోర్టు తదుపరి ఉత్తర్వులను అనుసరించి అర్హులైన గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల జారీ చేయడం చేయడం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ రచించిన పాట సీడిను ఆవిష్కరించారు. ఈ పాట తెలంగాణ సాంస్కృతిక సారథి సభ్యులు స్వరపరచగా రాష్ట్ర మంత్రి ఐకేరెడ్డి కుమ్రం భీం వర్ధంతి వేడుకల సందర్భంగా ఆవిష్కరించారు. అనంతరం పద్మశ్రీ అవార్డు గ్రహీత కనకరాజును సన్మానించారు.

# రేపటి నుంచి హైదరాబాద్‌లో తిరుమలేశుని వైభవోత్సవాలు

## టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి




వెంకటేశ్వర వైభవోత్సవాల వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి తదితరులు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 9, ప్రభాతవార్త:** ఈనెల 11 నుండి 15 వరకు తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న వెంకటేశ్వర స్వామి వైభవోత్సవాలకు భక్తులందరూ తరలి రావాలని టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారావు పిలుపునిచ్చారు. ఆదివారం ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను ఆయన హర్షటయోటా గ్రూప్ ఎండీ హర్షవర్ధన్, వంశీరాం బిల్డర్స్ ఎండీ సుబ్బారెడ్డి, అపర్ణ గ్రూప్ డైరెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డిలతో కలసి పరిశీలించారు. అనంతరం వారు వైభవోత్సవాల గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ దాతలు సహకరిస్తే వెంకటేశ్వర స్వామి వైభవోత్సవాలను రెండు తెలుగు రాష్ట్రాలలో అన్ని జిల్లాలలో నిర్వహించాలని టీటీడీ నిర్ణయిం చిందని తెలిపారు. ఈనెల 10న వైభవోత్సవాల సందర్భంగా గోపూజ నిర్వహిస్తు న్నామని, దేవాదాయశాఖా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరవుతారని పేర్కొన్నారు. 11 వ తేదీ జరిగే వైభవోత్సవాలలో మంత్రి హరీష్‌రావుతో పాటు పలువురు ప్రము ఖులు హాజరవుతారని తెలిపారు. ఈనెల 11 నుండి 15 వరకు ప్రతిరోజూ ఉదయం ఆరె గంటలకు సుప్రభాత సేవతో ప్రారంభమై, రాత్రి ఎనిమిదిన్నర గంటలకు ఏకాంత సేవతో వేడుకలు ముగుస్తాయని తెలియచేశారు. ప్రతి రోజూ పదివేల మంది భక్తులు ఈ వేడుకలలో పాల్గొనేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, ఎల్ఈడీ స్క్రీన్‌లు అందుబాటులో ఉంచుతున్నామని, ఉత్సవాలలో పాల్గొనే భక్తులకు తిరుమల ప్రసాదం లడ్డూ ఉచితంగా అందిస్తున్నామని వివరించారు. అనంతరం నిర్వాహకులు హర్షవర్ధన్, వంశీరాం సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ జంట నగరాల ప్రజలు ఈ వైభవోత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వైభవోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.

# మెక్సికోలో 57 మంది విద్యార్థులపై విషప్రయోగం

## రెండు వారాల్లో మూడో ఘటన

**మెక్సికో, అక్టోబరు 9:** 57 మంది టీనేజ్ విద్యార్థులపై విషప్రయోగం జరిగిన దారుణ ఘటన మెక్సికోలో వెలుగు చూసింది. దక్షిణ మెక్సికన్ రాష్ట్రమైన చియాపాస్‌లోని గ్రామీణ మాధ్యమిక పాఠశాలలో విద్యార్థులపై గుర్తు తెలియని పదార్థంతో విష ప్రయోగం జరిగినట్లు స్థానిక మీడియా వెల్లడిం చింది. ఈ ఘటనపై భిన్నమైన కథనాలు వస్తున్నాయి. ఓ ప్రైవేట్ లేబోరేటరీ నిర్వహించిన పరీక్షల్లో విద్యార్థుల ఆహారంలో కొకైన్ కలిపినట్లు తేలిందని సోషల్ మీడియా కథనం. కాగా, తమ పిల్లలు కలుషిత ఆహారం, నీరు తీసుకోవడం వల్లే అస్వస్థకు గురై ఉంటారని తల్లిదండ్రులు భావిస్తు న్నారు. ఆ ప్రాంతంలోని విద్యార్థులపై విష ప్రయోగం జరగడం రెండు వారాల్లో ఇది మూడో ఘటన కావడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. తాజాగా శుక్రవారం బోచిల్ అనే గ్రామంలోని సెకండరీ స్కూల్‌లో ఈ విష ప్రయోగ ఘటన జరిగింది. గుర్తించిన సిబ్బంది వెంటనే వారిని ఆస్పత్రికి తరలించారు. తీవ్ర అస్వస్థకు గురై స్పృహ కోల్పోయిన టీనేజ్ విద్యార్థుల్ని పెద్దవాళ్లు తమ భుజాలపై మోసుకెళ్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. శనివారం 15మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆ పరీక్షల్లో మాదకద్రవ్యాల ఆనవాళ్లేమీ కనిపించలేదని అధికారులు తెలిపారు. విష ప్రయోగానికి గురైన విద్యార్థుల్లో ఒకరి పరిస్థితి విషమంగా ఉండగా, మిగతావారి ఆరోగ్యం నిలకడగా ఉన్నదని అధికారులు తెలిపారు.

# గ్రూప్-1 ప్రిలిమ్స్ హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్‌కు అవకాశం

## 16న ఉదయం 10.30 గంటల పరీక్ష

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత నిర్వహిస్తున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) అవకాశం కల్పించింది. ప్రిలిమినరీ పరీక్ష హాల్ టికెట్లను కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్టు కమిషన్ కార్యదర్శి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16న జరగనున్న ప్రిలిమినరీ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్స్‌ను అభ్యర్థులు కమిషన్ వెబ్‌సైట్ నుంచి ఆదివారం నుంచే డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు కార్యదర్శి పేర్కొన్నారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లను కమిషన్ పూర్తి చేసింది. గ్రూప్-1 పరీక్షకు టీఎస్‌పీఎస్సీ జంబ్లింగ్ విధానాన్ని అవలంభించనుంది. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు పక్క పక్కన కూర్చునే విద్యార్థులకు ఇచ్చే ప్రశ్నాపత్రం వేర్వేరుగా ఉండనుంది. ఒక వ్యక్తికి ఇచ్చిన ప్రశ్నాపత్రం.. మరొక వ్యక్తికి ఇచ్చిన ప్రశ్నాపత్రంలో ప్రశ్నలు ఒకటేలాగా ఉండవు. గతంలో ప్రశ్నాపత్రాల జంబ్లింగ్ కోసం ఇంగ్లీష్ అక్షరాలతో ప్రశ్నాపత్రాలను ఇవ్వగా.. ఇప్పుడు అలా కాకుండా నంబర్లతో ప్రశ్నాపత్రాలను జంబ్లింగ్ చేయనున్నారు. ఇలా జంబ్లింగ్ చేయడం వల్ల అక్రమాలు జరిగే అవకాశం ఉండదని కమిషన్ భావిస్తోంది. వాటికి సంబంధించిన టెస్ట్ బుక్‌లెట్ నమునాలను కమిషన్ తమ వెబ్‌సైట్‌లో పొందుపర్చింది. అభ్యర్థులు దానిని పరిశీలించాలని సూచించింది. ప్రిలిమినరీ పరీక్షను ఓఎంఆర్ షీట్ విధాంలో నిర్వహిస్తుంది. ప్రిలిమినరీ పరీక్షను వచ్చే ఆదివారం( అక్టోబర్ 16)న నిర్వహించనున్నారు. పరీక్షను ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహిస్తారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 1041 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. తొలి గ్రూప్-1 నోటిఫికేషన్‌లో వివిధ ప్రభుత్వ శాఖల్లో మొత్తం 503 పోస్టులకు నోటిఫికేషన్‌ను జారీ చేసిన సంగతి తెలిసిందే. వీటి కోసం రాష్ట్ర వ్యాప్తంగా 3,80,202 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.

# స్కాలర్‌షిప్‌ల దరఖాస్తుకు 15 చివరి తేదీ

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతులు, మైనార్టీ, ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులు స్కాలర్‌షిప్‌ల కోసం ఈ నెల 15వ తేదీ లోపుగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ మేరకు ఒక ప్రకటనలో సంక్షేమ శాఖ అధికారులు ఈ విషయాన్ని తెలిపారు. 2022-23 విద్యా సంవత్సరాని సంబంధించి స్కాలర్‌షిప్‌లకై ఈ పాస్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. తద్వారా స్కాలర్‌షిప్‌లను పారదర్శకంగా మంజూరు చేయడం జరుగుతుందని తెలియచేశారు.

# కిసాన్ క్రెడిట్ కార్డులు డిజిటలైజ్ చేయనున్న ఆర్‌బిఐ


**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రుణాల మంజూరు వ్యవస్థను సమర్థ వంతంగా నిర్వహించాలని రిజర్వ్ బ్యాంక్ నిర్ణయించింది. ఇందుకుగాను రైతాంగానికి మంజూరు చేసిన కిసాన్ క్రెడిట్ కార్డులను ఇక డిజిటలైజ్ చేయనుంది. ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టింది. తద్వారా వచ్చిన ఫలితాల ఆధారంగా దేశ వ్యాప్తంగా ఉన్న కిసాన్ క్రెడిట్ కార్డులను డిజిటలైజేషన్ చేయనున్నట్లు వెల్లడించింది.

తద్వారా రుణ ప్రక్రియని మరింత సమర్థవంతంగా చేయడం దీని లక్ష్యంగా పేర్కొంది. అలాగే రైతుల వ్యయాన్ని సైతం తగ్గించడంలో సహాయపడుతుందని భావిస్తోంది. రుణం కోసం దరఖాస్తు ప్రక్రియ నుండి ఆ మొత్తాన్ని పంపిణీ చేసేందుకు పట్టే సమయం గణనీయంగా తగ్గుతుందని పేర్కొంది. రైతులకు వ్యవసాయ రుణాల మంజూరు నాలుగు వారాల సమయం నుండి రెండు వారాలకు తగ్గించవచ్చని తెలియచేసింది. ప్రధానగా అధిక వడ్డీలకు వ్యాపారులను ఆశ్రించాల్సిన పరిస్థితి ఉత్పనమైంది. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు, అనుబంధ పరిశ్రమల విషయంలో ఆర్థిక అవసరాలను తీర్చడం వల్ల రైతాంగాన్ని ఆదుకోవచ్చని ఆర్‌బిఐ వెల్లడించింది.

# ఖాతాదారులకు ఎస్‌బిఐ అలర్ట్

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** ఆన్‌లైన్ బ్యాకింగ్ విషయంలో ఎస్‌బిఐ ఖాతారులను అప్రమత్తం చేసింది. సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో సైబర్ నేరగాళ్లు చేతివాటం చూపిస్తున్నారు. రకరకాల పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారు. ప్రధానంగా ఆన్‌లైన్ బ్యాంకింగ్ విషయంలో మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఖాతాదారుల వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించడం, అనంతరం ఖాతాల్లో ఉన్న సొమ్ము మొత్తం కాజేయడం జరుగుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఆన్‌లైన్ బ్యాంకింగ్ విషయంలో ఎస్‌బిఐ తన ఖాతాదారులకు పలు సూచనలు చేసింది. ముఖ్యంగా రాంగ్ నంబర్ నుండి వచ్చే మెస్సేజ్‌లు, ఫోన్ కాల్స్‌ని జాగ్రత్తగా పరిశీలించాలని తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో సూచించింది. అంతేకాకుండా ఇందుకోసం ట్విట్టర్ ద్వారా ఓ వీడియోని కూడా విడుదల చేసింది. ఫేక్ ఎస్ఎంఎస్‌ల ద్వారా ప్రజలు ఎలా మోసపోతున్నారరో అందులో తెలియచేసింది. ఏదైనా నకిలీ మెస్సేజ్, ఫోన్‌కాల్స్ వచ్చినప్పుడు వాటిని క్షణంగా, జాగ్రత్తగా పరిశీలించాలి. వాటికి తిరిగి సమాధానం ఇవ్వకూదని తెలిపింది. ఇది కాకుండా ఎవరైనా తెలియని నెంబర్‌తో మెస్సేజ్ చేసి లేదా ఫోన్ కాల్స్ చేసి చెల్లింపులు చేయమని అడిగితే పట్టించుకోవద్దని హెచ్చరించింది. అంతేకాకుండా అలా వచ్చిన మెసేజ్‌లో స్పెల్లింగ్ మిస్టేక్స్ (అక్షర దోషాలు) ఉంటాయని వాటిని గమనించాలని సూచించింది. వెంటనే ఇది రాంగ్ నంబర్ అని తెలిసిపోతుందని తెలిపింది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలకు ఈ విషయాలను తెలియచేసి, వాటిపై అవగాహన కల్పించాలని సూచించింది.

# యుపిలో విషాదం.. ఓ ఊరేగింపులో కరెంట్ షాక్‌కుగురై ఆరుగురి మృతి



**లక్నో, అక్టోబరు 9:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని బహ్రాయిచ్ జిల్లాలో ఆదివారం ఉదయం విషాద ఘటన జరిగింది. ఊరేగింపులో భాగంగా ఓ బండిలో ఏర్పాటు చేసిన ఇనుప రాడ్‌కు హైటెన్షన్ విద్యుత్ తీగ తగలడంతో కరెంట్‌షాక్‌కు గురై ఆరుగురు మరణించారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఐదుగురు మైనర్లున్నారని పోలీసులు తెలిపారు. బహ్రాయిచ్ జిల్లాలోని మనుపూర్ గ్రామంలో ఈ విషాద ఘటన జరిగింది. ఉదయం గ్రామస్థులు ఓ ఊరేగింపు నిర్వహించారు. ఆ సందర్భంగా ఓ బండిలోని ఇనుపరాడ్ మార్గమధ్యంలో హై ఓల్టేజ్ విద్యుత్ తీగకు తగలడంతో కరెంట్ షాక్ తగిలిందని స్థానికులు తెలిపారు. నలుగురు అక్కడికక్కడే మరణించారని, మిగతా ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారని పోలీసులు తెలిపారు. ఈ విషాద ఘటనపై యుపి సిఎం యోగీ ఆదిత్యనాథ్ విచారం వ్యక్తం చేశారు. గాయపడినవారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

# మంత్రి కెటిఆర్‌తో టిఎస్ఐఐసి చైర్మన్ బాలమల్లు భేటీ

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** టిఎస్ఐఐసి చైర్మన్‌గా మూడోవిడత నియమితులైన గ్యాదరి బాలమల్లు మంత్రి కెటిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఆదివారం మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. తనకు టిఎస్ఐఐసి చైర్మన్‌గా మూడు సంవత్సరాలు అవకాశం కల్పించినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. సిఎం కెసిఆర్ ఆదేశాలతో మూడవసారి టిఎస్ఐఐసి చైర్మన్‌గా కొనసాగుతున్నందుకు బాలమల్లును మంత్రి కెటిఆర్ అభినందించారు. ప్రభుత్వం నిర్దేశించిన పారిశ్రామిక లక్ష్యాలకు అనుగుణంగా టిఎస్ఐఐసిని ప్రగతిపథంలో ముందుకు నడిపించాలని మంత్రి కెటిఆర్ బాలమల్లుకు సూచించారు.

నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
జోనల్ కార్యాలయం: 3-6-666, బర్వాలే ఛాంబర్స్, వీధి నెం.10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029, తెలంగాణ రాష్ట్రం. ఫోన్ నెం.040-29701389. మొబైల్: 8885002445.

ఇ-టెండర్ ద్వారా హ్యాండిలింగ్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ కాంట్రాక్టర్ల నియామకం

ప్రీమియర్ CPSU అయిన M/s నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (NFL) వారు రెండు సంవత్సరాల కాలానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల రేక్ పాయింట్ల వద్ద రెగ్యులర్ హ్యాండ్లింగ్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ కాంట్రాక్టర్ల నియామకం చేయగోరుచున్నారు. ప్రతీ రేక్ పాయింట్ యొక్క టెండరు డాక్యుమెంట్‌ను వెబ్‌సైట్: www.national fertilizers. com మరియు http://etenders.gov.in/eprocure/app నుండి డౌన్‌లోడ్ చేసుకొని చూడవచ్చును.

| రాష్ట్రం | రేక్‌పాయింట్ | దరఖాస్తు చివరి తేదీ |
| --- | --- | --- |
| తెలంగాణ | ఖమ్మం, వరంగల్ | 31.10.2022 |
| ఆంధ్రప్రదేశ్ | పడుగుపాడు, చీరాల | 03.11.2022 |
| ఆంధ్రప్రదేశ్ | ఒంగోలు, చిత్తూరు, విజయనగరం,శ్రీకాకుళంరోడ్ | 08.11.2022 |

కేవలం ఇ-టెండర్లు మాత్రమే ఆమోదించబడతాయి. టెండరుకు ఏదైనా సవరణ/ చేర్పులు పై వెబ్‌సైట్లలో మాత్రమే డిస్‌ప్లే చేయబడును.

జోనల్ మేనేజరు



వార్త

మూర్ఖుని వాదనతో జయించడం అసాధ్యం.

-బైరన్

# భారత్ వ్యూహాత్మక అడుగులు

భారత్ చైనాల మధ్య దౌత్యపరమైన చర్చలు కొనసాగుతూనే ఉన్నా రెండు దేశాలమధ్య అంతకంతకూ అంతరం పెరుగు తోంది. అందులోనూ భారత్ అంతర్జాతీయ ప్రతిష్టను ఇనుమడింపచేసుకునేందుకు కొన్ని అంశాల్లో ఆచితూచి వ్యవహరిస్తున్నదనడంలో ఎలాంటి సందేహంలేదు. చైనా లోని జిన్‌జియాంగ్ ప్రావిన్స్‌లోని ఉయ్‌గర్‌ముస్లింలు, కజక్‌లపై అక్కడి పాలకులు అనుసరిస్తున్న అణిచివేత పాశవిక చర్యలపై ఐక్యరాజ్యసమితిలో నిర్వహించిన ఓటింగ్‌లో భారత్ పాల్గొనకపోవడం ఈసారి విచిత్రంగా మారింది. ఇప్పటివరకూ భారత్ ఉగ్రవాదంపరంగా చేప ట్టిన అన్ని ప్రతిపాదనలను కూడా చైనా తన అభ్యంతరా లను వ్యక్తంచేస్తూ తిప్పికొట్టింది. ప్రత్యేకించి సరిహద్దు ఉగ్రవాదంపై భారత్‌పట్ల చైనా అనుసరించిన విధానానికి ప్రతిగా ఉయ్‌గర్ ముస్లింల అణిచివేతకు సాక్షాత్తూ సమితి లో ప్రవేశపెట్టిన తీర్మానానికి మద్దతివ్వాలి. ఓటింగ్‌లో పాల్గొని తీరాల్సిందే. అయితే ఈ తీర్మానంపై నిర్వ హించిన ఓటింగ్‌కు భారత్‌తోపాటు పదిదేశాలు మిన్న కుండిపోయాయి. అలాగని ఉయ్‌ఘర్‌ముస్లిలు, కజక్‌లపై జరుగుతున్న సాచివేత, అణిచివేత ధోరణులను సమర్థించ నులేదు. ఓటింగ్‌కుమాత్రం హాజరుకాలేదు. చైనాలోని జిన్ జియాంగ్‌ప్రావిన్స్ లో ఉయ్‌ఘర్, కజక్, ఇతర ముస్లిం మైనార్టీలపై చైనా ప్రభుత్వం ఉగ్రవాదంపై యుద్ధం పేరుతో కఠినాతీకఠినంగా అణిచివేతను కొనసాగిస్తోంది. ఇందుకు సంబంధించి ప్రపంచదేశాలనుంచి వెల్లువెత్తిన నిరసనలతో సమితి మానవహక్కు విభాగం ఓటింగ్‌కు ప్రతిపాదించింది. భారత్‌సహా ప్రపంచదేశాలన్నీ పాల్గొ నాల్సి ఉన్నా చివరినిమిషంలో భారత్‌తోపాటు మొత్తం 11 దేశాలు ఓటింగ్‌కు దూరం అయ్యాయి. కెనడా, డెన్మార్క్, ఫిన్లాండ్, ఐస్‌లాండ్, నార్వే, స్వీడన్, యుకె, యుఎస్‌లతోకూడిన కీలక దేశాలగ్రూపు ఈ తీర్మానంపై ఓటింగ్‌కు మద్దతిచ్చింది. మానవహక్కుల ఉల్లంఘన ఆరోపణలపై చర్చలకు మద్దతిచ్చేందుకు దేశాలుప్రయత్నిస్తే కేవలం 17 మంది మాత్రమే అనుకూలంగా ఓటువేసారు. చైనా, పాకిస్థాన్, నేపాల్‌తోసహా 19 దేశాలు వ్యతిరేకంగా ఓటువేసాయి. భారత్, బ్రెజిల్, మెక్సికో, ఉక్రెయిన్‌తో సహా 11 మంది సభ్యులు అసలు ఓటింగ్‌కే హాజరు కాలేదు. దీనివల్ల ఏ ఒక్కరు వ్యతిరేకత లేక ఓటింగ్‌లో పాల్గొనకపోయినా సమితిలో తీర్మానం వీగిపోతుందన్న సంగతి తెలిసిందే. భారత్‌తోపాటు ఇతర దేశాలు ఈ ఓటింగ్‌కు హాజరుకాకపోవడంపై భిన్నస్వరాలు వ్యక్తం అయ్యాయి. అయినా చైనా ఇవేమీ లక్ష్యపెట్టడంలేదు. ఉయ్‌ఘర్ ముస్లింలవద్ద చైనాలో వేర్పాటువాదం ప్రబలి పోతోందని, ఇరుగుపొరుగు సరిహద్దులనుంచి చొరబడిన ఇతరముస్లిం మైనార్టీలను కలుపుకుని వీరంతా తిరుగుబాటుకు ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని చైనా పాలకులు ఆరోపణలు, అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఐక్యరాజ్యసమితిలో పలుపర్యాయాలు చర్చకు వచ్చినా చైనాకు మద్దతిచ్చే దేశాలు అధ్యక్షస్థానంలో ఉండటంతో వీటితో వీటన్నింటిని పక్కకు నెట్టేసేలా చైనా వ్యూహాత్మక అడుగులు వేసింది. ఓవైపు పెట్టుబడు లు, మరోవైపు పారిశ్రామిక వాణిజ్య సామ్రాజ్యాలను ఇతర దేశాల్లో విస్తరించడం వంటి వ్యూహాలతో చైనా ముందుకుపోతోంది. అందువల్లనే చిన్నదేశాలు చైనా పెట్టుబడులు నిలిచిపోవచ్చన్న భావనతో ఓటింగ్‌లో పాల్గొనలేదని తెలుస్తోంది. మరికొన్ని దేశాలకు చైనా భారీ రుణసాయం కూడా అందిస్తున్నది. అందులో పాకిస్థాన్, శ్రీలంక వంటి దేశాలుకూడా ఉన్నాయి. చైనా ఇచ్చే ఈ భారీ రుణసాయం నిలిచిపోతే ఆయా దేశాలకు మను గడసైతం కష్టం అయ్యే అవకాశాలు న్నాయి. అందువల్లనే మానవహక్కుల విభాగం ఓటింగ్‌లో ఈ దేశాలు పాల్గొన లేదని తెలుస్తోంది. పైగా చైనా పాలకులు కూడా జిన్ జియాంగ్‌ప్రావిన్స్‌లో ఉయ్‌ఘర్, కజక్, ఇతరముస్లిం మైనార్టీలపై అణిచివేత ఒట్టిమాటలేనని, ఉగ్రవాదంపై తమ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని, ప్రపంచ దేశాలు అన్ని కూడా ఉగ్రవాదాన్ని ఉమ్మడిపోరుతో అణిచివేయాలన్న నినాదానికి అనుగుణం గానే తాము నడుచుకుంటున్నామని సమర్థించుకుంటోంది. అంతే కాకుండా చైనా అంతర్గత విషయాల్లో బయటి శక్తుల ప్రమేయాన్ని ఎన్నటికీ సహించబోమని, తమ దేశ సార్వభౌమత్వాన్ని అడ్డుకునే ఎలాంటిశక్తులనైనా తీవ్రంగా ప్రతిఘటిస్తామని పరోక్షంగా అమెరికా వంటి దేశాలను కూడా హెచ్చరిస్తూవస్తోంది. అయితే చొరబాట్లు, సరిహద్దుల ఆక్రమణ వంటి అంశాలు వేరు. సరిహద్దుల్లో నివసిస్తున్న మైనార్టీవర్గాలపై అణిచివేత చర్యలు ఒక ఎత్తుఅని, మానవ హక్కుల ఉల్లంఘనను సమితి తీవ్రంగా పరిగణిస్తుందని యూఎన్ మానవహక్కుల విభాగం హెచ్చరిస్తూవస్తోంది. తమదేశంలో ఉగ్రవాదాన్ని మాత్రమే తీవ్రంగా అణిచివే స్తామని, మానవ హక్కుల ఉల్లంఘన ఎక్కడా జరగలేదం టూ చైనా బుకాయింపులకు ఇపుడు కొన్ని అభివృద్ధి చెందిన దేశాలు కూడా ఓటింగ్‌కు గైర్హాజరు ద్వారా మద్దతిచ్చినట్లు భావించాలి. అయితే భారత్ ఈ ఓటింగ్‌కు దూరంగా ఉండటంపైనే ఇపుడు అంతర్జాతీయంగా చర్చనీ యాంశం అవుతోంది. రెండు దేశాలమధ్య కొనసాగుతున్న సరిహద్దు వివాదం, ఇరుదేశాల మిలిటరీల విన్యాసాలతో ఉద్రిక్తతలతో నిండి ఉన్న తరుణంలో చైనాకు వ్యతిరే కంగా ప్రవేశపెట్టిన తీర్మానంపై ఓటింగ్‌కు భారత్ లాంటి ప్రజాస్వామిక దేశాలు దూరంగా నిలవ డంపై సమితిలో కూడా విమర్శలు వెల్లువెత్తాయి. భారత్ మాత్రం ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం మంచిదికాదన్న సత్సంప్రదాయంతోనే ఈ ఓటింగ్‌కు దూరం అయిందని తెలుస్తోంది. అయితే విమర్శలకు భారత్ మాత్రమే ఇపుడు జవాబుదారీ అయిందనడంలో సందేహంలేదు.

వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ కష్టాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.



వివేకానందుడు

సంపద ప్రారంభంలో సుఖాన్ని, మధ్యలో భయాన్ని, చివరలో పశ్చాత్తాపాన్ని కలిగిస్తుంది.



జాన్సన్

## ప్రజావాక్కు



### ఎన్నికల హామీలు నీటిపై రాతలు కారాదు

వర్తమానంలో రాజకీయపాలకులే రాజ్యాంగనిర్మాతలు. ఎందు చేతనంటే రాజ్యాంగబద్ధమా? కాదా? అనే ఆలోచనను దరికి చేరనీయకుండా ప్రజలకు ఎంతో మేలు చేయాలనే తపనతో ఎన్నికలముందు పలు సంక్షేమ, ఉపాధి కల్పన కంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ వంటిఅనేక హామీలు అప్యాయంగా ఇస్తుంటారు. పదవిలోకొచ్చాక వారికనుకూలమైనవైతే ఆఘ మేఘాల మీద మంత్రిమండలి సమావేశాలలో ఆమోదింపచేసి జివోల రూపంలో అమలు చేస్తుంటారు. దానికి ఏ అడ్డంకులు ఉండవు. అదిపాలకుల కర్తవ్యం. అందకు వారు అభినందనీ యులు. కాంట్రాక్టు లెక్చరర్ల వంటి ఉద్యోగులకిచ్చిన హామీలకు మాత్రం కమిటీల మీద కమిటీలు వేసి ఇక్కడ రాజ్యాంగబద్ధ సాకులతో కాలయాపన చేస్తూ, ముందున్న సదుపాయాలను కూడా రద్దు చేసి హామీలకు తూట్లు పొడుస్తూ రాజ్యాంగబద్ధ హక్కులను కాలరాస్తున్నారు.

-డా.దన్నాన అప్పలనాయుడు, విజయనగరం

### వారితో పోల్చడం తప్పు

ఎవరికి వారు తాము అభిమానించే నాయకులు గొప్పవారని దేవుళ్లని అనుకుంటూ ఉంటారు. అనుకోవడమే కాదు వాళ్లు నిజంగా అలాంటి వారే కావచ్చు. వారిలో ఏవో కొన్ని ప్లస్ పాయింట్స్ ఉండిఉండవచ్చు. మంచి పనులు చేసి ఉండవచ్చు. అంతమాత్రానికే వారిని దేవుళ్లతోను, అంబేద్కర్‌తోను, గాంధీ తోనుపోల్చడంకరెక్టు కాదు. వారు నిస్వార్థపరులు, త్యాగజీవు లు. ప్రతిఫలంఆశించకుండా సమాజహితం కోసం పాటుపడిన మహానుభావులు. వీరేమో నిలువెల్లా స్వార్థమున్న రాజకీయ నాయకులు పదవులు, అధికారంకోసం ఏమైనా చేసే రకాలు. వారికి నేటిపాలకులకి నక్కకినాగలోకానికి ఉన్నంతతేడా ఉంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి!

రాష్ట్రంలో రుణాల ఊబిలో చిక్కుకున్న రైతుల ఆత్మహత్యల వార్తలు నిత్యం పత్రికల్లో చోటు చేసుకుంటున్నాయి. ఈ ఆత్మ హత్యలు ఎక్కువగా రాయలసీమ, బాపట్ల, ప్రకాశం, జిల్లాలోనే చోటు చేసుకుంటున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా సమస్య మూలాల్లోకెళ్లి ఈ ఆత్మహత్యలకు తెరదించాలి. కారణాలు తెలు సుకొని, వాటిని అధిగమించడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలి. అంకెల గారడీతో, రైతు భరోసా అంటూ భారీ ప్రకట నలతో రైతుల ఆత్మహత్యలను ఆపలేరు సరికదా, ఆయా రైతు కుటుంబాలు మరింత సంక్షోభంలో చిక్కుకుంటాయి. ప్రజా ప్రతినిధులు ఈ దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ఆ ఇద్దరు..

ఇద్దరు నాయకులకి పడకపోవడం వారి మధ్య విబేధాలు, గొడవల కారణంగా వివాదాలు చెలరేగి పరిస్థితి రచ్చరచ్చగా తయారవుతోంది. మధ్యప్రదేశ్‌లో కమల్‌నాథ్, సింధియా, పంజాబ్‌లో సిద్దూ, అమరీందర్ మూలంగా ఈ రాష్ట్రాలలో ఏం జరిగిందో తెలిసిందే. చాలా రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఇలానే ఉంది. ఇద్దరి నాయకుల మధ్య జరుగుతున్న ప్రచ్ఛన్న యుద్ధం కాంగ్రెస్ పార్టీ దెబ్బతినిపోవడానికి కారణమవుతోంది. అధికారంలోకి రాలేని పరిస్థితులను సృష్టిస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాజస్థాన్‌లో కూడా ఇద్దరు నాయకులకు పడకపోవడం వారిద్దరు ఎడమొహం, పెడమొహంతో ఉండడం కీచులాటలు జరగడం అన్నది ఎప్పటి నుంచో ఉంది. వీటికి స్వస్తిపలకాలి. తమ వ్యక్తిగత విషయాలకంటె పార్టీ ప్రయోజ నాలే ముఖ్యమని గ్రహించాలి. రాజస్థాన్‌లో కాంగ్రెస్‌పార్టీని విజ యతీరాలకు చేర్చే బాధ్యతనూ ఇద్దరు నాయకులు తీసుకోవాలి.

-మిథునం, హైదరాబాద్

### ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం ప్రకటించాలి!

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గాడిన పడిందని ముఖ్యమంత్రిగారు చెప్పడం చాలా సంతోషకరం. అయితే వివిధ శాఖలకు బడ్జెట్ ఆమోదించి విడుదల చేసిన 40వేల కోట్ల రూపాయలు అసలు ఖర్చు చేయలేదని, ఆ డబ్బు ఏమైందో కూడా ఆయా శాఖాధిప తులు చెప్పలేకపోతున్నారని పత్రికల్లో వార్తలువచ్చాయి. అలాగే కాగ్ అడిగిన వివరాలనుకూడా రాష్ట్రఅధికారులు సరిగాచెప్పడం లేదన్న కథనాలు కూడా పత్రికల్లో చూస్తున్నాం. ఉద్యోగుల జీతాలు కూడా ఆలస్యంగా ఇస్తున్నట్లుఉద్యోగ సంఘాలు ఆందో ళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి ఓ శ్వేతపత్రం విడుదల చేసి విమర్శలకు ధీటుగా సమాధానం చెప్పాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### మొక్కలు నాటుదాం

నేడు జనాభా పెరిగే కొద్దీ పర్యావరణ కాలుష్యం పెరిగిపో తుంది. పచ్చదనం కరవైపోతున్నది. స్వచ్ఛమైన గాలి కూడా పీల్చుకోలేకపోతున్నాం. కొందరు ఏళ్లతరబడి ఉన్న చెట్లను సైతం కొట్టివేస్తూ ఎంతో చేటు చేస్తున్నారు. ప్రతి ఒక్కరు ఒక మొక్కని నాటితే వారు సమాజానికి ఎంతో మేలు చేసినవార వుతారు. మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించే బాధ్య తని కూడా తీసుకోవాలి. అప్పుడే పర్యావరణం పరిరక్షించ బడుతుంది. ఏదో మొక్కలు నాటాము కదా మన పని అయి పోయిందనుకోకూడదు.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# దేశంలో భాషా సమతౌల్యం అవసరం

**రాజ్యాంగకర్త అంబేద్కర్ దీర్ఘదర్శి. ఆయన భారతదేశ మొత్తాన్ని సమతుల్యంగా చూశారు. భారతదేశంలోని అన్నిభాషల, అన్ని సంస్కృతుల, అస్తిత్వ సమతుల్యతను పాటించిన రాజ్యాంగ నిపుణుడు. దేశీయ భాషల్లో సజీవమైన శక్తి ఉంటుందని తెలుసుకున్నాడు. భాషలు విద్యాపరంగా ఎన్నినేర్చుకున్నా తల్లిభాషే అభివ్యక్తిలో ప్రతిభను తీసుకురాగలదని తెలిసినవాడు. ఆయన విశ్లేషణ సమన్వయం తప్పక భారతదేశంలో నెరవేరుతాయి. పాలకులెవరైనా భారత రాజ్యాంగమే పాలనాదిక్సూచి. అంతిమ విజయం రాజ్యాంగ సూత్రాలదే.**



డా॥కత్తి పద్మారావు

భారతదేశంలో భాషల ఉనికి గురించి పెద్ద చర్చ జరుగుతుంది. భాష, సంస్కృతి, జాతి పరస్పర సంబంధితమైనవి. జనజీవనంలో భాష ప్రాధాన్యత చాలా గొప్పది. భాష ప్రజల నుండి పుడుతుంది. పై నుండి రుద్దబడిన భాషలు ప్రజల గుండెల్లోకి మనస్సుల్లోకి చేరలేవు. ఒక జాతిలో అనేక కులాలు ఉన్నా కూడా భాష అనేక సందర్భాల్లో వారు ఐక్యంగా పోరాడే జాతి భావాన్ని వ్యక్తం చేస్తాయి. నేడు హిందీయే భారతదేశ ప్రజలందరు తప్పక మాట్లాడాలి, నేర్చుకోవాలి అనే దృక్పథంతో జాతీయత లేదు కదా ఫెడరలిజానికి ఈ ఆలోచన గొడ్డలిపెట్టు అవుతుంది. పెరియార్ రామస్వామి నాయకర్ హిందీని కట్టడి చేసి తమిళ భాషాభివృద్ధి కలిపి చేయడం వల్ల దక్షిణాది అస్తిత్వం నేటికీ వెల్లివిరుస్తుంది. అంతమాత్రన హిందీ భాషకు దక్షిణాది వారు వ్యతిరేకులు కాదు. ఏ భాషయైన అది నేడు తన ప్రాధాన్యత నుండి ప్రపంచవ్యాప్తమవుతుంది. డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్రాల ఉనికి మీద రాజ్యాంగంలో నొక్కిపెట్టారు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల యంపిలు, ఢిల్లీలో ఉన్న పార్లమెంట్‌లో తమ స్వరాన్ని వినిపించలేకపోవడానికి భాషే కారణం. అందుకే ఆయన హైదరాబాద్‌ను ఉపరాజధానిగా చేయాలని డిమాండ్ చేశారు. హిందీ వచ్చిన మామూలు రాజకీయ నాయకులు కూడా ఢిల్లీలో లాబీయింగ్ చేయగలుగుతున్నారు. తెలుగు, తమిళ, మళయాళ, కన్నడ, ఒరియా భాషల్లోని గొప్ప ఉపన్యాసకులు, వాదనా పటిమ ఉన్న వారు అక్కడ మాట్లాడలేకపోతున్నారు. భాష గురించి ఇచ్చిన నిర్వచనాలన్నింటిలో సామాజిక పునాది పటిష్టంగా మనకు కన్పిస్తుంది. భాష జంతువుల నుంచి మనిషిని విడదీయడమే కాకుండా మనిషిని నాగరికుడిగా మలచి మనిషి అవగాహనను అభివ్యక్తి చేయాలనే కోరిక నుంచి మరింత విస్తృతం చేసింది. భాషలోని పదాలు పలికే పద్ధతి, భావవ్యక్తీకరణలో శ్రావ్యత భాషను ఉన్నతీకరించింది. ప్రపంచాన్ని అల్లుకుంటున్న భాషలన్నీ సమకాలీనంగా మనగలడంలో ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న పదజాలాలను ఇముడ్చుకోవడంలో చొరవ చూపుతున్నాయి. లిఖిత భాషలో ఎంత సామాజిక సంపద దాగుందో అంతకంటే లోతైన చారిత్రాత్మకమైన భావజాల పదబంధాలు, నుడికారాలు మౌఖిక జాతుల్లో, వారి భాషల్లో వారి ఉచ్ఛారణలో శృతిపేయమైన వారి సామెతల్లో దాగి ఉన్నాయి. ప్రపంచం ఉపరితలంలో ఎంత ఎదుగుతుందో మౌఖిక జాతులు తమ జీవన వ్యవస్థలను ప్రాకృతికంగా అంత విస్తరింపచేసుకుంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా భాషా సంస్కృతులు విస్తరించి చేయడంలో ఆసియా వాసులకు ఎంతో ప్రాధాన్యత ఉంది. అనేక దేశాల్లో మూలవాసుల భాషా సంస్కృతులు కప్పివేయబడ్డాయి. అందువల్ల వారి భావజాలం ఇతర దేశీయులకు, జాతీయులకు అందకుండాపోయింది. భాషలోని మూల ప్రకృతి జాతీయతలో ఉంది. ఒక జాతికుండే, జీవన మూలాలన్నీ తమ భాషలో వ్యక్తీకరించబడతాయి. ఇటువంటి దక్షిణ, భాషల గిరిజన భాషల మూలాలను దెబ్బతీయడం భారత దేశం ఉనికిని దెబ్బతీసే ప్రమాదం ఉంది. భాష ప్రధాన సూత్రం ఎక్కువ మందికి అర్థం కావడం జరుగుతుంది. పరిపాలన కూడా అందరికి అర్థం కావడం కోసమే అంబేద్కర్ రెండు రాజధానుల ఉనికిని తీసుకొచ్చా డు. అంబేద్కర్ దక్షిణాది రాష్ట్రాల అస్థిత్వం కోసం ఎంతో పోరా డారు. భాషా రాష్ట్రాల ఉనికి కోసం ఆయన రెండవ రాజధాని అవశ్యకతను ఇలా నొక్కి వక్కాణించారు. మరొక రాజధానిని భారత దేశం భరించగలదా? భారతదేశానికి ఇప్పుడు ఒక రాజధాని ఉంది కదా అన్న జవాబుతో ఈ ప్రశ్నకు



సమాధానం పూర్తికాదు. భారత రాజధాని సంతృప్తికరమైన స్థానంలో లేదు అని భావించినట్లయితే, ఈప్రశ్నను పరిశీలించ డానికి ఇదే సరైన సమయం. బ్రిటిష్ వారి నిష్క్రమణ తర్వాత భారతదేశానికి ఒకే ఒక రాజధాని ఉంది. అది ఢిల్లీ. బ్రిటిష్ వారు రాకముందు భారతదేశానికి ఎప్పుడూ రెండు రాజధానులుండేవి. మొగలాయిల కాలంలో భారతదేశానికి ఢిల్లీలో ఒక రాజధానీ, కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో మరొక రాజధాని ఉండేది. బ్రిటిష్‌వారు వచ్చిన తరువాత వారు కూడా రెండురాజ ధానులను ఏర్పాటు చేసుకున్నారు. ఒకటి కలకత్తా, మరొకటి సిమ్లా, కలకత్తా నుండి ఢిల్లీకి రాజధానిని మార్చుకున్న తరువాత కూడా వారు సిమ్లాను వేసవి రాజధానిగా అట్టేపెట్టుకున్నారు. వాతా వరణ పరిస్థితుల కారణంగానే మొగలాయిలు కాని అవిరామంగా 12 నెలలపాటు ఢిల్లీలో కానీ, కలకత్తాలోకానీ ఉండలేకపోయే వారు. ఢిల్లీలో వేసవి కాలాన్ని మొగలాయిలు భరించలేకపోయే వారు. వేసవి నెలల కోసం వారు శ్రీనగర్‌ను తమ రెండవ రాజధానిగా చేసుకున్నారు. దక్షిణాది ప్రజలకు ఢిల్లీ పూర్తి అసౌకర్యంగా ఉంటుంది. దూరాభారం, చలి ఈ రెండింటి వల్ల వారు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. ఉత్తరాది ప్రజలుకూడా వేసవి నెలల్లో ఇబ్బంది పడతారు. అయితే అధికార పీఠానికి దగ్గర కావడమూ రాజధానికి సమీపంలో ఉండటంవల్ల వారు వ్యతిరేకతను చూపరు. ఆలోచించాల్సిన రెండో అంశమేమంటే దక్షిణాదిప్రజల మనోభావాలగురించి మూడవ అంశం దేశ రక్షణకు సంబంధించినది. దేశ రాజధాని తమకు చాలా దూరంలో ఉందనేదీ తాము ఉత్తరభారత దేశ ప్రజలచేత పాలింపబడుతున్నామనేదీ, దక్షిణాది ప్రజల అభిప్రాయంగాఉంది. ఇక పరిశీలించాల్సిన మూడోఅంశం అతి ముఖ్యమైనది. అది దేశరక్షణ, ఢిల్లీ దాడికి అనువైనప్రాంతం. ఇరుగుపొరుగు దేశాలు బాంబింగ్ చేయగలిగే దూరంలో ఉంది. ఇరుగు పొరుగు దేశాలతో శాంతియుతంగా ఉండేందుకే భారతదేశంప్రయత్నిస్తోంది. అయినప్పటికీ ఏదో ఒక సమయంలో యుద్ధాన్ని ఎదుర్కోవాల్సిన అవసరం రాదనుకోవడానికి వీలులేదు. యుద్ధం వచ్చినట్లయితే భారత ప్రభుత్వం ఢిల్లీ వదలి పెట్టాల్సివస్తుంది. భారత ప్రభుత్వం తరలి వెళ్లగలిగే అటువంటి ప్రాంతం ఏది? కలకత్తాను అటువంటి ప్రాంతంగా కొందరు అనుకోవచ్చు. కానీ కలకత్తా కూడా టిబెట్ నుండి బాంబు దాడు లకు ఆమడదూరంలోనే ఉంది. భారత్, చైనాలు నేడు స్నేహదేశాలుగానే ఉన్నప్పటికీ ఈ స్నేహం ఎంత కాలం నిలుస్తుందనేది ఎవరూ ఖచ్చితంగా చెప్పలేరు. భారత్, చైనాల మధ్యసంఘర్షణకు అవకాశం ఎప్పుడూ ఉంది. అటువంటి పరిస్థితుల్లో కలకత్తా నిరుపయోగమవుతుంది. కేంద్రప్రభుత్వం తరలిరాగల సురక్షిత ప్రాంతంగా కలకత్తా తరువాత ఆలోచించతగినది బొంబాయి. అయితే బొంబాయి అనేది రేవుపట్టణం. మన నౌకాదళం మరీ దుర్బలమైంది. కేంద్రప్రభుత్వం బొంబాయికి వచ్చినట్లయితే దానినిపరిరక్షించలేనంత బలహీనంగా ఉంది. మరిక రాజధానిగా ఆలోచించగలిగే నాలుగో ప్రదేశమేదైనా ఉందా? డా॥ బి.ఆర్. అంబేద్కర్ అన్నట్టు హైదరాబాద్‌గాని, విశాఖపట్నంగాని భారతదేశానికి 2వ రాజధానిగా రూపొందించుకోగలిగితే అన్ని రాష్ట్రాలకి సెంటర్‌గా ఉంటాయి. అంతేగాక అన్నిభాషల యంపిలు పార్లమెంటులో స్వేచ్ఛగా మాట్లాడగలుగుతారు. రాజ్యాంగకర్త అంబేద్కర్ దీర్ఘదర్శి. ఆయన భారతదేశ మొత్తాన్ని సమతుల్యంగా చూశారు. భారతదేశంలోని అన్నిభాషల, అన్ని సంస్కృతుల, అస్తిత్వ సమతుల్యతను పాటించిన రాజ్యాంగ నిపుణుడు. దేశీయ భాషల్లో సజీవమైన శక్తి ఉంటుందని తెలుసుకున్నాడు. భాషలు విద్యాపరంగా ఎన్నినేర్చుకున్నా తల్లిభాషే అభివ్యక్తిలో ప్రతిభను తీసుకురాగలదని తెలిసినవాడు. ఆయన విశ్లేషణ సమన్వయం తప్పక భారతదేశంలో నెరవేరుతాయి. పాలకులెవరైనా భారత రాజ్యాంగమే పాలనాదిక్సూచి. అంతిమ విజయం రాజ్యాంగ సూత్రాలదే. ●

# తెలంగాణ ఆత్మగౌరవ పతాక సంగంరెడ్డి

**సాధం వెంకట్**

చావు పుటకల మధ్య జరిగే జీవనయానం ప్రజల జీవనాన్ని, జీవితాన్ని ప్రభావితం చేస్తే అదిఒక అద్భుతం. చారిత్రాత్మకం తెలంగాణ సాధనే జీవితాశయంగా, ఆది నుంచి తుదివరకు తెలంగాణ కల సహకారం కోసం మనసా, వాచ కర్మేనా దశాబ్దాలుగా పోరాటం చేసిన చారిత్రక వ్యక్తిత్వం సంగంరెడ్డి సత్యనారాయణ యాదవ్ సొంతం. ఊరిపేరే ఇంటి పేరుగా గల ముచ్చర్ల సత్యనారాయణగా పిలువబడే ఈయన వరంగల్ జిల్లా ముచ్చర్ల గ్రామంలో జనవరి 01-1933లో సంగంరెడ్డి నర్సయ్య, నర్సమ్మల దంపతులకు జన్మించారు. 2016 అక్టోబర్ 10న మరణించారు. ముచ్చర్ల సత్యనారాయణ మల్టీ డైమన్షల్ పర్సనాల్టీ. తెలంగాణ కోసం జీవితాంతం పరితపించిన మహోన్నత వ్యక్తిత్వం ఆయన సొంతం. తెలంగాణ సాధన కోసం కవి, గాయకుడు, జర్నలిస్ట్ నాయకుడు (మాజీ మంత్రి)గా విస్తృతమైన కృషి చేశారు. ఆయన రాసిన, పాడిన పాటలు తెలంగాణ ప్రజలను చైతన్యం చేసి ఉద్యమానికి ఊసిగొల్పాయి. ఆయన రచనలో గానంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం, వివక్ష, ఆత్మగౌరవం ప్రస్ఫుటంగా కనిపించేవి. వివక్ష గురించి ఆయన రాసిన 'మా పెంట మీద కోడి మీకు వంటయినప్పుడు మేము అంటరానోళ్లం ఎట్లయితం' దళిత బహుజనుల పట్ల వివక్షను ముక్కుసూటిగా ప్రశ్నించిన సంగంరెడ్డి సత్యనారాయణ కవితం తీరు ఆయన ముక్కుసూటితత్వానికి, ఖచ్చితత్వానికి నిదర్శనం. ఇలాంటి రాతలతో సమాజంపై




నేడు సంగంరెడ్డి సత్యనారాయణ వర్ధంతి

తనదైన ముద్రవేశారు. తెలంగాణ సాధన కోసం ఐదు దశాబ్దాలు పోరాడిన నిత్యకృషివలుడు సత్యనారాయణ. ఆయన నడిపిన జై తెలంగాణ పత్రికను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేసేవారు. తన మాటలు, పాటలు, ఉపన్యాసాల ద్వారా ప్రజల జీవనం జీవితంలోకి తెలంగాణ కల ఆకాంక్షనుబలంగా చొప్పించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆశయ సాధనే లక్ష్యంగా, ఆశగా, శ్వాసగా జీవించారు, పరితపించారు. నిజాయితీతో బతుకును గెలిచినవాడు ముచ్చర్ల సత్యనారాయణ 10న జరగాల్సిన వర్ధంతిసభ దసరా పండుగ వల్ల ఈ నెల 16న వరంగల్‌లో ఆయన తనయుడు డాక్టర్ సంగంరెడ్డి పృధ్వీరాజ్ ఆధ్వర్యంలో ఆరోవ వర్ధంతిసభను నిర్వహించనున్నారు. ఆయన జీవితం నల్లేరుపై నడక కాదు. కవిగా ఎన్నో రాజకీయ రచనలు చేశారు. కౌలు రైతుల సమస్యలను పాటలతో ధ్వనింప చేశారు. తెలంగాణ ప్రజాసమితిని కాంగ్రెస్‌లో విలీనం చేస్తామన్నప్పుడు ముచ్చర్ల అంగీకరించలేదు. చెన్నారెడ్డి ముఖం మీదే విమర్శించాడు. ఆయన పాటలు విమర్శలు నాయకులకు కంటగింపుల య్యాయి. ఆయన్ని పక్కనబెట్టారు. 1969-72 తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర వహించారు. 1982లోతెలుగు దేశం పార్టీ ఏర్పాటు తర్వాత ముచ్చర్లశక్తియుక్తుల గురించి ఎన్టీఆర్‌కు తెలిసి హయగ్రీవాచారిని ఓడించే దమ్ము నీకేఉందంటూ టిడిపి తరపున నిలబెట్టారు. తానేనాయకుడు, గాయకుడై ఒంటిచేత్తో ఎన్నికల సభలను ఉర్రూతలూగించి గెలిచారు. రవాణాశాఖ మంత్రిగా నియమితులైన నాటినుంచి ముచ్చర్ల సుఖంగా లేరు. ఫైళ్ల మీద బలవంతంగా సంతకాలు చేయవలసి వచ్చిన ప్రతిసారి ముఖ్యమంత్రితో విబేధించాడు. వాస్తవాలు ఆయన దృష్టికి తెచ్చి కంటుఅయ్యారు. ఆగ్రహంతో నాదెండ్ల వర్గంలో చేరాడు. అది విఫలమయ్యాక జీవితం కోసం చిన్నవ్యాపారం చేశాడు. ఆయన జీవితాంతం సెక్రటేరియట్ మెట్లు ఎక్కనని శపథం చేసి ఆచరించారు. ●

# పెనుభారంగా మారిన వైద్యం

**మేకిరి దామోదర్**


అందరికీ ఆరోగ్యంతోనే ఆనందం, సంతోషానికి మించిన సంపద లేదు. సేవకు మించిన భాగ్యం లేదు. అందుకే ఆరోగ్యమే మహాభాగ్యం' అనిఅంటారు. ఇది నినాదం మాత్రమే కాదు. ప్రభుత్వాల విధానం కావాలి. ఇన్నాళ్ల ప్రజాపాలనలో ఆరోగ్యమనే మహాభాగ్యం దేశ ప్రజలకు అందని ద్రాక్షల మిగిలిపోతుంది. దీన్నిమన ప్రజాపాలకులు సాధించలేరా!లోపం ఎక్కడుంది? విద్యా, వైద్యం ప్రజలకు ఉచితంగా అందించాలని నిర్దేశించుకున్నాం. అంతర్జాతీయంగా వైద్యరంగంలో ప్రగతి పదాన పయనిస్తున్న దేశాల పాలకుల, పాలన విధానాల స్ఫూర్తిని పొందాల్సిఉంది. చిత్తశుద్ధితో ఆచరణలో నిబద్ధతో ముందుకెళ్లాల్సిఉంది. మనదేశంలోని ప్రజాజీవితాలకు వైద్యం పెనుభారంగా మారింది. 2004-2009 సంవత్సరాల మధ్య ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వ, ప్రైవేట్ పద్దుల కింద నమోదైన మొత్తం వ్యయం లెక్కిస్తే జిడిపిలో 4.2 నుంచి 3.2 శాతానికి తగ్గిపోయినట్లు కేంద్ర నివేదికే తెలిపింది. అంతేకాకుండా మరింత ఆందోళన కలిగించే అంశం ఏమిటంటే? ప్రజా ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వాలు చేస్తున్న వ్యయంతో పోలిస్తే ప్రజానీకం సొంతంగా మోస్తున్న భారం మరీ భారంగానే ఉంది. ఇలా తడిసి మోపెడు అవుతున్న జేబులో నుంచి ఖర్చు చేస్తున్న భరించలేని ఆస్పత్రుల బిల్లుల కారణంగా మనదేశంలో ప్రతియేటా ఆరుకోట్ల మంది దుర్భర దారిద్ర్యంలోకి నెట్టివేయబడుతున్నారు. ప్రజల ఆర్థిక స్తోమతతో సంబంధం లేకుండా దేశ ప్రజలందరికీ ఆరోగ్యసేవలు అందించాలని అనేక కమిటీలు సూచించినాయి. మరోవైపు వైద్యచికిత్సల వ్యయం అందరికీ అందుబాటులో ఉండేలా చూడాలని మానవీయకోణంలో సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. కేంద్ర ప్రభుత్వం వైద్యరాష్ట్రాల పరిధిలోని అంశం అంటూ అరకొర కేటాయింపులతో చేతులు దులుపుకుంటుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు చేసిన సూచనలు ఇలా ఉన్నాయి. మనదేశంలో ప్రభుత్వాలు దశాబ్దాలుగా వైద్యరంగంపై నిర్లక్ష్యం వీడి మౌలిక వసతులు, ఆధునిక యంత్రపరికరాలు, పెట్టుబడులు పెంచాలని, నిపుణులను వైద్యసిబ్బందిని సహాయకులను అవసరమైన మేరకు అన్ని వైద్యవిభాగాల్లో తగినంత నియమించాలి. అలాగే జిడిపిలో మూడుశాతాన్ని ప్రజారోగ్యానికి వ్యయం చేస్తే ప్రజలపై వైద్య భారం సగం తగ్గిపోతుందని ఆర్థిక సర్వే సూచనలు 'అడవి కాచిన వెన్నెల్లా' ఉంది. ఈమధ్య కేంద్రం బడ్జెట్లో వైద్య ఆరోగ్య కేటాయింపులు జిడిపిలో 1.8శాతానికే పరిమితమవడం చూస్తుంటిమి. మూడో వంతు జనాభాకు బీమాసౌకర్యాలు లేవు. యూకె. అమెరికా, స్వీడన్, జపాన్, జర్మనీ దేశాలు జిడిపిలో 10 శాతం అంతకుమించి కేటాయించి ప్రజారోగ్యానికి రక్షణ నిలుస్తున్నాయి. ప్రపంచంలోని ఆయా దేశాలు ప్రజారోగ్యానికి వెచ్చిస్తున్న నిధులను, ఆరోగ్యరక్షణకు వారు చేస్తున్న విధానాల నుండి స్ఫూర్తి పొందాల్సి ఉంది. దేశంలోని మహానగరాలు, నగరాలు, పట్టణాలు జిల్లా కేంద్రాలకు అధునాతన ప్రభుత్వ వైద్యాన్ని ఏర్పరుస్తున్న పాలకుల విధానాలు అభినందనీయం. అదేవిధంగా మండల స్థాయిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాలు, తాలూకా



స్థాయి వైద్యశాలలను అన్ని స్థాయిల్లో బలోపేతం చేస్తే గ్రామీణ ప్రజాజీవితాలకు మంచి వైద్యాన్ని అందించిన వారు అవుతారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయాలు అవినీతికి, అక్రమాలకు అడ్డగా మారినాయని, ప్రభుత్వానికి పెద్దఎత్తున ఫిర్యాదులు అందడంతో వెంటనే తనిఖీఆదేశించింది. జిల్లాస్థాయిలో ప్రైవేట్ ఆస్పత్రులకు అనుమతులు, ప్రభుత్వ వైద్యసిబ్బంది నియామకాలు, బదలీలు, ఒప్పంద వైద్యులకు వేతనాలు చెల్లింపులో ఇలా ఏపని జరగాలన్నా పలు జిల్లాల్లో వైద్య ఆరోగ్య అధికారి ఓ కార్యాలయానికి అవినీతి ముడుపులు అందాల్సిందే అని ఆరోపణలు, విమర్శలు తీవ్రస్థాయిలో వస్తున్నాయి. మరోవైపు ప్రైవేట్ ఆస్పత్రులు ముడుపులు ఇస్తే ఎలాంటి తనిఖీలు జరపకుండా అనుమతిలిస్తున్నారని, ఎన్ని తప్పులున్నా చూసిచూడనట్లు ఆ తప్పులను కప్పిపుచ్చుతున్నారని విమర్శలున్నాయి. కొన్ని ఆస్పత్రుల్లో అగ్నిప్రమాదాలు జరిగిన, నిబంధన విరుద్ధంగా నడిపిన, నకిలీ వైద్యులను బయట పడిన, పారిశుధ్యం పాటించకపోయినా తాత్కాలికంగా చర్యలు తీసుకొని మళ్లీ కొన్నాళ్ల యధాస్థితిలోనే నడవడం వెనుక ముడుపులు చేరుతున్నాయని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇలాంటి వేళ ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కేంద్రాలను తనిఖీలకు ఆదేశించడంతో 18 జిల్లాల్లో ఐదు రోజుల్లో 311 ఆస్పత్రులను తనిఖీచేశారు. అందులో 21 ఆస్పత్రులు మూసివేశారు. ఇంకొన్నింటికి జరిమానాలు వేశారు. ఇంకా 15 జిల్లాల్లో తనిఖీలు చేయాల్సి ఉంది. ఈ అవినీతి అక్రమాలపై నిశితంగా దృష్టి సారించాలని ప్రజాభిప్రాయం వెలువెత్తుతుంది. ప్రభుత్వ ఆదేశాలతో జరుగుతున్న తనిఖీలవల్ల ప్రజారోగ్యం పరిఢవిల్లాలి. అలాగే ఉద్యోగ ఆరోగ్య పథకం నిలిచిపోయి మూడేళ్ల అవుతున్నా దీని గురించిప్రభుత్వం శ్రద్ధపెట్టడం లేదు. ఉద్యోగులు అధికారులు ఆరోగ్యంగా ఉంటేనే ప్రభుత్వ పాలన సజావుగా సాగుతుంది. మాది ఉద్యోగుల స్నేహపూర్వక ప్రభుత్వం అనిఘనంగా చెప్పుకుంటున్నప్పటికీ, ఉద్యోగుల ఆరోగ్య పథకం అమలు విషయంలో మీనమేషాలెక్కిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాలు ఎన్నిసార్లు ప్రభుత్వానికి వినతి పత్రాలు సమర్పించినప్పటికీ ప్రభుత్వ విధానంలో మార్పురాలేదు. ఈ ఆరోగ్యపథకం నెట్‌వర్క్ ఆస్పత్రుల వీరిని గడప తొక్కనివ్వడం లేదని ఆవేదన చెందుతున్నారు. మరోవైపు మెడికల్ రీయింబర్స్‌మెంట్ స్కీం కింద వైద్య సేవలు పొందితే అట్టి బిల్లులు మంజూరికి నెల సమయం పడుతుంది. అంతేకాకుండా మంజూరు అయిన బిల్లులు నిధులులేని పేరిట మరింత కాలయాపనచేస్తున్నారు. సాధారణ ప్రజలకు వైద్యం చికిత్సలు అందిస్తున్న ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ద్వారా దీనిని అమలు చేసేవారు. దీని ద్వారా నెట్‌వర్క్ ఆస్పత్రులకుపంపించే బిల్లులను ప్రభుత్వం ఎప్పటికప్పుడు విడుదల చేయడం లేదు. ఇప్పటికే సుమారు 300కోట్లకుపైగా బకాయిలు రావాల్సి ఉందని ఆస్పత్రుల యాజమాన్యాలు అంటున్నాయి. ఇందులో కొన్ని ఆస్పత్రులు దొంగ బిల్లులు పెట్టి ప్రభుత్వ ఖజానాను దుర్వినియోగం చేశాయని ప్రభుత్వం అంటుంది. అందువల్లే నిలిపివేశామని చెప్తుంది. బిల్లులజాప్యం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు గత్యంతరం లేకపోవడంతో ప్రస్తుతం మెడికల్ రీయింబర్స్‌మెంట్ స్కీమ్‌పైనే ఆధారపడుతున్నారు. అప్పోసప్పో తెచ్చి ఆస్పత్రుల్లో చికిత్సలు చేయించుకొని సంబంధితశాఖ అధికారులకు బిల్లుల ప్రతిపాదనలు పంపినప్పటికీ అవి నెలకొద్ది మంజూరు కావడం లేదు. అంతేకాదు సరైన పత్రాలు లేవని ఏదో కొర్రిపెట్టి విభాగాధిపతి కార్యాలయాలు, వైద్య విద్యాసంచాలకుల కార్యాలయాలు తిరస్కరిస్తున్నాయని బాధితులు గోడు వెలబోసుకుంటున్నారు. ఇలాఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల వైద్యాన్ని సొంత డబ్బులతో చేయించుకొని వాటిని రాబట్టుకోవడంలో చాలా ఇబ్బందులు పడుతున్నట్టు తెలుస్తుంది. ప్రభుత్వంచిత్తశుద్ధితో ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి వెంటనే అమలు చేస్తే నిరాటంకంగా వైద్యాన్ని సకాలంలో అందించి ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్యానికి భరోసా కల్పించాలి. ●

# కాంగ్రెస్‌కు రాహుల్ ఒక్కడే ప్రత్యామ్నాయం

## విభజన వాదాన్ని తరిమికొట్టేందుకే భారత్ జోడోయాత్ర, అడుగడుగునా పాదయాత్రకు విశేష స్పందన: మల్లికార్జున ఖర్గే



శ్రీనగర్, అక్టోబరు 9: దేశంలో విభజనరాజకీయాలతో విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజల్లో చీలక తెచ్చే పార్టీలకు చెక్‌పెట్టి, ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకే భారత్ జోడో యాత్ర జరుగుతోందని, అడుగడుగునా జోడోయాత్రకు అపూర్వస్పందన లభిస్తోందని కాంగ్రెస్‌పార్టీ అధ్యక్ష అభ్యర్థి మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. శ్రీనగర్‌లో తనను అధ్యక్షునిగా గెలిపించాలని కోరుతు చేస్తున్న ప్రచారంలో భాగంగా ఆయన శ్రీనగర్‌లో ఆదివారం పార్టీకార్యకర్తలు, సీనియర్‌నాయకులతో మాట్లాడారు. జోడోయాత్రద్వారా దేశ ప్రజలందరిని సమైక్యంగా సమీప్తిగా ఏకతాటిపైకి తెచ్చి ప్రస్తుత పాలకులు అనుసరిస్తున్న విధానాలపై సమిష్టిపోరుకు సమాయత్తం చేయడమే తమ లక్ష్యమని అన్నారు. శశిథరూర్‌తో తాను కూడా పోటీ చేయడం సంస్థాగత ప్రజాస్వామ్యానికి నిదర్శనమని, పార్టీనేతలు, కార్యకర్తలు కూడా తమ అభిప్రాయాలు నిష్కర్షగా చెప్పవచ్చని అన్నారు. ఇదేమీ ఎన్నికల ప్రచారం కాదని, పార్టీ సంస్థాగత వ్యవహారమని పార్టీ అధ్యక్షుడుగా తాను ఎన్నికైతే ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌ను అమలుచేస్తానని ఖర్గే వివరించారు. దేశంలోప్రస్తుత వాతావరణం మరింతగా దిగజారుతోందని, శాంతి, సమైక్యత అంతరించిపోయే ప్రమాదం ఏర్పడిందని, అందువల్లనే భారత్‌జోడో యాత్ర కొనసాగుతున్నదని అన్నారు. అధ్యక్షుడుగా తాను ఎన్నికైతే ఉదయ్ పూర్‌డిక్లరేషన్‌ను పూర్తిగా అమలుచేస్తానని, సమగ్ర చర్చల తర్వాతనే ఈ డిక్లరేషన్ చేసారని, ఈ డిక్లరేషన్‌కార్యకర్తల అభిమతంగా ఉన్నందున అమలుకు పూర్తిస్థాయిలో కృషిచేస్తానన్నారు. ప్రతి ఒక్కరి సలహాలను తీసుకుని సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని, పిసిసి అధ్యక్షులు ఇతర కీలక నేతల అభిమతం, అభిప్రాయాలతో ముందుకువెళతానన్నారు. తన అభ్యర్థిత్వాన్ని బలపరచాలని ఆయన కోరారు. పార్టీ పటిష్టంగా శక్తివంతంగా మారేందుకు రాహుల్ గాంధీ ఒక్కరే ప్రత్యామ్నాయమని ఖర్గే అన్నారు. సోనియాను అనుసరిస్తానని కలిసినప్పుడు కూడా ఇదే అభిప్రాయం వెల్లడించానని, రాహుల్ మినహా మరో ప్రత్యామ్నాయం లేనేలేదని అన్నారు. దేశ సమగ్రత, సమైక్యతకోసమే ఇపుడు రాహుల్ రోడ్డెక్కారని, 3500 కిలోమీటర్ల పాదయాత్రకు ముందుకు వచ్చి ఆయన వీధుల్లో పాదయాత్రచేస్తున్నారని, అదే ఆయన అంకితభావానికి నిదర్శనమన్నారు. రాహుల్ రోడ్లపై నడుస్తూ ప్రజలను కలుస్తున్నారని, ఎసి ఛాంబర్లలో కూర్చుని నిర్ణయాలు తీసుకోవడంలేదన్నారు. లక్షలాదిమంది రాహుల్ భారత్‌జోడో యాత్రలో చేరుతున్నారని, ఈ యాత్రతోనే దేశ ప్రజల ఆలోచనా సరళి ఏమిటన్నది అర్థం అయిందన్నారు. కాంగ్రెస్‌పార్టీ కారణంగానే ఇపుడు దేశం సర్వతోముఖాభివృద్ధికలో ఉందని అన్నారు. దేశానికి మా నేతలు ఎంతో చేసారన్నారు. దేశాన్ని విభజించాలని వదేవదే అర్థరహిత విమర్శలుచేయడం ఎక్కడకు వెళ్లినా విమర్శలుచేయడం అమిత్‌షాకు అలవాటేనన్నారు. స్వాతంత్య్ర సంగ్రామంలో మీరేమైనా పాల్గొన్నారా? ఆసమయానికి మీరు అసలు పుట్టనే లేదని గుర్తుచేసారు. మహాత్మాగాంధీ స్వాతంత్య్రం కోసం పోరాడారని, జవహర్‌లాల్‌నెహ్రూ తొమ్మిదేళ్లపాటు జైలులో ఉన్నారని, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలుప్రాణత్యాగాలుచేసారని దేశంకోసం మీరేం త్యాగంచేసారని ఆయన ప్రశ్నించారు. ఈ 70 ఏళ్లలో ఏమీ చేయకపోతే దేశంలో ఇన్ని ఎయిమ్స్ అనేవి ఉండేవా, ఎంతోమంది వైద్య నిపుణులు, ఇంజనీరింగ్‌నిపుణులు వచ్చేవారా అని ప్రశ్నించారు. దేశప్రజలను విభజించి పాలించడమే వారి నైజమని దేశంకోసం వారుచేసేది ఏమీ ఉండదని అన్నారు.

# రూ.7.45 లక్షల కోట్లకు పెరిగిన ప్రత్యక్ష పన్ను వసూళ్లు

న్యూఢిల్లీ, అక్టోబరు 9: దేశంలో ప్రత్యక్ష పన్నుల రాబడులు గణనీయంగాపెరిగాయి. 2022-23 సంవత్సరంలో దేశంలో ప్రత్యక్షపన్నుల నికర వసూళ్లు 7.45 లక్షలకోట్లకు పెరిగాయని, అక్టోబరు ఎనిమిదవ తేదీనాటికి ఈ ఏడాది బడ్జెట్ లక్ష్యాల్లో సగానికిపైగా సాధించినట్లు కేంద్రం ప్రకటించింది. గత ఏడాది ఇదేకాలంలో వచ్చిన పన్నుల వసూళ్లతో పోలిస్తే 16.3శాతంపెరిగినట్లు తెలిపింది. వ్యక్తిగత ఆదాయపు పన్ను వసూళ్లు 17.35శాతంపెరిగాయి. కార్పొరేట్ ఆదాయపు పన్ను వసూళ్లు 16.29శాతం పెరిగాయి. నికర రీఫండ్‌లకంటే వేగంగా వసూళ్లు పెరిగినట్లు కేంద్ర ఆర్థికశాఖ ప్రకటించింది. వ్యక్తిగత ఆదాయపు పన్ను రాబడులతోకలిపి సెక్యూరిటీస్ లావాదేవీలపన్ను అంటే ఎస్టీటీ వసూళ్లు 16.25 శాతంపెరిగినట్లు తేలింది. ప్రత్యక్షపన్నుల వసూళ్లలో స్థిరమైన వృద్ధిని నమోదుచేస్తున్నట్లు పన్ను రీఫండ్‌లు గత ఏడాదికంటే 81శాతం పెరిగాయని, 1.53 లక్షలకోట్లకు చేరినట్లు ఆర్థికశాఖ వివరించింది. స్థూల ప్రత్యక్షపన్నుల వసూళ్లు అక్టోబరు మొదటివారం నాటికి 8.98 లక్షలకోట్లకు చేరాయి. గత ఏడాది ఇదే కాలంకంటే 23.8శాతం ఎక్కువగా ఉంది. రీఫండ్‌ల కోసం సర్దుబాటుచేసిన తర్వాత నికరవసూళ్లు ఇపుడు మొత్తం బడ్జెట్ అంచనాల్లో 52.46 శాతం వరకూ పెరిగినట్లు తేలింది. అలాగే సెప్టెంబరు 17నాటికి ప్రత్యక్షపన్ను వసూళ్లు ఏడు లక్షలకోట్లు దాటాయి. గత ఏడాది ఇదే సమయంలో 23.3శాతం ఎక్కువ ఉన్నట్లు తేలింది. ఈ ఏడు మూడువారాల్లో పన్ను రాబడుల్లో కొంత వృద్ధిని నమోదుచేసింది. గతనెల 17న ప్రత్యక్షపన్నుల వసూళ్లతోచూస్తే 8,36,225కోట్ల వరకూ ఉంది. ప్రస్తుత కాలానికి 30.2 శాతం వృద్ధి నమోదయింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 2740, మృతులు 5

## దేశంలో మొత్తం బాధితులు 4,46,12,013

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్9: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2740 కేసులు నమోదయ్యాయి. 5 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,12,013కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,54,621 మంది కోలుకొగా 28,593మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,799కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరి రేటు) 98.75 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,24,299కి చేరగా, 79,73,675మంది వరకు కోలుకున్నారు. 1,48,357మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,12,537కి చేరింది. అందులో 67,35,392మంది కోలుకు న్నారు. 71,250 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,65,622కి చేరింది. అందులో 40,22,714మంది కోలుకున్నారు. 40,287మంది మరణించారు. తమిళనాడులో కరోనాబాధితులసంఖ్య 35,86,584కి చేరింది. అందులో 35,43,691 మంది కోలుకున్నారు. 38,048మంది మరణించారు.



# జపోరిజియాపై రష్యా భీకర క్షిపణి దాడులు

## 17 మంది మృతి, 40మందికి పైగా క్షతగాత్రులు

కీవ్: ఉక్రెయిన్‌లోని జపోరిజియా నగరంపై రష్యా భీకర క్షిపణి దాడులు జరిపింది. శనివారం రాత్రి జరిపిన ఈ దాడుల్లో 17మంది చనిపోగా, 40 మందికిపైగా గాయపడ్డారు. ఉక్రెయిన్ రక్షణశాఖ రష్యా దాడులు నిజమేనని తెలిపింది. రాత్రివేళ రష్యా జరిపిన దాడుల్లో 50కిపైగా అపార్ట్‌మెంట్లు, 20 ఇళ్లు దెబ్బతిన్నాయని, 4 విద్యాసంస్థలు ధ్వంసమయ్యాయని ఉక్రెయిన్ తెలిపింది. శిథిలాల కిందపలువురు చిక్కుకున్నారని పేర్కొంది. సహాయక చర్యలు చేపట్టామని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. రష్యా దాడులపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి జపోరిజియాను లక్ష్యంగా చేసుకొని దాడులు జరిపారని, శాంతియుతంగా నివాసముంటున్న ప్రజలపై అర్ధరాత్రివేళ కనికరంలేకుండా క్షిపణులు ప్రయోగించారని జెలెన్స్కీ మండిపడ్డారు. ఈ దాడుల్లో గాయపడిన ఆరుగురు చిన్నారులు సహా 49 మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. దాడులకు పాల్పడినవారు ఉగ్రవాదులని ఆయన అభివర్ణించారు. ఇది క్రూర మైనచర్య, ఈ దాడులకు అనుమతి ఇచ్చిన వ్యక్తి, అమలు చేసిన ప్రతి ఒక్కరు ఉక్రెయిన్‌వాసులకు జవాబుదారీగా ఉండాలని హెచ్చరించారు. ఇలాంటి క్షిపణిదాడులను ఎదుర్కొనేందుకు తమకు పశ్చిమదేశాల నుంచి క్షిపణి నిరోధక వ్యవస్థలు అందివుంటే బాగుండేదని ఉక్రెయిన్ సైన్యం ట్వీట్ చేసింది.

# అమెరికా తరహాలో యుపి రోడ్లు

## ఆ రాష్ట్రానికి రూ.7000 కోట్ల ప్రాజెక్టులు : కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ



లక్నో: ఉత్తరప్రదేశ్ రోడ్లను అమెరికా తరహాలో తీర్చిదిద్దుతామని కేంద్ర రోడ్డు రవాణాశాఖమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. 2024కు ముందే ఈ లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. లక్నోలో జరిగిన ఇండియన్ రోడ్డు కాంగ్రెస్ (ఐఆర్‌సి) 81వ సదస్సులో గడ్కరీ ప్రసంగించారు. యుపికి రూ.7000 కోట్ల విలువ చేసే రోడ్లు, రైల్వేబ్రిడ్జి ప్రాజెక్టులను ఆయన ప్రకటించారు. యుపి రోడ్లను బాగు చేయడానికి రానున్న రోజుల్లో ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రూ.5 లక్షల కోట్లు మంజూరు చేయనున్నదని గడ్కరీ తెలిపారు. మంచి రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం దగ్గర నిధుల కొరత లేదని గడ్కరీ భరోసా ఇచ్చారు. రోడ్ల నిర్మాణంలో పాల్గొనే అన్ని వర్గాలవారు చురుగ్గా పని చేయాలని సూచించారు. ఆధునిక సాంకేతికత, పర్యావరణ పరిరక్షణ, భద్రత, నాణ్యతలాంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని రహదారుల నిర్మాణం చేపట్టాలన్నారు. వ్యర్థాల నుంచి రోడ్లను నిర్మించాల్సిన అవసరం ఉన్నదని పారిశ్రామిక వర్గాలకు పిలుపునిచ్చారు. పెట్రోల్, డీజిల్‌తో కాకుండా సిఎన్‌జి, ఇథనాల్, మిథనాల్‌తో నడిచే వాహనాలను ఉపయోగించాలని సూచించారు. అలాగే విద్యుత్ వాహనాల వినియోగాన్ని పెంచాలన్నారు. ఫలితంగా రవాణా వ్యయాలు తగ్గుతాయన్నారు. ప్రస్తుతం పంట వ్యర్థాల నుంచి లక్షల లీటర్ల బయోఇథనాల్ తయారు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. బయో సిఎన్‌జిని ఉత్పత్తి చేసే ప్రక్రియ కొనసాగుతున్నదన్నారు.



# కెర్చ్ వంతెనకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు

## భారీ భద్రతకు పుతిన్ ఆదేశాలు

మాస్కో: క్రిమియాను రష్యాతో కలిపే కెర్చ్ వంతెన మరమ్మతులను రష్యా యుద్ధ ప్రాతిపదికన చేపట్టింది. శనివారం జరిగిన ట్రక్కు బాంబు దాడిలో వంతెన 19వ కిలోమీటర్ వద్ద చాలా భాగం కుప్పకూలినట్లు ఉపగ్రహ చిత్రాల ద్వారా తెలుస్తోంది. ఈ దాడిపై ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనలు చేయని రష్యా, ప్రస్తుతం వంతెన రక్షణ బాధ్యతలను ఫెడరల్ సెక్యూరిటీ సర్వీసెస్‌కు అప్పజెప్పింది. అందుకు సంబంధించిన ఆదేశాలను రష్యా అధ్యక్షుడు పుతిన్ జారీ చేశారు. వంతెనపై దెబ్బతిన్న భాగాలను కూల్చివేయాలని, డైవర్లు వెంటనే దర్యాప్తు ప్రారంభించాలని రష్యా ఉపప్రధాని మరాత్ ఖుస్నులిన్ మరోవైపు ఆదేశాలు జారీ చేశారు. కెర్చ్ వంతెనను రష్యన్లు ఈ శతాబ్దపు అత్యున్నత నిర్మాణంగా భావిస్తారు. తమ ఆధీనంలోని క్రిమియాకు ఆయుధాలు, మందుగుండు, యుద్ధ పరికరాలతోపాటు సైనికదళాలను తరలించడానికి ఈ వంతెనను రష్యా వినియోగిస్తోంది. యుద్ధం మొదలైనప్పటినుంచి ఉక్రెయిన్ సైన్యం ఈ వంతెనను టార్గెట్ చేస్తూనే ఉంది. శనివారం రాత్రి ఓ కార్యక్రమంలో పాల్గొన్న జెలెన్స్కీ ఈ విషయాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. పరిస్థితి మేఘంలా చెడుగా ఏమీలేదు. మన దేశంలో ఎండగానే ఉంది. దురదృష్టవశాత్తూ క్రిమియాలో మబ్బు పట్టినట్లుగా ఉంది. అయినా, వెచ్చగానే ఉంది అంటూ వంతెనపై జరిగిన పేలుడు గురించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ పార్లమెంట్ సభ్యుడు డేవిడ్ అరఖామియా కూడా జరిగిన ఘటనపై వ్యాఖ్యానించారు. రష్యాఅక్రమ నిర్మాణం ఆగ్నికి ఆహుతై కూలిపోయిందన్నారు. ఏదైనా పేలుడు పదార్థాన్ని పేల్చి వేసిన తర్వాతైనా అది పేలడం భయమన్నారు. కాగా, ఈ ఘటనపై స్పందించిన క్రిమియా గవర్నర్ అక్సోయినోవ్ మాత్రం తమ పరిస్థితి మరీ అంత ఇబ్బందికరంగా ఏమీ లేదన్నారు. తమ ద్వీపకల్పంలో కొన్ని నెలలకు సరిపడా ఇంధనం, ఆహారం నిల్వలు ఉన్నాయని ఆయన తెలిపారు.

# ప్రపంచదేశాల్లో 62.65 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 65.60 లక్షలకు చేరుకున్న మరణాలు



జెనీవా, అక్టోబరు 9: ప్రపంచదేశాల్లోకరోనా కొత్తకేసులు తగ్గుతున్నాయి. ఐదులక్షలవరకూ నమోదయిన కొత్తకేసులు గత 24 గంటల్లో కేవలం 1,16,810 మాత్రమే నమోదయ్యాయి. అయితే కేసులుమరణాలు మాత్రం పెరుగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఆదివారం నాటికి 62.65 కోట్లమందికికరోనాసోకి వారిలో 65.60 లక్షలమంది చనిపోయారు. మరో 38,687 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 60.61 కోట్లవరకూ ఉన్నాయి. వీరుకాకుండా 1.61 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.95 కోట్లమందికికరోనాసోకి 19.25 లక్షలమంది చనిపోయారు. మరో 9983 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.23కోట్లకుపైగా నమోదుకాగా మరో 52.31 లక్షలమందివరకూ ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.68 కోట్లమందికి కరోనా సోకి 15.43 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 11.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 33.48 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.09 కోట్లమందికిపైగా బాధితులు నమోదుకాగా వారిలో 14.82 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 18.50 కోట్లవరకూ ఉన్నాయి. మరో 43.63 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాలపరంగా చూస్తే మొత్తం 6.42 కోట్ల మందికి వైరస్‌సోకి వారిలో 13.31 లక్షలమంది చనిపోయారు. మరో 10,201 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 6.25 కోట్లకుపైగా నమోదు కాగామరో 3.79,826 మంది పరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,57,672 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లవరకూ ఉండగా మరో 4.01 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.24 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 21,154 మందిచనిపోయారు. రికవరీలు 1.23 కోట్లవరకూ ఉన్నాయి. మరో 1,28,221 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతూ ఆసుపత్రుల్లో చేరారు.

# నటి సోనాలీ హత్య వెనుక రూ.10 కోట్ల డీల్

## మాజీ ఎమ్మెల్యే కుల్‌దీప్ బిష్ణోయ్‌పై అనుమానాలు

## రెండు రహస్య లేఖలు తమకు అందాయన్న కుటుంబసభ్యులు

## ఆరోపణలున్న వ్యక్తి కుమారుడికి బిజెపి టికెట్



హిసార్: బిజెపి నేత, నటి సోనాలీఫోగాట్ (42) హత్య వెనుక రూ.10 కోట్ల డీల్ ఉన్నదని ఆమె కుటుంబసభ్యులు తాజాగా ఆరోపించారు. అందుకు సంబంధించిన రెండు రహస్య లేఖలు తమకు అందాయని ఆమె కుటుంబసభ్యుల్లో ఒకరైన అమన్‌పూనియా తెలిపారు. ఓ లేఖలో ఆమె హత్యకోసం కుదిరిన రూ.10 కోట్ల డీల్ గురించి ఉన్నదని, మరో లేఖలో హత్యతో సంబంధమున్న రాజకీయ నేతల పేర్లున్నాయని ఆయన తెలిపారు. ఈ లేఖల్లో కీలక సమాచారమున్నందున దర్యాప్తు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆగస్టులో గోవా పర్యటనకు వెళ్లిన సోనాలీ అనుమానాస్పదస్థితిలో మరణించారు. ఆమె గుండెపోటుతో మరణించినట్లు మొదట భావించారు. శవపరీక్ష నివేదికలో ఆమె శరీరంపై పలుచోట్ల గాయాలున్నట్లు తేలింది. దాంతో, పోలీసులు దర్యాప్తు జరిపారు. సోనాలీ సహాయకులుగా ఉన్న సుధీర్ సంగ్వాన్, సుఖ్వీందర్‌తోపాటు పలువురిని అరెస్ట్ చేశారు. ఆమె మరణంపై కుటుంబసభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ వచ్చారు. సోనాలీ మరణంపై సెప్టెంబర్‌లో హిసార్‌లో నిర్వహించిన ఖాప్ మహాపంచాయత్‌లో ఆమె సోదరుడు రింకూఢాకా మాట్లాడుతూ తన సోదరిని బిజెపి నేత కుల్‌దీప్ బిష్ణోయ్ హత్య చేయించారని ఆరోపించారు. దాంతో, బిజెపిలోని అంతర్గత కుమ్ములాటల గురించి చర్చ జరిగింది. కుల్‌దీప్ బిష్ణోయ్ 2019 హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఆదంపూర్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఎన్నికయ్యారు. ఆ తర్వాత పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలతో బిష్ణోయ్‌ని కాంగ్రెస్ పార్టీ బహిష్కరించింది. దాంతో, ఆయన ఆగస్టులో తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బిజెపిలో చేరారు. ఆ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన సోనాలీ రెండోస్థానంలో నిలిచారు. ఉప ఎన్నికల్లో అదే స్థానం నుంచి సోనాలీ సోదరి రుకేశ్ పోటీ చేస్తారని అమన్‌పూనియా తెలిపారు. తమకు ఆమ్ ఆద్మీ పార్టీతో సంబంధాలు లేవని, తాము బిజెపిలోనే ఉన్నామని ఆయన తెలిపారు. కాగా, ఇప్పటికే ఈ స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా కుల్‌దీప్ కుమారుడు భవ్య బిష్ణోయ్‌ని ఆ పార్టీ ప్రకటించింది. ఆప్ కూడా తమ అభ్యర్థిని ప్రకటించింది. దాంతో, సోనాలీ సోదరి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగుతారా? లేదా కాంగ్రెస్ అభ్యర్థిగానా..? అన్నది తేలాల్సి ఉంది. కాంగ్రెస్ ఇంకా తమ అభ్యర్థిని ప్రకటించలేదన్నది గమనార్హం.

# సామూహిక మతమార్పిడిలో పాల్గొన్న ఆప్ మంత్రి రాజేంద్రపాల్ గౌతమ్ రాజీనామా

న్యూఢిల్లీ,అక్టోబరు 9: ఢిల్లీ సాంఘిక సంక్షేమశాఖ మంత్రి రాజేంద్రపాల్ గౌతమ్ ఆదివారం రాజీనామా చేసారు. ఢిల్లీలో గత శుక్రవారం జరిగిన సామూహిక బౌద్ధమతస్వీకరణ కార్యక్రమంలో పాల్గొనడంపై బిజెపినుంచి వెల్లువెత్తిన నిరసనల నేపథ్యంలో ముందుగానే మేల్కొని ఆయన రాజీనామా చేసారు. బిఆర్ అంబేద్కర్ వ్యవస్థాపకులు కాన్షీరామ్ వర్ధంతిరోజు, మహర్షి వాల్మీకి జయంతి ఇక్యేపందించిన రోజుల్లో తాను రాజీనామా చేసానని, ఇకపై తాను మళ్లీ కొత్త జన్మఎత్తి నట్లు ఉందని, ఎలాంటి ఆంక్షలు లేకుండా అట్టడుగు వర్గాలపై జరుగుతున్న దాడులు, అరాచకాలను అడ్డుకునేందుకు తనకు పూర్తిస్వేచ్ఛ లభించినట్లుందని అన్నారు. గౌతమ్ ఒక ప్రకటన విడుదలచేస్తూ బిజెపి తనపై విషం చిమ్ముతోందని, తానెవ్వరినీ బాధించలేదని, తన వైఖరివల్ల ఎవ్వరికీ ఇబ్బందులు కలగలేదని తను పూర్తిగా ఆధ్యాత్మిక వాదినని అందరు దేవుళ్లను, దేవతలను గౌరవిస్తానని, ఎట్టిపరిస్థితుల్లోను హిందూ దేవుళ్లను ఎప్పుడూ కించపరచలేదని, ఇప్పటివరకూ కించపరచలేదని ఆయన అన్నారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి, ధరలపెరుగుదల, సామాజిక సమానత్వం వంటివాటినే తన ప్రసంగంలో ప్రస్తావించానని, బిజెపి నాయకులు మాత్రం పూర్తుకు ప్రచారంచేస్తున్నారని ఆరోపించారు. అయితే ఆనాటి కార్యక్రమంలో గౌతమ్ తాను బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులంటే నమ్మకం లేదని, తానెప్పుడూ వారిని ఆరాధించబోనని కూడా చెప్పారు. ఈ కార్యక్రమం సాకుతో బిజెపి కేజ్రీవాల్‌పై విమర్శల దాడిని పెంచింది. గౌతమ్‌కు వ్యతిరేకంగాను కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగాను పోస్టర్లను వెలయడంతో ఆతర్వాత వాటిని వడోదర ర్యాలీకి ముందు తొలగించారు. అయితే బిజెపి విమర్శలకు ప్రతిగా కేజ్రీవాల్ స్పందించలేదు. జైశ్రీరామ్ అంటూ నినాదాలుచేసి తాను హనుమంతుని భక్తుడినని, వారంతా కంసుని వారసులని పేర్కొన్నారు. తాను జన్మాష్టమిరోజున పుట్టిన వ్యక్తినని, దేవుడు తనను ప్రత్యేకంకోసం పంపించాడని, కంసుని వారసులందరినీ, అవినీతిపరులైన ఇలాంటి ఇలాంటి నేతలను అంతచేయాలని చెప్పాడని కేజ్రీవాల్ అన్నారు.




# న్యూజిలాండ్‌లోని భారత విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి

## దేశ ప్రధాని జెసిండాకు విదేశాంగమంత్రి జైశంకర్ విజ్ఞప్తి

వెల్లింగ్టన్, అక్టోబరు 9: కొవిడ్ సమయంలో న్యూజిలాండ్‌లో నివసిస్తున్న భారతీయ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని భారత విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్ కోరారు. న్యూజిలాండ్‌లో తన మొట్ట మొదటిపర్యటనను కొనసాగించిన విదేశాంగ మంత్రి భారతీయ సంతతితో తాను ముఖాముఖి నిర్వహించినపుడు తమ సమస్యలను, కష్టాలను ఏకరువుపెట్టారని, న్యూజిలాండ్ ప్రధానమంత్రి జెండా ఆర్డర్న్, విదేశాంగమంత్రి ననయ్యా మహూతాలు సానుభూతితో పరిశీలించాలని అభ్యర్థించారు. న్యూజిలాండ్‌లో భారత హైకమిషన్ ఛాన్సరీని ఆయన వెల్లింగ్టన్‌లోప్రారంభించారు. కొవిడ్ కాలంలో భారతీయ విద్యార్థులు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నట్లు తెలిపారన్నారు. న్యూజిలాండ్‌లో ఉన్నత విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల్లో భారతీయులే అత్యధికంగా ఉన్నారన్నారు. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, ఆతిథ్యరంగం, సైన్స్, ఇంజనీరింగ్, అగ్రికల్చర్ విభాగాల్లో ఎంతోమంది విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. న్యూజిలాండ్ విదేశాంగమంత్రితో వీసాల సమస్యను కూడా ప్రస్తావించారు. భారతీయ విద్యార్థులకు వీసా సమస్యలను సత్వరమే పరిశీలించాలని కోరారు. భారత్‌కు వచ్చే విద్యార్థులకు వీసాల జారీలో జరుగుతున్న జాప్యం నివారించాలని ఆయన సూచించారు. అలాగే భారత్ న్యూజిలాండ్‌లకు నేరుగా విమానసర్వీసులపైనా చర్చలుజరిపారు. ఇదే విషయమై భారత్ తగు చర్యలుచేపడుతుందని విదేశాంగమంత్రి హామీ ఇచ్చారు. న్యూజిలాండ్ లోసుమారు 2.50 లక్షలమందివరకూ భారతీయ సంతతికిచెందిన విద్యార్థులు, ఎన్‌ఆర్‌ఐలు ఉన్నారని, వీరిలో అత్యధికులు న్యూజిలాండ్‌ను తమ స్వదేశంగా మార్చుకున్నారన్నారు. జైశంకర్ తన పర్యటనలో వెల్లింగ్టన్‌లోని టెపాపా మ్యూజియంను కూడా సందర్శించారు. గల్లిపోలి ప్రచారం గుర్తుగా ఏర్పాటుచేసిన ఈమ్యూజియంలోని చిత్రాలు ఆనాటి పరిస్థితులను తెలియజేస్తాయని జైశంకర్ పేర్కొన్నారు. న్యూజిలాండ్‌పర్యటన తర్వాత జైశంకర్ ఆస్ట్రేలియాలోని కాన్‌బెర్రా, సిడ్నీ నగరాల్లో కూడా పర్యటిస్తారు.

# బీహార్ సిఎం నితీశ్‌పై ప్రశాంత్‌కిశోర్ తీవ్ర వ్యాఖ్యలు

## వృద్ధాప్యం వల్ల మతితప్పి మాట్లాడుతున్నారన్న ఎన్నికల వ్యూహకర్త



పాట్నా: బీహార్ ముఖ్యమంత్రి, జెడియు అధినేత నితీశ్‌కుమార్‌పై ఎన్నికలవ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నితీశ్ కుమార్‌లో వృద్ధాప్య లక్షణాలు కనిపిస్తున్నాయని ప్రశాంత్‌కిషోర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తాను ఒకటి చెప్పాలనుకొని, మరొకటి చెబుతున్నారని నితీశ్ గురించి ప్రశాంత్‌కిశోర్ విశ్లేషించారు. ఇటీవల నితీశ్ తనపై చేసిన విమర్శల పరస్పర విరుద్ధంగా ఉన్నాయని గుర్తు చేశారు. జెడియును కాంగ్రెస్‌లో విలీనం చేయాలని గతంలో ప్రశాంత్‌కిషోర్ తనకు సూచించారని నితీశ్ ఇటీవల వెల్లడించారు. మరోవైపు ప్రశాంత్‌కిషోర్ బిజెపి ఎజెండా కోసం పని చేస్తున్నారని నితీశ్ విమర్శించారు. దాంతో, తనపై నితీశ్ చేసిన వ్యాఖ్యల్లో ప్రశాంత్‌కిషోర్ తప్పు పట్టారు. తాను బిజెపి కోసం పని చేసే వాడినైతే జెడియును కాంగ్రెస్‌లో కలపాలని ఎందుకు సూచిస్తానని ప్రశాంత్‌కిషోర్ ప్రశ్నించారు. నితీశ్‌కు మతి భ్రమించే ఇలా పరస్పర విరుద్ధ వ్యాఖ్యలు చేస్తున్నారని ప్రశాంత్‌కిషోర్ దుయ్యబట్టారు. రాజకీయంగా ఒంటరివాడైన పుతున్నానన్న బాధలో నితీశ్ ఇలా మతితప్పి మాట్లాడుతున్నారని ప్రశాంత్‌కిషోర్ అన్నారు. ఓవైపు వృద్ధాప్యం, మరోవైపు ఒంటరిత నం నితీశ్‌ను బాధిస్తున్నాయని ప్రశాంత్‌కిషోర్ కామెంట్ చేశారు. ప్రశాంత్‌కిశోర్ అక్టోబర్ 2న జనసురాజ్ పాదయాత్ర చేపట్టారు. బీహార్‌లో 3500 కిలోమీటర్లమేర ఈ పాదయాత్ర జరగనున్నట్లు తెలిపారు. తనను నితీశ్ గతంలో జెడియు నాయకత్వం చేపట్టాలని కోరారని ప్రశాంత్‌కిశోర్ చెబుతున్నారు. అయితే, అదంతా ఉత్తమాటేనని నితీశ్ వివరణ ఇచ్చారు. ప్రశాంత్‌కిశోర్ 2018లో జెడియులో చేరారు. ఆ సమయంలో ప్రశాంత్ కిషోర్‌కు జెడియు ఉపాధ్యక్ష పదవికట్టబెట్టారు. ఆ తర్వాత పౌరసత్వసవరణ చట్టానికి జెడియు మద్దతు ఇవ్వడాన్ని ప్రశాంత్ తప్పుబట్టారు. దాంతో ప్రశాంత్‌కిశోర్‌ను జెడియు నుంచి బయ టకు పంపారు. అప్పటినుంచి వీరిద్దరి మధ్య విభేదాలు రాజుకొని ఇప్పుడు తారాస్థాయికి చేరుకున్నాయి.



# ఉపఎన్నిక కోసం థాకరే వర్గం మూడు గుర్తులు ఎంపిక

ముంబయి, అక్టోబరు 9: శివసేన గుర్తును వివాదం తేలేంతవరకూ ఎవ్వరూ వినియోగించవద్దని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించడంతో థాకరే నేతృత్వంలోని శివసేన అంధేరి తూర్పు నియోజకవర్గానికి జరుగుతున్న ఉప ఎన్నికలకోసం ఎన్నికల గుర్తులు మూడింటిని ఎంపికచేసుకుంది. ఉదయించే సూర్యుడు, త్రిశూల్, ప్రజ్వలిస్తున్న జ్యోతి గుర్తులను కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదించింది. ఇప్పటివరకూ ఉన్న విల్లు, బాణం గుర్తుపై ఎప్పటికీ తమకే కేటాయించాలన్న బలమైన పట్టుదల తమకు ఉందని భారతీయ జనతాపార్టీ ఒత్తిడికి లోనయి కేంద్ర ఎన్నికల సంఘం పనిచేస్తోందని, విల్లుబాణం గుర్తు ఎప్పటికీ మాదేనని శివసేన ప్రతినిధి ఎంపి అరవింద్ సావంత్ తెలిపారు. నవంబరు3వ తేదీ జరిగే అంధేరి తూర్పునియోజకవర్గ ఉప ఎన్నికలో మాజీ ముఖ్యమంత్రి థాకరే ప్రస్తుత మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే నాయకత్వంలోని శివసేన వర్గాలు పోటీపడ్డారు. ఎన్నికల గుర్తు విల్లుబాణం చిహ్నం ఉపయోగించకూడదని ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీచేసిన సంగతి తెలిసిందే. అంధేరి ఉప ఎన్నిక సమీపిస్తున్నందున గుర్తును తమకు కేటాయించాలని షిండే వర్గంచేసిన అభ్యర్థనపై ఎన్నికలసంఘం ముందురోజే తాత్కాలిక స్తంభన ఉత్తర్వులు జారీచేసింది.

# వాల్మీకులారా.. సిఎం కెసిఆర్‌ను నిలదీయండి

- అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీ నెరవేర్చాల్సిందే
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్



**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** వాల్మీకులారా అసెంబ్లీ సాక్షిగా వాల్మీకులకు ఎస్టీ జాబితాలో చేరుస్తానని మాట తప్పిన సిఎం కెసిఆర్‌ను నిలదీయాలంటూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. వాల్మీకీ మహర్షి జయంతిని పురస్కరించుకుని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి బండి సంజయ్‌తోపాటు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర ఇన్‌ఛార్జిలు తరుణ్ చుగ్, సునీల్ బన్సాల్, సహ ఇన్‌ఛార్జి అరవింద్ మీనన్, జాతీయ కార్యవర్గ సభ్యులు జితేందర్‌రెడ్డి, గరికపాటి మోహన్‌రావు, మాజీ మంత్రి చంద్రశేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొప్పు భాష, సీని యర్ నేతలు చింతా సాంబమూర్తి, ఎం.ధర్మారావు, అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్‌తో పాటు పలువురు నేతలు ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి భారతీయుడు ఆదర్శరాముడు, అందాల రాముడు, అయోధ్య రాముడిగా కొలుస్తు న్నామంటూ వాల్మీకి మహర్షి గొప్పతనం అన్నారు. అసెంబ్లీ సాక్షిగా వాల్మీకి సామా జిక వర్గానికి ఎస్టీ జాబితో చేరుస్తామని కెసిఆర్ హామి ఇచ్చి అమలు చేయకుండా మోసం చేస్తున్నారన్నారు. వాల్మీకి సమాజం తినడానికి తిండి లేకుండా ఉన్నారని, వారిని సిఎం కెసిఆర్ ఆదుకోవాలన్నారు. ఎస్టీలకు ఇబ్బంది కలుగకుండా అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు. సిఎం కెసిఆర్‌పై తిరుగుబాటు చేయాలని, మీ డిమాండ్‌ల సాధన కోసం టిఆర్‌ఎస్ నేతలను నిలదీయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి శక్తివంతమైన భారత్‌గా తీర్చిదిద్దుతున్నారన్నారు. సాంస్కృతికంగా శక్తివంతం చేసేందుకు అయోధ్యలో దివ్యమైన భవ్యమైన రామ మందిరం నిర్మించారన్నారు. అందులో భాగంగా ఈనెల 11 ద్వాదశ జ్యోతిర్లింగాలు ఒక్కటైన ఉజ్జయినీ మహాకాల్ కారిడార్‌ను జాతికి అంకితం చేస్తున్నారన్నారు. ఆ రోజు దేశ వ్యాప్తంగా ప్రజలకు ఆ కార్యక్రమం వీక్షించేలా చేయాలనే ఉద్దేశ్యంతో ఆ రోజు సాయంత్రం 5గంటలకు ప్రసిద్దిగాంచిన పుణ్యక్షేత్రాలలో ప్రాజెక్టును ఏర్పాటు చేసి మహాకాల్ కారిడార్‌ను జాతికి అంకితం చేసే సన్నివేశాలను అందించాలని బిజెపి నిర్ణయించిందన్నారు. ఈకార్యక్రమం ఇంచార్జ్‌గా ఎన్‌వివిఎస్ ప్రభాకర్‌కు అప్పగించామన్నారు. హిందూ సమాజం అంతా సాయంత్రం 5గంటలకు వీక్షించాలని కోరుతున్నామన్నారు.

## విడియో మార్ఫింగ్‌తో మునుగోడు ప్రజలను ఏమార్చలేరు

### బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** రాజకీయ నైతికతకు కట్టుబడి రాజీనామా చేసి బిజెపిలో చేరిన రాజగోపాల్‌రెడ్డిని బదనాం చేసే ప్రయత్నం చేస్తున్నారని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ మండి పడ్డారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మునుగోడులో టిఆర్‌ఎస్ ఓటమని ఖాయమని తెలిసాక కెసిఆర్ జిత్తుల మారివేశాలు వేస్తున్నారన్నారు. వీడియో మార్ఫింగ్‌తో మునుగోడు ప్రజలను ఏమార్చలేరన్నారు. రాజగోపాల్‌రెడ్డి అనని మాటలను అన్నట్లుగా వీడియోలను మార్ఫింగ్ చేసి ఆయన మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఆ మార్ఫింగ్ వీడియోలతో ఎన్నికల సంఘాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బిజెపిలోకి రాక ముందు నుంచి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రధాని నరేంద్రమోడి పథకాలను సమర్థించారన్నారు. బిజెపిలో చేరడానికి కాంట్రాక్టులకు, కాంట్రాక్టు పనులకు సంబంధం లేదని ఎప్పుడో చెప్పారన్నారు. టిఆర్‌ఎస్ నుంచి వందల కోట్ల రూపాయలను మునుగోడులతో ఖర్చు పెట్టబోతుందన్నారు. దాని నుంచి ఎన్నికల కమిషన్ దృష్టిని మరల్చేందుకు కుట్రలో భాగంగా రాజగోపాల్‌రెడ్డి మీద తప్పుడు ఫిర్యాదు చేస్తున్నారన్నారు. టిఆర్‌ఎస్ చేస్తున్న ఈ ప్రయత్నాలను చూస్తుంటే వారిలోని ఓటమి భయం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. టిఆర్‌ఎస్ నేతలు ఎన్ని కుట్రలు చేసినా మునుగోడులో బిజెపి గెలువడం ఖాయం అన్నారు.

## ఇడబ్ల్యుఎస్ అభ్యర్థులకు కటాఫ్ మార్కుల్లో మినహాయింపు ఇవ్వండి

### సిఎంకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు ఇటీవల విడుదల చేసి సప్లిమెంటరీ నోటిఫికేషన్‌లో ప్రిలిమ్స్ మార్కుల్లో ఎస్సీ, ఎస్టీ, బిసిలకు మినహాయింపు ఇచ్చి, ఈడబ్ల్యుఎస్ అభ్యర్థులకు మినహాయింపు ఇవ్వాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ సిఎం కెసిఆర్‌ను కోరారు. ఈమేరకు సిఎం కెసిఆర్‌కు బండి సంజయ్ బహిరంగ లేఖ రాసారు. ఈ నోటిఫికేషన్‌లో ఎస్సీ, ఎస్టీలకు 20శాతం, బిసిలకు 25శాతం, జనరల్ అభ్యర్థులకు 30శాతం కటాఫ్ మార్కులుగా నిర్ణయించారు. దీంతో 40శాతం మార్కులు వచ్చిన ఎస్సీ, ఎస్టీలు, 50శాతం మార్కులు వచ్చిన బిసిలు, 60 శాతం మార్కులు వచ్చిన జనరల్ అభ్యర్థులకు మెయిన్ పరీక్ష రాయగలరాన్నరు. ఈడబ్ల్యుఎస్ అభ్యర్థులు కటాఫ్ మార్కుల్లో ఎలాంటి మినహాయింలివ్వకపోవడం వల్ల కూడ జనరల్ అభ్యర్థుల మాదిరిగా ప్రిలిమ్స్‌లో 60, అంతకంటే ఎక్కువ మార్కులు వచ్చిన వారే మెయిన్ పరీక్షకు అర్హులు కాగలరు అన్నారు. రిజర్వేషన్ లేని ఆర్థికంగా వెనుబడిన వర్గాలకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పిస్తూ ప్రధానమంత్రి నరేద్రమోడి ప్రభుత్వ ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్‌లను ప్రవేశపెట్టి అగ్రవర్ణాల పేదలకు న్యాయం చేసిందన్నారు. అయితే పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డులో ఈడబ్ల్యుఎస్ అభ్యర్థులకు కటాఫ్ మార్కుల్లో మినహాయింపునివ్వకపోవడం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ స్ఫూర్తికి విరుద్ధం అన్నారు. ఈ నేపథ్యంలో పోలీసు రిక్రూట్‌మెంటగ్ బోర్డు విడుదల చేసిన సప్లిమెంటరీ నోటిఫికేషన్ సవరిస్తూ ఇడబ్ల్యుఎస్ అభ్యర్థులు మెయిన్ పరీక్ష రాసేందుకు ప్రిలిమ్స్‌లో 25శాతం అంటే 50 మార్కులను కటాఫ్‌గా నిర్ణయించేలా తగు చర్యలు చర్యలు తీసుకోవాలని లేఖలో కోరారు.

## చెప్పకోవడానికి ఏంలేకే నల్లపిల్లులని అంటున్నాడు

### బండి సంజయ్ వ్యాఖ్యలపై మంత్రి కెటిఆర్ కౌంటర్




**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** తాంత్రికుడి సలహాతో సిఎం కెసిఆర్ ఫాం హౌజ్‌లో నల్లపిల్లులతో క్షుద్ర పూజలు చేస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి కెటిఆర్ కౌంటర్ ఇచ్చారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. కొంత మంది తాము చెప్పుకోవడానికి ఏం లేక నల్లపిల్లలు, తాంత్రికులు అంటూ ఏవేవో మాట్లాడుతున్నారంటూ విమర్శించారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందో చెప్పుకోవడానికి ఏం లేదు కాబట్టే ఇలాంటి చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం రాష్ట్రానికి చేసింది జిరో అంటూ కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పిచ్చోడి చేతిలో రాయి లవంగం అంటూ విమర్శించారు. తప్పుడు ఆరోపణలు మానుకోవాలని సూచించారు.

## పోలీసు పహారాలో సాగిన మిలాదున్ నబీ వేడుకలు

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ముస్లింలు జరుపుకునే మిలాదున్ నబీ వేడుకలు ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా భారీ పోలీసు పహారా మధ్య ప్రశాంతంగా ముగిసింది. జంట నగరాలు, శివార్లలో మిలాదున్ నబీ సందర్భంగా ముస్లిం యువకులు, చిన్నారులు అనేకచోట్ల ర్యాలీలు చేబట్టారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పాతబస్తీలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల సందర్భంగా పాతబస్తీలో అనేకచోట్ల జెండాలు, తోరణాలు కట్టారు. పాతబస్తీలో వేల సంఖ్యలో ముస్లింలు ర్యాలీ నిర్వహించారు. కాగా మిలాదున్ నబీ పురస్కరించుకుని ఆయా ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ర్యాలీలు సాగిన మార్గాలలో అవసరాన్నిబట్టి వాహనాలను దారి మళ్లించారు. మరోవైపు ఈ వేడుకల్లో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా వుండేందుకు బందోబస్తు ఏర్పాటు చేయగా దీనిపై ఉన్నతాధికారులు స్వయంగా సమీక్షించారు.

## మద్యానికి బానిసైన తండ్రిని హత్య చేసిన కిరాతకుడు



గణపతి (ఫైల్)

**హైదరాబాద్ (ఉప్పల్), అక్టోబరు 9, ప్రభాతవార్త** : మద్యానికి బానిసగా మారిన తండ్రి వేధింపులు భరించలేక కుమారుడు రోకలి బండతో కొట్టి హత్య చేసిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లా, కంభంకు చెందిన లకు గణపతి (50) ప్రైవేటు కారు డ్రైవర్‌గా పని చేసేవాడు. బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి ఉప్పల్ అజ్మత్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. అతనికి భార్య బాల కృష్ణమ్మతో పాటు, పెద్ద కుమారుడు నిషాంత్, చిన్న కుమారుడు అభిషేక్, మరో కుమార్తె ఉన్నారు. నిశాంత్‌తోపాటు, కుమార్తె సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా పనిచేస్తుండగా, అభిషేక్ ఫొటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. అయితే కొద్ది రోజులుగా తండ్రి గణపతి మద్యం తాగొచ్చి ఇంట్లో కుటుంబసభ్యులతో గొడవ పడుతూ వేధింపులకు పాల్పడుతున్నాడు. ఇదే క్రమంలో కొద్దిరోజుల క్రితంలకు గణపతి వేధింపులు భరించలేక ఆయన భార్య బాలకృష్ణమ్మ పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేసింది. ఆమె ఆసుపత్రిలోనే చికిత్స పొందుతుండగా తిరిగి ఆదివారంరాత్రి 12 గంటలకు మద్యం తాగొచ్చి ఇంట్లో చిన్న కుమారుడు అభిషేక్ వద్ద గొడవ పడ్డాడు. దీంతో అభిషేక్ ఇంట్లో ఉన్న రోకలిబండతో తలపై మోది హత్య చేశాడు. కేకలు వినిపించడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. హత్య జరిగిన సమయంలో పెద్ద కుమారుడు, కుమార్తె తల్లి వద్ద ఆసుపత్రిలో ఉన్నారని, చిన్న కుమారుడు హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. 12 ఏళ్ల క్రితం నగరానికి వచ్చి అజ్మత్‌నగర్‌లో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. చిన్న కుమారుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టు మార్టంకు తరలించి ఉప్పల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మునుగోడు ఉపఎన్నిక వేళ

# హైదరాబాద్‌లో హవాలారాయుళ్ల అరెస్టు

### రెండున్నర కోట్ల రూపాయల జప్తు

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా వేడి పుట్టిస్తున్న మునుగోడు ఉపఎన్నికల వేళ హైదరాబాద్‌లో ముగ్గురు హవాలారాయుళ్లు పట్టుబడ్డా రు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి రెండు కోట్ల 50 లక్షల రూపాయల నగదును జప్తు చేశారు. శనివారం అర్ధరాత్రి సమయంలో జూబ్లీహిల్స్ ప్రాంతంలో నలుగురు వ్యక్తులు ఒక కారు, మరో మోటార్ సైకిల్‌పై భారీగా నగదుతో వెళుతున్నట్లు పక్కా సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు వారిని వెంబడించారు. అయితే పో లీసులు తమను వెంబడిస్తున్న విషయాన్ని గ్రహించిన హవాలారాయుళ్లలో ఒకతను కారులో పారిపోగా మోటార్‌సైకిల్‌పై వెళుతున్న ముగ్గురు వ్యక్తులు దొరికిపోయారు. వీరి వద్ద రెండు కోట్ల 50 లక్షల రూపాయలు వుండగా వాటిని స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు మోటార్ సైకిల్‌ను కూడా జప్తు చేశారు. ఈ నగదు గురించి పట్టు బడ్డ వ్యక్తులు సరైన సమాధానం ఇవ్వలేక పోయారు. ఇదే సమయంలో నగదుకు సంబంధించిన రసీదులు, ఇతర వివరాలు చెప్పలేక పోయారు. పట్టుబడ్డ వ్యక్తుల్లో బచ్చురాం (45) హైదరా బాద్‌లోని కూకటపల్లి వాసి కాగా అశోక్ సింగ్ (30), ఈశ్వర్‌లాల్ (56) గుజరాత్‌కు చెందిన వారు. వీరు ఈ నగదును బేగంబజార్‌లోని గుజరా త్‌కు చెందిన లలిత్ అనే వ్యక్తికి ఇచ్చేందుకు వెళుతుండగా పట్టుబడ్డారు. కాగా ఈ కేసులో కీలకంగా వున్న లలిత్ కూడా పోలీసులకు దొరకకుండా పారిపోయాడు. లలిత్‌తో పాటు కారుతో సహా పారిపోయిన మరో వ్యక్తి కోసం గాలిస్తున్నారు. పట్టుబడ్డ నగదును ఆదాయపు పన్ను శాఖ అధికారులకు అప్పగించారు. శుక్రవారం రాత్రి పాత బస్తీలో కొందరు వ్యక్తుల నుంచి టాస్క్‌ఫోర్స్ పోలీసులు 79 లక్షల రూపాయల నగదును జప్తు చేసిన ఘటన మరు వక ముందే శనివారం రాత్రి జూబ్లీహిల్స్‌లో ఏకంగా రెండున్నర కోట్ల రూపాయలు పట్టుబడడం గమనార్హం. మునుగోడు ఉప ఎన్నికల వేళ పలుచోట్ల భారీగా నగదు పట్టుబడుతుండడంతో శనివారంరాత్రి జూబ్లీహిల్స్‌లో పట్టుబడ్డ డబ్బులు మునుగోడు ఎన్నికల్లో పాల్గొంటున్న అభ్యర్థుల తరపున ఖర్చు చేసేందుకు తరలిస్తున్నారా..? అనే కోణంలోనూ పోలీసులు విచారిస్తున్నారు.

## ఎంఐఎం ఆధ్వర్యంలో దారుసలాంలో బహిరంగ సభ

**హైదరాబాద్ (చార్మినార్), అక్టోబరు 9, ప్రభాతవార్త** : మిలాద్-ఉన్-నబీ సందర్భంగా శనివారం రాత్రి ఎంఐఎం ఆధ్వర్యంలో దారుసలాంలోని ఎంఐఎం పార్టీ ప్రధాన కార్యాలయంలో బహిరంగ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ మాటాడుతూ మైనార్టీలు తమ హక్కుల కోసం సంఘటితంగా పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఎంఐఎం శాసన సభ్యులు సయ్యద్ అహ్మద్ పాషాఖాద్రి, ముంతాజ్ అహ్మద్ ఖాన్, జాఫర్ హుస్సేన్, ఎమ్మెల్సీ అమీనుల్ హసన్ జాఫ్రీ, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ తనయుడు సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసీ, ముస్లిం మత ప్రముఖులు డాక్టర్ సయ్యద్ షాబుద్దీన్, ముఫ్తీ నిజామియా, నిజాముద్దీన్‌తో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వాటర్ చెక్ డ్యాంలో పడి ఇద్దరు గల్లంతు



చెక్ డ్యాంలో గల్లంతయిన సుర్ఫియాస్, వసి (ఫైల్)

**హైదరాబాద్ (అబ్దుల్లాపూర్‌మెట్), అక్టోబరు 9, ప్రభాతవార్త** : అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం బార్కాస్ షాహిన్‌నగర్‌కు చెందిన నలుగురు యువకులు ఆదివారం సాయం త్రం పెద్ద అంబర్‌పేట ఔటర్ రింగు రోడ్డు వద్ద ఉన్న చెక్ డ్యాంవద్దకు వచ్చారు. తరచుగా చెక్‌డ్యాం వద్ద ప్రమాదాలు జరుగుతుండడంతో పోలీసులు చెక్‌డ్యాం వైపు దారిని ఆపివేసి పోలీసులు గస్తీ నిర్వహిస్తున్నారు. కాగా నలుగురు యువకులు చెక్ డ్యాం అవతలివైపు నుండి ఉన్న మరో దారిగుండా వచ్చి నీటి వద్ద ఆడుతున్న సమయంలో ఇద్దరు యువకులు సుర్ఫియాన్ (16), వసీ (17) నీటిలో మునిగిపోయారు. మరో ఇద్దరు ఒడ్డున నిలుచున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని చెక్ డ్యాంలో ఇద్దరు యువకులు గల్లంతయినట్లు తెలుసుకుని గజ ఈతగాళ్లను దింపి రెస్క్యూ నిర్వహించనప్పటికీ ఆచూకి లభ్యం కాలేదు. దీంతో చీకటి పడడంతో పోలీసులు రెస్క్యూను ఆపివేసారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభిస్తున్నారు.

## నిరుపేద విద్యార్థులకు ఉచిత నీట్ కోచింగ్

### శిక్షణ ఇవ్వనున్న పొలాస విశ్వనాథం ఎడ్యుకేషనల్ ఫౌండేషన్

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థులకు నీట్ లాంగ్‌టర్మ్ కోచింగ్‌ను ఉచితంగా ఇవ్వనున్నారు. వైద్య విద్యను అభ్యసించాలనుకునే పేద విద్యార్థులకు ఉచితంగా నీట్ లాంగ్‌టర్మ్ కోచింగ్‌ను ఇవ్వనున్నట్టు పొలాస విశ్వనాథం ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన వివరాలను పొలాస విశ్వనాథం ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ డెరక్టర్ పొలాస మూర్తి ఆదివారం మీడియాకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ డైరక్టర్లు పొలాస రమ, పరమేశ్వర్, వీణ, సభ్యులు రేఖ, అడ్వాన్స్‌డ్ బ్లాక్ బోర్డు డైరక్టర్ పి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, మైనారిటీ విద్యార్థులు ఉన్నత విదయను అభ్యసించేందుకు ఆర్థిక సాయం చేస్తామని తెలిపారు. ఈ ఏడాది నీట్ యూజీ-2023కి సన్నద్ధమవుతున్న వారిలో ప్రతిభావంతులైన పేద విద్యార్థుల్లో 25 మందికి అడ్వాన్స్‌డ్ బ్లాక్ బోర్డు (ఏబీబీ) అకాడమీలో ఉచితంగా లాంగ్‌టర్మ్ కోచింగ్ ఇస్తామన్నారు. ఈ అకాడమీలో గత ఏడాది కోచింగ్ తీసుకున్న విద్యార్థుల్లో 50 మంది మెడికల్ సీట్లు సాధించినట్టు తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ నెల 25 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నీట్ యూజీ-2022లో ఎస్సీలు 300 మార్కులు, ఎస్టీలు, బీసీలు, ఈడబ్ల్యూఎస్‌తోపాటు మైనారిటీలు 350 స్కోర్ సాధించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని తెలిపారు.

## వీరసావర్కర్‌పై రాహుల్ మాటల్లో తప్పు లేదు

### కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ వీర సావర్కర్‌పై మాట్లాడిన దాంట్లో తప్పులేదని ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. స్వాతంత్ర్య సాధనలో నెహ్రూ, గాంధీ జైలుకు వెళ్లారన్నారు. ఇందిరాగాంధీ సైతం జైలు జీవితం గడిపారన్నారు. రాహుల్‌గాంధీ నిజం చెప్పారని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ బ్రిటీష్‌కి ఏజెంట్‌గా ఉందని అనేక పుస్తకాలలో రాశారన్నారు. వీరసావర్కర్ కూడా అంటే అన్నారు. అభియోగం కాదు, రాహుల్‌గాంధీ చెప్పింది నిజం అన్నారు. గాంధీని చంపిది కూడా ఆర్‌ఎస్‌ఎస్ స్వయం సేవక్ గాడ్సేకదా అంటూ ప్రశ్నించారు. గాడ్సేని పొగిడిన బిజెపి నేతలది తప్పు అని ఎందుకు చెప్పలేదన్నారు. గాడ్సేని సమర్థించే బిజెపి ఏం చెప్తుందని ప్రశ్నించారు. సావర్కర్ మీద చెప్పిది తప్పేం లేదన్నారు. రాహుల్‌గాంధీ ఫోటోను చెప్పులతో కొట్టాలంటూ కర్నాటక బిజెపి చెప్పిందని, మా వద్ద చెప్పులు లేవా అంటూప్రశ్నించారు. దేవుళ్ల పేరు, హిందూ అని రాజకీయంగా బతకడం తప్పితే బిజెపికి ఏం తెలుసునన్నారు. మీరు రాహుల్‌గాంధీ మా చెప్పులు వేస్తే మోడి, అమిత్ షాల మీద చెప్పులు పడతాయన్నారు.

## సురేష్ షెట్కార్ వర్సెస్ సంజీవరెడ్డి

### నారాయణఖేడ్‌లో ఓటమికి కారణం నువ్వంటే నువ్వే

### భారత్ జోడో యాత్ర ఏర్పాట్ల సమీక్షలో నేతల మధ్య వాగ్వాదం

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర ఏర్పాట్లపై నగరంలో కాంగ్రెస్ నేతలు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మెదక్, సంగారెడ్డి పార్లమెంటు నియోజకవర్గ నేతలు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి సురేష్ షెడ్కర్, సంజీవరెడ్డి మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం చోటు చేసుకుంది. ఓటమికి నువ్వంటే నువ్వే అంటూ నేతలు దూషణలు చేసుకున్నారు. ఆదివారం నగరంలో ఒక ప్రైవేటు హోటల్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో భారత్ జోడో యాత్రకు సంబంధించి ముఖ్యనేతలు హాజరు అయ్యారు. ఈ క్రమంలోనే మాజీ ఎంపి సురేష్ సెట్కార్, సంజీవరెడ్డిల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం చోటు చేసుకుంది. నారాయణఖేడ్‌లో కాంగ్రెస్ ఓటిమికి మీరంటే మీరు అంటూ ఒకరికొకరు దూషించుకున్నారు. ఈ క్రమంలో సమావేశం మొత్తం రసాబసాగా మారింది. ఇద్దరు నేతలు మధ్య వాగ్వాదం తీవ్రస్థాయికి చేరడంతో ఏఐసిసి కార్యదర్శి నదీమ్‌జావిద్, దామోదర రాజనర్సింహాలు జోక్యం చేసుకుని, ఇద్దరికి సర్దిచెప్పారు. దీంతో వివాదం సద్దుమణిగింది. మీడియా ప్రతినిధులు ఉన్నారని, ఎవైనా ఉంటే బయట చూసుకుందామంటూ దామోదర రాజనర్సింహచెప్పడంతో వివాదం చోటు సద్దుమణిగింది.

## ఎంపిల పార్టీ మార్పు పేరిట మంత్రి కెటిఆర్ ప్రకటన.. రాజకీయ జిమ్మిక్కు

### ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణాలో ఇద్దరు కాంగ్రెస్ ఎంపిలు పార్టీ మారుతున్నట్లు మంత్రి కె.తారకరామారావు చేసిన ప్రకటన ఒక రాజకీయ జిమ్మిక్కు అంటూ భువనగిరి ఎంపి, టిపిసిసి స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. అసత్య ప్రచారాలు చేస్తూ లబ్ధి పొందాలని చూడటం హుందా రాజకీ యం అనిపించుకోదన్నారు. మా ఐక్యతకు భారత్ జోడో యాత్ర నిదర్శనం అంటూ ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ట్వీట్ చేశారు.

## క్రిమిసంహారకమందు క్లోరోపైరీఫాస్‌పై నిషేధం

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** మెస్సర్స్ పిఆర్ ఆగ్రో కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన క్లోరోపైరీఫాస్‌పై నిషేధం విధిస్తూ తెలంగాణ వ్యవసాయ శాఖ నిర్ణయం తీసుకుంది. బ్యాచ్ నెంబర్ సిఎల్‌ఎస్2కె2101 అనే ఈ క్రిమిసంహారిక పురుగు మందు రాజేంద్రనగర్ పరీక్షా కేంద్రంలో నాసిరకంగా తేలిందని గురువారం వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బ్యాచ్‌కు చెందిన క్లోరోపైరీఫాస్‌ను విక్రయించడం, నిల్వ చేయడాన్ని నిలిపివేసినట్లు వెల్లడించారు. ఈ విషయాన్ని రైతులు దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు.

## మహబూబ్‌నగర్- రంగారెడ్డి- హైదరాబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గుర్రం చెన్నకేశవరెడ్డి

### మెజారిటీ జిల్లాల అధ్యక్షుల ఆమోదంతో నిర్ణయం: పిఆర్‌టియు

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది జరగనున్న మహబూబ్‌నగర్- రంగారెడ్డి- హైదరాబాద్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి అభ్యర్థిగా గుర్రం చెన్నకేశవరెడ్డిని ఎంపిక చేసినట్టు పీఆర్‌టీయూ టీఎస్ ప్రకటించింది. సంఘ నియమావళి ప్రకారం 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల సమావేశంలో మెజారిటీ సభ్యుల ఆమోదంతో చెన్నకేశవరెడ్డిని అభ్యర్థిగా ఎంపిక చేసినట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు తెలిపారు. ఆదివారం జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీలు కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి, కూర రఘోత్తమ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ పాల్గొన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేసిన చెన్నకేశవరెడ్డి 2017-18 సంవత్సర కాలంలో పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని తెలిపారు. అంతకు ముందు 2011 నుంచి 2017 వరకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా మరియు టీటీజేఏసీ ఛైర్మన్‌గా పనిచేస్తూ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఆయనను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేసినట్టు చెప్పారు.

# దీనావస్థలో ఆరోగ్యమిత్రలు

### ఉద్యోగభద్రత కల్పించాలంటూ ప్రభుత్వానికి వేడుకోలు

### సమానపనికి సమాన వేతనం చెల్లించాలి

### డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్‌గా పేరు మార్చాలంటున్న ఆరోగ్యమిత్ర అసోసియేషన్

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఆరోగ్యమిత్రలు ధీనవాస్థలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చే జీతంతో కుటుంబాన్ని నడపలేక.. ఇతర ఉద్యోగ అవకాశాలు లేక.. రాష్ట్రంలో ఉన్న ఆరోగ్యమిత్రలు ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ సిబ్బందిని రెగ్యులరైజ్ చేస్తున్న ప్రభుత్వం.. తమకు కూడా ఉద్యోగ భద్రత కల్పించాలని వేడుకుంటున్నారు. అలాగే తమకు సమాన పనికి సమాన వేతనం చెల్లించి ఆర్థికంగానూ ఆదుకోవాలని తెలంగాణ ఆరోగ్యశ్రీ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తోంది. 2007 నుంచి ఆరోగ్యశ్రీలో ఆరోగ్యమిత్రలు విధులు నిర్వహిస్తున్నారు. డిగ్రీ అర్హతతోపాటు కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్న వారిని రోస్టర్ ప్రకారం డీఎస్సీ ద్వారా ఎంపిక చేశారు. ఎంపిక చేసిన వారిలో కొందరికి లిఫ్ట్ ఆపరేటర్‌గా నాన్‌టెక్నికల్ క్యాడర్ ఇస్తూ.. నెట్‌వర్క్ ఆరోగ్యమిత్రలుగా.. మరికొందరిని పీహెచ్‌సీ ఆరోగ్య మిత్రలుగా 2 రకాలుగా ఎంపిక చేవారు. ప్రస్తుతం వారికి నెలకు రూ. 13,500 వేతనం చెల్లిస్తున్నారు. ఇది ప్రస్తుతం రాష్ట్రంలోని ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ఇస్తున్న వేతనం కంటే తక్కువ. ఇక ఆరోగ్యమిత్ర ద్వారా ఎంపికైన వారు ప్రభుత్వం గుర్తించిన 1645 రకాల వ్యాధుల రోగులకు 24 గంటలపాటు పూర్తిస్థాయిలో సహాయ, సహకారాలు అందిస్తున్నారు. ఈ మధ్య కాలంలో ఆరోగ్యమిత్రలను ఆయుష్మాన్ భారత్ పథకంలో మెర్జ్ చేశారు. దీంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉంటున్న ఆరోగ్యమిత్రలను నెట్‌వర్క్ ఆసుపత్రులకు, జిల్లా ఆసుపత్రులకు మార్చారు. దీంతో ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్యమిత్రలు లేకుండా పోయారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్యమిత్రలు లేకుండా పోవడంతో పీహెచ్‌సీలకు వచ్చే వారిని వివిధ రోగాలకు చికిత్సను అందించడానికి నెట్‌వర్క్ ఆసుపత్రులకు రెఫర్ చేయడం.. జిల్లా ఆసుపత్రులకు తీసుకెళ్లడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. గత 15 సంవత్సరాలుగా ఆరోగ్యశ్రీ ట్రస్ట్ అధ్వర్యంలో కొనసాగుతున్న ఆరోగ్య మిత్రలు తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ ఆరోగ్యశ్రీ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే తమ క్యాడర్‌ను డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్‌గా అప్‌గ్రేడ్ చేయాలని కోరుతున్నారు. దీనికి తోడు వారు గత 15 ఏళ్లుగా పనిచేస్తున్నప్పటికీ తమకు చాలా తక్కువ వేతనాలు ఇస్తున్నారని కాబట్టి తమకు సమాన పనికి సమానవేతనం అమలు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నారు. వీటికి తోడు గతంలో మాదిరిగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే ఆరోగ్యమిత్రలను కొనసాగించాలంటున్నారు. వారికి 8 గంటల పనివిధానాన్ని కూడా అమలు చేసి తమ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. పీహెచ్‌సీల్లో ఆరోగ్యమిత్రలు లేకపోవడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే పేదలకు ఇతర రెఫరల్ ఆసుపత్రులకు వెళ్లాలన్నా.. నెట్ వర్క్ ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులకు వెళ్లాలన్నా కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు చెబుతున్నారు. ప్రభుత్వం దీనిపై ఆలోచన చేయాలని పీహెచ్‌సీ వైద్యులు కోరుతున్నారు.



## దేశంలో బిఆర్ఎస్ పార్టీ వందశాతం విజయవంతమవుతుంది

### శ్రీవారి ఆశీస్సులు కోరానన్న మంత్రి ఈశ్వర్

**తిరుమల, అక్టోబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి:** బిఆర్ఎస్ పార్టీ దేశంలో వందశాతం విజయవంతం అవుతుందని, ప్రజలను మెప్పించే సామర్థ్యం ఉంటే, ఏ పార్టీ అయినా సక్సెస్ అవుతుందని తెలంగాణామంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. టిఆర్ఎస్ పార్టీ స్థాపించినపుడు కూడా అనేక అనుమానాలు ఎదురయ్యాయని,అయితే కెసిఆర్ తన చాకచక్య పరిపాలనతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని, దేశంలోని ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు అవకాశం ఇవ్వాలని ఏడుకొండల వెంకన్నను వేడుకున్నట్లు ఈశత్వర్ తెలిపారు. బిఆర్ఎస్‌ను దేశప్రజలు ఆదరిస్తే దేశానికి దిక్సూచిగా నిలుస్తుందన్నారు. రైతులకు 24గంటల విద్యుత్, రైతుబంధు, దళితబంధు అమలుచేస్తున్న రాష్ట్రం తెలంగాణామాత్రమేఅన్నారు. ఆదివారం ఉదయం తెలంగాణామంత్రి కొప్పుల ఈశ్వర్ కుటుంబంతో కలసి తిరుమల ఆలయం లోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. వెంకన్న దర్శనంతో మనసు ఎంతో సంతృప్తిగా ఉంటుందన్నారు.

## నేటి నుంచి ఐసెట్ వెబ్ ఆప్షన్లు

### ఇప్పటి వరకు 14,284 మంది కౌన్సెలింగ్‌కు దరఖాస్తు

**హైదరాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఎంబీఏ, ఎంసీఏ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన ఐసెట్-2022 కౌన్సెలింగ్‌లో భాగంగా నేటి(సోమవారం) నుంచి వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించినట్టు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిత్తల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వెబ్ ఆప్షన్లకు అక్టోబర్ 10 నుంచి 15 వరకు అవకాశం కల్పించినట్టు తెలిపారు. ఇప్పటికే అక్టోబర్ 1 నుంచి విద్యార్థులు తమ వివరాలను అప్‌లోడ్ చేస్తున్నారని.. ఆదివారం సాయంత్రం వరకు రాష్ట్ర వ్యాప్తంగా 14,284 మంది తమ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో 2 ప్రైవేటు యూనివర్సిటీలతోపాటు మొత్తం 231 ప్రభుత్వ, ప్రైవేటు ఎంబీఏ కాలేజీల్లో 20,481 సీట్లు అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. అలాగే 40 ప్రభుత్వ, ప్రైవేటు ఎంబీఏ కాలేజీల్లో 2370 సీట్లు అందుబాటులో ఉన్నట్టు చెప్పారు. ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 12 వరకు గడువు ఉందని తెలిపారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నేటి నుంచి ప్రారంభించి 13 వరకు కొనసాగించనున్నారు. పూర్తి సమాచారం ఐసెట్ వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్టు నవీన్ మిత్తల్ ప్రకటనలో స్పష్టం చేశారు.

## వాల్మీకి రామాయణ మహాకావ్యం ప్రామాణికం: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 9:** వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మహాకవిని స్మరించుకున్నారు.సాధనాత్ సాధ్యతే సర్వం(సాధన చేస్తే సాధ్యం కానిది ఏదీ లేదు) అనే సూక్తికి, ఒక సామాన్యుడు వాల్మీకి మహర్షిగా ఎదిగిన తీరే నిదర్శనమని సిఎం అన్నారు. భారతీయ సామాజిక తాత్వికతకు,కుటుంబ బాధ్యతలకు,ప్రజాపాలకుని త్యాగనిరతికి,వాల్మీకి మహర్షి రచించిన రామాయణ మహా కావ్యం ప్రమాణికమని సిఎం కెసిఆర్ అన్నారు. ఉన్నతమైన ఆదర్శాలు,మనవతా విలువల బోధనలను రామాయణం ద్వారా లోకానికి రమణీయంగా అందించి, ఆదికవిగా నిలిచారని సిఎం తెలిపారు. సీతారాముల జీవితాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దిన రామాయణం మధుర కావ్యంగా,మహా కావ్యంగా లోకం చేత ఆదరించబడుతోందని సిఎం కెసిఆర్ అన్నారు.

## వైఎస్సార్సీ నేత దారుణ హత్య

### పిఎం రిపోర్టులో 21 చోట్ల కత్తిపోట్లు

### కుటుంబానికి ఎపి సిఎం జగన్ ఫోన్‌లో పరామర్శ



హత్యకు గురైన రామకృష్ణారెడ్డి (ఫైల్)

**హిందూపురం, అక్టోబరు 9 ప్రభా** హిందూపురంలో వైఎస్సార్సీ మ స్వగ్రామం చౌళూరులో తన ఇం ప్రాంతవాసులు ఉలిక్కిపడ్డారు. సంఘటనకు సంబంధించి వివరాల ప్రాంతంలో జెండా పట్టిన తొలి చౌళూరు రామకృష్ణారెడ్డి (రాము)న వేటకొడవళ్లతో విచక్షణారహితంగా చోట్ల నరికిన గుర్తులు కనిపించా గంటలప్రాంతం నుండి ఈ ప్రాంతం వైఎస్సార్సీ కార్య కర్తల ఆందోళనలతో ఉద్రిక్తత తలెత్తింది. ఆసుపత్రికి తరలించేలోపే చనిపోగా రాత్రికి రాత్రి జిల్లా ఎస్పి, ఇతర ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితి సమీక్షించారు. కాగా వైఎస్సార్సీ నియోజకవర్గం ఇన్‌చార్జ్, ఎంఎల్‌సి మహమ్మద్ఇక్బాల్ వ్యతిరేక వర్గంలో ఒకరుగా వున్న చౌళూరు రాము హత్యకు గురికా వడం పార్టీ విభేదాలే కారణమని ఇది రాజకీయ కక్షతోనే జరిగిందని మృతుని తల్లి నారాణయమ్మ తీవ్రంగా ఆరోపించింది. ఎంఎల్‌సి ఇక్బాల్‌తో పాటు పిఎ గోపి, రవికుమార్, మాజీ ఎంపిపి నంజుండరెడ్డి, తదితరులు హత్య చేశారని ఆమె తీవ్ర ఆవేదనతో మీడియాకు తెలిపింది. ఆసుపత్రికి వచ్చిన అర్బన్ సిఐ జిటి నాయుడు, ఇతర పోలీసులను ఉద్దేశించి మీరే ఈ హత్య చేయించారని కూడా ఆమె ఆరోపించింది. ఈ ఘటన తెలుసుకున్న అనంతపురం రేంజ్ డిఐజి రవికుమార్ సీరియస్‌గా పరిగణిస్తూ సిఐ జిటి నాయుడు, ఎస్ఐ కరీంను విఆర్‌కు పంపుతున్నట్లు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది. విచారణ అధికారిగా టూటౌన్ సిఐ వెంకటేశ్వర్లును నియమించారు. హత్య జరిగిన చోట క్లూస్ టీం రంగంలోకి దిగి పలు ఆధారాలు సేకరించినట్లు తెలిసింది. నాలుగు ప్రత్యేక పోలీసు బృందాలను ఆంధ్ర, కర్నాటక సరిహద్దులో నిందితులను పట్టుకునేందుకు గాలింపు చర్యలు తీసుకున్నామని ఇన్‌చార్జ్ డిఎస్‌పి రమాకాంత్ తెలిపారు. కాగా ఆదివారం ఉదయం రాము మృతదేహానికి పోస్టుమార్టం అయిన అనంతరం 9 గంటల సమయంలో స్వగ్రామానికి తరలిస్తూ పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో వైఎస్సార్సీ కార్యకర్తలు రాస్తారోకోకు దిగారు. ఘటనకు కారణమైన దోషులను వెంటనే పట్టుకుని శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం అక్కడి నుండి స్వగ్రామానికి తరలించి ఇంటి వద్ద మృతదేహాన్ని వుంచారు. రాము సోదరి కెనడా నుండి రావాల్సి వుండడంతో సోమవారం అంత్యక్రియలు చేయనున్నారు. సత్యసాయి జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షుడు, పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఎంపి మాధవ్, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, సరిహద్దు కర్నాటకలోని గౌరిబిదనూరు ఎమ్మెల్యే శివశంకర్‌రెడ్డి, పెనుకొండ నాయకురాలు, మృతుడు రాముకు వరుసకు వదిన అయిన గంగుల భానుమతి, ఏపి ఆగ్రోస్‌చైర్మన్ నవీన్‌నిశ్చల్, సీనియర్ నాయకులు కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, ఏపి రెడ్డి సంఘం అధ్యక్షులు నరేష్‌కుమార్‌రెడ్డి, తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

# ప్రతి ఆసుపత్రిలో ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ యూనిట్ ఉండాలి

- ఆపరేషన్ థియేటర్లను స్టెరిలైజేషన్ చేయాలి
- వైద్యవిధాన పరిషత్ ఆసుపత్రుల నెలవారీ సమీక్షలో మంత్రి హరీశ్‌రావు ఆదేశం



**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వైద్య విధాన పరిషత్ అధ్వర్యంలో కొనసాగుతున్న ఆసుపత్రుల్లో ప్రతి ఆసుపత్రిలో తప్పనిసరిగా ఇన్ఫెక్షన్ కంట్రోల్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అధికారులను ఆదేశించారు. రోగి డిశ్చార్జ్ సమయంలో ఎన్ని రోజులకు మందులు అవసరమో అన్ని మందులు ఉచితంగా రోగికి అందించాలన్నారు. వైద్య విధాన పరిషత్ అధ్వర్యంలో కొనసాగుతున్న ఆసుపత్రుల పనితీరుపై నెలావారీ సమీక్షను మంత్రి ఆదివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎంఎస్ఐడీ ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, ఆరోగ్యకుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేతా మహంతి, డీఎంఈ రమేష్‌రెడ్డి, టీవీవీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, టీఎస్ఎంఎస్ఐడీసీ ఈడీ కౌటిల్య తదితరులు పాల్గొన్నారు. ప్రతి ఆసుపత్రిలోనూ శానిటేషన్, డైట్ మెనూ తెలుగులో అందరికీ కనపడేలా ఏర్పాటు చేయాలని మంత్రి హరీష్ రావు అధికారులను ఆదేశించారు. అందులో ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం ఇచ్చే మెనూ వివరాలు పొందుపరచాలన్నారు. తాను జిల్లాలు పర్యటించే సమయంలో ఈ డైట్ మెనూలు కనిపించాలన్నారు. ఆసుపత్రుల్లో శానిటేషన్ పరిస్థితులు మెరుగుపడాలన్నారు. హాస్పిటల్ లోపల మాత్రమే కాదు.. హాస్పిటల్ కాంపౌండ్‌లోనూ పరిశుభ్రంగా ఉండాలన్నారు. కొత్త శానిటేషన్, డైట్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. శానిటేషన్‌కు బెడ్‌కు రూ. 5000 నుంచి రూ. 7000 పెంచామని,, అలాగే డైట్ కూడా రూ. 40 నుంచి రూ. 80కి పెంచినట్టు మత్రి స్పష్టం చేశారు. శానిటేషన్, డైట్ పర్యవేక్షణకు రాష్ట్రస్థాయి వైద్యాధికారికి బాధ్యతలు అప్పగించాలన్నారు. రాష్ట్రంలోని 171 ఆసుపత్రులకు గానూ ఇప్పటి వరకు 152 శానిటేషన్ కాంట్రాక్ట్‌లు ఖరారు అయ్యాయని.. మరో 19 ఆసుపత్రుల కాంట్రాక్ట్‌లు త్వరలోనే పూర్తవుతాయని అన్నారు. అలాగే డైట్ కాంట్రాక్ట్‌లు 162 పూర్తి కాగా మరో 6 ఆసుపత్రుల్లో కేసుల కారణంగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వైద్య విధాన పరిషత్తులోని ఆసుపత్రుల్లో అవసరం ఉన్నచోట డిప్యూటేషన్‌పై డాక్టర్లను పంపి వైద్యసేవలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి హరీష్ రావు వైద్యాధికారులను ఆదేశించారు. ప్రతి ఆసుపత్రిలో తప్పనిసరిగా ఇన్ఫెక్షన్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని.. యూనిట్‌లో ఇన్ఫెక్షన్ ఆఫీసర్‌ను, నర్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఆపరేషన్ థియేటర్స్ నిర్వహణపై ప్రతీ సోమవారం సమీక్ష నిర్వహించాలన్నారు. ఆపరేషన్ థియేటర్లను స్టెరిలైజేషన్ చేయాలని.. సర్జికల్ కిట్స్ ఎన్ని అవసరం అయితే అన్ని కొనుగోలు చేసి వినియోగించాలన్నారు. నిధులకు సమస్య లేదని మంత్రి హరీష్ స్పష్టం చేశారు. జిల్లాల్లోని ఆసుపత్రులను డీసీహెచ్‌లు నిత్యం పరిశీలించాలన్నారు. ఏదైనా సంఘటన జరిగిన వెంటనే స్పందించాలన్నారు. ప్రతి నెలా జిల్లా పర్యటనలు చేయాలన్నారు. రోగులు, రోగుల సహాయక సిబ్బంది పట్ల స్టాఫ్ నర్స్‌ల దురుసు వైఖరి మారాలని మంత్రి సూచించారు. ప్రేమగా నవ్వుతూ పలకరించాలన్నారు. లేబర్ రూంలో పనిచేసే వైద్య సిబ్బంది రోగులతో, వారి సహాయకులతో జాగ్రత్తగా వ్యవహరించాలని.. దురుసుగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని మంత్రి హరీష్ హెచ్చరించారు. చికిత్సకు వచ్చిన వారి నుంచి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. టీ డయాగ్నొస్టికన సేవలు పొందిన వారికి 24 గంటల్లో వారి మొబైల్ ఫోన్లకు పరీక్ష ఫలితాల సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రి వేళల్లో పోస్టుమార్టం కార్యకలాపాలు వెంటనే ప్రారంభించాలని.. ఈ విషయంలో నిర్లక్ష్యం వద్దన్నారు. ప్రతి ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీకాని,ఇతర నిధులు ఎంత ఉన్నాయన్న రిజిస్టర్ తప్పకుండా నిర్వహించాలని.. అవసరం మేరకు స్థానికంగానే ఆసుపత్రులు ఆ నిధులను వినియోగించుకోవాలని మంత్రి సూచించారు.

# ప్రతి రూపాయికి లెక్కలున్నాయి

రూ.1,70,000 కోట్లను డిబిటి ద్వారా ప్రజలకు నేరుగా ఇచ్చాం

మూలధన వ్యయం మెరుగుపడింది

వేస్ అండ్ మీన్స్ అనేది రిజర్వు బ్యాంకు రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించిన సదుపాయం

ఓవర్ డ్రాఫ్ట్ అనేది అదనపు అప్పు కాదు

టిడిపి ప్రభుత్వ హయాంలో 8.49 శాతానికి అప్పు తెస్తే, మేం 6.96 శాతానికి తెచ్చాం

ప్రతిపక్షాలవన్నీ అసత్య ఆరోపణలు: ఎపి ఆర్థిక మంత్రి బుగ్గన



**సచివాలయం. అక్టోబరు 9. ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలకు, రైతులకు అనేక సంక్షేమ పథకాలు నేరుగా అంది వారి అవసరాలు తీరుతుంటే అది చూసి ఓర్వలేక టిడిపి సీనియర్ నేత యనమల రామకృష్ణుడు, ఇతర టిడిపి నేతలు ప్రభుత్వంపై అసత్య అరోపణలు చేస్తున్నారని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, ఉపాధి శిక్షణ, శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజల సంక్షేమంకోసం అనేక పథకాలను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ అన్నారు. అయితే ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు ఆయన పార్టీ నేతలు ఎపి మరో శ్రీలంకగా మారబోతోందని కొన్ని నెలల క్రితం అసత్య ప్రచారం చేశారు, ఇప్పుడెమో నైజిరియా, జింబాబ్వే అంటూ మరోసారి అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే జగన్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. 2020-21 సంవత్సరంలో కరోనా మహమ్మారి ప్రపంచ వ్యాప్తంగా విజృంభించింది. మన రాష్ట్రంలో కూడా కరోనా విలయతాండవం చేసింది. కరోనా వలన రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం సుమారు రూ.8 వేల కోట్లు తగ్గింది. కరోనా సమయంలో మహమ్మారి కట్టడికి, కోవిడ్ వైద్యానికి, టెస్టింగ్‌లకు, కోవిడ్ సెంటర్‌ల నిర్వహణకు, ఉచిత బియ్యం సరఫరాకు అదనంగా రూ.7130 కోట్లు అయిం దన్నారు. కరోనా వలన పేద, మధ్య తరగతి ప్రజలు ఇళ్ల నుండి బయటకి రాలేక ఉపాధి కోల్పోయారు. ఇలాంటి తరుణంలో ప్రజల ప్రాణాలు కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వానికి ఆదాయవనరులు పడిపోతున్నా డిబిటి ద్వారా ప్రజల ఖాతాల్లో నేరుగా రూ.57,512 కోట్లు జమ చేసి ప్రజలను ఆదుకున్నా ఘనత సిఎం జగన్‌కే దక్కుతుం దన్నారు. రాష్ట్ర అప్పులు 8 లక్షలకోట్లు అనే లెక్కలు ఎక్కడ నుంచి వచ్చాయో మాకు తెలీదు, అది పచ్చిఅబద్ధమన్నారు. వాస్తవాలు, గణాంకాలతో రుజువుచేయగలరాని ప్రతిపక్షాలను ప్రశ్నించారు. రాష్ట్ర అప్పు పబ్లిక్ సెక్టార్‌యూనిట్ల తీసుకున్న అప్పులుతో కలుపుకొని రూ.1,71,176 కోట్లు అనే విషయాన్ని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీలో వెల్లడించారు. గత టిడిపి ప్రభుత్వం 2019లో దిగిపోతూ రూ.40 వేల కోట్ల వర్కుల బిల్లులను పెండింగ్ పెడితే, ఆ బిల్లులు మన ప్రభుత్వంపై పెనుభారం అయినాయన్నారు. విద్యుత్ కొనుగోలు మరియు పంపిణి సంస్థలకు సంబంధించిన అప్పును రూ.46,200 కోట్లు మేర అదనంగా పెంచేసి విద్యుత్ రంగాన్ని కోలుకోలేని రీతిలో దెబ్బతిశారని విమర్శించారు. దురదృష్టకరమైన రాష్ట్ర విభజన, అనంతరం టిడిపి పరిపాలనలో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం, కోవిడ్ మహమ్మారి విలయతాండవం వంటి కారణాల వలన ఎపి ఆర్థిక పరిస్థితి బాగా దెబ్బతిందన్నారు. ఆర్థిక పరిస్దితి దెబ్బ తిన్నప్పటికీ జగన్ ప్రభుత్వం మెరుగైన ఆర్థిక నిర్వహణ చేస్తూ పరిస్థితులను చక్కదిద్దుతూ వస్తుందన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వంలో ఖర్చు పెట్టిన ప్రతి రూపాయికి లెక్కలున్నాయన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని నవరత్నాలలో భాగంగా 26 సంక్షేమ పథకాల ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు నేరుగా సుమారు రూ.1,70,000 కోట్లను డీబీటీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందన్నారు. దేశంలో కనీవినీ ఎరుగని విధంగా జగన్ ప్రభుత ం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు కడుపు మంటతో అర్థం లేని అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో మూల ధన వ్యయం మెరుగుపడిందన్నారు. 2014-19లో మూల ధన వ్యయం సంత్సరానికి రూ.15,227 కోట్లు కాగా 2019 నుంచి ఇప్పటి వరకు సగటున రూ.18,362 కోట్లు అన్నారు. జగన్ ప్రభుత్వం చేసిన మూల ధన వ్యయం ముఖ్యంగా విద్య మరియు ఆరోగ్యంపై చేయడం జరిగిందన్నారు. రోడ్ల నిర్మాణాలు, నాడు-నేడు కింద స్కూల్స్ మరియు ఆసుపత్రుల ఆధునీకరణ, గ్రామ సచివాలయాల నిర్మాణం, హెల్త్ క్లినిక్ల నిర్మాణం, రైతు భరోసా కేంద్రాల నిర్మాణంతో పాటు అనేక అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుతున్నామన్నారు. టిడిపి ప్రభుత్వ హయంలో 8.49 శాతానికి అప్పు తెస్తే, మేము అధికారంలోకి వచ్చిన తరువాత 6.96 శాతానికి అప్పు తెచ్చామన్నారు. దీంతో అప్పుపై చెల్లించే వడ్డీ శాతం 1.5 శాతానికి తగ్గిందనా న్నరు. దీనికి కారణం గత ప్రభుత్వం చేసిన అప్పులకు మేము వడ్డీలు కడుతున్నామన్నారు. వైపీపీ ప్రభుత్వంలో ఆర్థిక నిర్వహణ మెరుగుపడుతుందన్నారు. వేస్ అండ్ మీన్స్ అన్నది రిజర్వు బ్యాంకు రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించిన సదుపాయమన్నారు.

## మైడెన్ ఫార్మాస్యూటికల్స్ ఔషధాలన్నిటిపై కేరళలో నిషేధం

- ఆఫ్రికా చిన్నారుల మృతికి ఈ కంపెనీ సిరప్‌లే కారణమని తేల్చిన డబ్ల్యుహెచ్ఓ




**తిరువనంతపురం, అక్టోబరు 9 :** ఔషధ కంపెనీ మైడెన్ ఫార్మాస్యూటికల్స్ తయారు చేస్తున్న అన్ని మందులపైనా కేరళ ప్రభుత్వం నిషేధం విధించింది. ఈ నెల 5న ప్రపంచ ఆరోగ్యసంస్థ(డబ్ల్యుహెచ్ఓ) ఈ కంపెనీకి చెందిన నాలుగు సిరప్‌ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేరళ రాష్ట్ర ఔషధ నియంత్రణ అధికారి పిఎం జయన్ తెలిపారు. ఆఫ్రికా దేశం గాంబియాలో 66మంది చిన్నారులు మృత్యువాత పడటానికి కారణం ఈ ఔషధ కంపెనీ తయారు చేసిన సిరప్‌లేనని డబ్ల్యుహెచ్ఓ వెల్లడించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం తమ రాష్ట్ర మార్కెట్‌లో ఈ కంపెనీకి చెందిన ఔషధాలు స్వల్ప మొత్తంలోనే ఉన్నాయని పిఎం జయన్ తెలిపారు. ఒక్కో ఔషధాన్ని పరీక్షించి ప్రామాణికమని తేలితేనే అనుమతిస్తామని ఆయన స్పష్టం చేశారు. లేబరేటరీ పరీక్షల్లో ఈ కంపెనీ తయారు చేసిన ప్రొమెథాజైన్ ఒరల్ సొల్యూషన్, కోఫెక్స్‌మాలిన్ బేబీ కాఫ్ సిరప్, మకోఫ్ బేబీ కాఫ్ సిరప్, మాగ్రిప్ ఎన్ కోల్డ్ సిరప్‌ల్లో డైథిలిన్ గ్లైకాల్, ఇథిలిన్ గ్లైకాల్ మోతాదుకుమించి ఉన్నట్లు గర్తించామని డబ్ల్యూహెచ్ఓ పేర్కొన్న విషయం గమనార్హం. దగ్గు,జలుబు నుంచి ఉపశమనం కోసం వాడే ఈ సిరప్‌ల వల్లే గాంబియాలో చిన్నారులు మృతి చెందినట్లు డబ్ల్యూహెచ్ఓ తెలిపింది. పలువురిలో కిడ్నీలు దెబ్బతినడానికి కూడా ఈ సిరప్‌లే కారణమని పేర్కొంది. మైడెన్ ఫార్మాస్యూటికల్స్ కంపెనీకి చెందిన ఔషధ కర్మాగారం కేరళలోని సోనేపట్‌లో ఉంది. 2021 డిసెంబర్ నుంచి ఈ కంపెనీకి చెందిన కొన్ని ఔషధాలపై కేరళలోని ఔషధ నియంత్రణ అధికారులు పరీక్షలు నిర్వహించగా.. అవి నిర్దేశించిన ప్రామాణికాలకు అనుగుణంగా లేనట్టు తేలింది. విఫలమైన వాటిలో మెట్‌ఫార్మిన్, మాయికాల్ డి, ఈసిప్రిన్ ట్యాబ్లెట్లున్నాయి. వీటిలో మెట్‌ఫార్మిన్‌ను టైప్ 2 మధుమేహం నియంత్రణకు వాడ్తారు. ఈసిప్రిన్‌ను గ్యాస్ సమస్యలకు వాడ్తారు.

# పగలు ఎండ.. రాత్రి వాన!

### రాష్ట్రంలో అనూహ్య వాతావరణం గంటల వ్యవధిలో 10.సెం.మీ. వర్షపాతం

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా గడచిన రెండు నెలలుగా చోటుచేసుకున్న అనూహ్య వాతావరణం శాస్త్రవేత్తలకు సైతం అంతు చిక్కడం లేదు. పగటిపూట వేసవి కాలాన్ని తలపించే విధంగా ఎండలు సుర్రుమంటుండగా సాయంత్రం వేళ ఉన్నట్లుండి ఆకాశంలో మబ్బులుపట్టి గంటల వ్యవధిలోనే ఐదు ను ంచి 10 సెంటీమీటర్లు అంతకు ఎక్కువగానే వర్షం దంచికొడుతుండడంతో కాలనీలతో పాటు రహదారులు జలమయమవుతూ జనజీవనం అస్తవ్యస్థంగా మారుతోంది. ఈ తరహా వాతావరణం వల్ల హైదరాబాద్ సహా రాష్ట్రంలోని పలు నగరాలలో ఇటీవల కాలంలో ఎన్నడూ లేనంతగా వానలు పడడం గమనార్హం. వాతావరణ శాఖ అధి కారులు చెబుతున్న దాని ప్రకారం బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం, రుతుపవనాల నిష్క్రమణ, ఒక్కోసారి క్యుమలోనింబస్ వల్ల వానలు పడుతున్నాయని అంటు న్నా దీనిని కొందరు శాస్త్రవేత్తలు అంగీకరించడం లేదు. వాతావరణంలో ఏర్పడుతున్న మార్పులు, ముఖ్యంగా గ్లోబల్ వార్మింగ్ వల్ల ఇదంతా జరుగుతుండవచ్చని వార ంటున్నారు. హైదరాబాద్‌లోని పలుచోట్ల శనివారం రాత్రి క్యుమలోనింబస్ ప్రభావంతో నాలుగు గంటల పాటు ఏకధాటిగా కుండపోత వర్షం కురవడం ఇందుకు నిద ర్శనంగా వారు ఉదహరిస్తున్నారు. శనివారం రాత్రి షేక్‌పేట్‌లో స్వల్ప వ్యవధిలోనే అత్యధికంగా 13 సెంటీమీటర్ల వర్షం కురవగా ఇతరచోట్ల ఐదు నుంచి ఎనిమిది సెం టీమీటర్ల వాన పడడం గమనార్హం.

గ్లోబల్ వార్మింగ్ గురించి కొన్నేళ్లుగా ప్రపంచ వ్యాప్తంగా తీవ్రస్థాయిలో చర్చ జరుగుతుండడం తెలిసిందే. కర్బన ఉద్గారాలు పెరిగిపోవడం, శిలాజ ఇంధనాల వాడకం ఎక్కువవడం, అడవుల నరికివేత మితిమీరుతుండడం వల్ల కాలుష్యం పెరిగి వాతావరణంలో విపరీతమైన మార్పులు సంభవించడమే గ్లోబల్ వార్మింగ్. దీనివల్ల పలుచో ట్ల విపరీతమైన వర్షాలు, ఇంకొన్ని చోట్ల మండిపోయే ఎండలు వుండడంతో ఆయా ప్రాంతాల ప్రజలు అతివృష్టి, అనావృష్టితో సతమతమవుతుంటారు. పదేళ్లుగా గ్లోబల్ వార్మింగ్ వల్ల ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో ఓవైప భారీ నుంచి అతి భారీ వర్షాలు ఇంకొన్ని దేశాల్లో తీవ్రమైన కరువు, అనావృష్టి సంభవించడం పరిపాటిగా మా రింది. అయితే పదేళ్లకు ముందు గ్లోబల్ వార్మింగ్ వల్ల ఎక్కడో ఒకచోట నష్టం జరిగేది. కానీ పదేళ్లుగా ఇది అనేక దేశాలను హడలెత్తించసాగింది. భారత్‌లోనూ దీని ప్రభావం కొన్నేళ్లుగా చూపుతుండడం ఆందోళన కలిగించే పరిణామంగా శాస్త్రవేత్తలు అంటున్నారు.

## అందరి ఐక్యతకే భారత్ జోడో

### దేశాన్ని కుల, మతాల వారీగా విభజిస్తున్న బిజెపి: మల్లికార్జునఖర్గే

**విజయవాడ, అక్టోబరు 9,ప్రభాతవార్త ప్రతినిధి:** కాంగ్రెస్ అధ్యక్షునిగా పోటీ చేసే అరుదైన అవకాశం తనకు వచ్చిందని ఆ పార్టీ సీనియర్ నేత, ఎఐసిసి అధ్యక్ష పదవి కోసం పోటీపడుతున్న నాయకులు మల్లిఖార్జున ఖార్గే అన్నారు.తనను ఎన్నుకుంటే, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రా లలో ఉన్న కాంగ్రెస్ నాయకులను ఆయన కలిసి ఈ మేరకు విజ్ఞప్తి ఏస్తున్నారు. ఇందులో భాగంగా ఈ రోజు తెలుగు రాష్ట్రాల్లో ఆయన పర్యటించారు. ఉదయం హైదరాబాద్‌కు వచ్చిన మల్లిఖార్జున ఖార్గే మధ్యాహ్నం మూడు గంటల సమయంలో గన్న వరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు ఎపి తరపున ఎపిసిసి అధ్యక్షులు సాకే శైలజానాథ్ స్వాగతం పలకగా, సీనియర్ నేతలు కెవిపి రామచంద్రరావు,కొప్పుల రాజు, జెడి శీలం,గిడుగు రుద్రరాజు, మస్తాన్‌వలి, తులసీరెడ్డి, హర్ష కుమార్‌లు వారితో పాటు ఉన్నారు. అక్కడి నుండి ర్యాలీగా విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయానికి తీసుకువచ్చారు.

ఎఐసిసి అధ్యక్ష ఎన్నికల్లో ఓటు హక్కు వినియో గించుకోనున్న ఎపి పక్షాన కర్నూలులో ఏర్పాటు చేసి ఎన్నికలకేంద్రంలో 350మంది పిసిసి డెలిగేట్లు ఓటు వేయనున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో సీనియర్ నాయకులతో ప్రత్యేకంగా ఆయన సమావేశమయ్యారు. తన మనసులోని బావాలు ఆలోచనలను వారికి వివరించారు.ఈ నెల 17న జరిగే ఎఐసిసి అధ్యక్ష ఎన్నికల ప్రచారం కోసం తాను విజయవాడ వచ్చానని, అందరూ మద్దతు తెలపాలని, పార్టీ బలోపేతం కోసం పని చేస్తానని హామీనిచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధ్యక్షునిగా పోటీ చేసి అరుదైన అవకాశం తనకు వచ్చిందని, తాను ఇప్పటికే పార్లమెంటులో ప్రతిపక్ష నేతగా ఉన్నానని గుర్తు చేశారు. సుదీర్ఘ కాలం పాటు కర్ణాటక రాష్ట్రంలో రాజకీయం చేశానని, 2009లో సోనియి గాంధీ సూచనల మేరకు లోక్‌సభ ఎన్నికలో పోటీ చేసానన్నారు.

## కాంగ్రెస్‌కు ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి షాక్

### 15న కుటుంబసభ్యులతో కలిసి విదేశీ పర్యటన?

**హైదరాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నిక సమీపిస్తున్న సమయంలో ముఖ్యనేతంతా ప్రచారంలో ఉండగా, ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా ప్రచారం పాల్గొంటారని నేతలు పేర్కొంటున్నారు. కానీ కాంగ్రెస్‌కు ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బిగ్ షాక్ ఇచ్చినట్లు తెలిసింది. ఈనెల 15వ తేదిన కుటుంబసభ్యులతో కలిసి ఆస్ట్రేలియాకు వెళ్తున్నట్లు సమాచారం. తిరిగి ఉప ఎన్నికల ఫలితాలు అనంతరం స్వదేశానికి రానున్నట్లు తెలిసింది. ప్రచారానికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వస్తారని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, మునుగోడు అభ్యర్థి స్రవంతి, సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిసైతం పలు సార్లు చెప్పిరు. కానీ అందుకుభిన్నంగా విదేశీ ప్రయాణానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం.

# శుభసూచికంగా భావిస్తున్నా: చిరంజీవి





భారతీయ చిత్ర పరిశ్రమలోని ఇద్దరు మెగాస్టార్‌లు చిరంజీవి, సల్మాన్‌ఖాన్ కలిసి నటించిన చిత్రం గాడ్ ఫాదర్.. మోహన్‌రాజా దర్శకత్వం వహిం చారు. తమన్ సంగీతం అందించారు.. కొణిదెల సురేఖ సమర్పణలో కొణిదెల ప్రొడక్షన్స్, సూపర్ గుడ్‌ఫిలింస్ బ్యానర్లపై ఆర్‌బిచౌదరి, ఎన్వీ ప్రసాద్ నిర్మించారు.. అక్టోబర్ 5న ఈచిత్రం విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. ఈసందర్భంగా యూనిట్ బ్లాక్‌బస్టర్ సక్సెస్‌మీట్ నిర్వహిం చింది.. మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ, ఈచిత్రానికి ప్రపంచ వ్యాప్తం గా మంచి స్పందన వస్తోంద న్నారు. నా జీవితంలో ఇంద్ర, ఠాగూర్ తర్వాత ఆస్థాయి విజయం అం టుంటే ఆనందంగా ఉందన్నారు. ఈ రోజులో కంటెంట్ బాగుంటే సినిమా కు వస్తారని నేనే చెప్పానని అన్నారు. గాడ్ ఫాదర్‌తో నమ్మకం నిజమైం దన్నారు. ప్రేక్షకులు ఈచిత్రానికి బ్రహ్మ రథం పడుతున్నారన్నారు. ఆదరి స్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు అని తెలిపారు. మహిళలకు కూడ ఈ చిత్రం అమితంగా నచ్చటం ఒక శుభసూచికంగా భావిస్తున్నానని అన్నారు. సల్మాన్‌ఖాన్ మాపై ప్రేమ, ఆప్యాయతతో ఈ సినిమా చేశారన్నారు. పారితోషికాన్ని కూడ తిరస్కరించారన్నారు.. అయితే చరణ్‌బాబు సల్మాన్‌భాయ్‌కి తగిన కానుక ఏర్పాడు చేస్తారన్నారు.. తమన్ సంగీతం ఈచిత్రానికి ఆరోప్రాణం అన్నారు.. నాజీవితంలో అత్యద్భుతమైన చిత్రాలు పదిహేను ఉంటే అందులో గాడ్ ఫాదర్ ఒకటి అన్నారు. నిర్మాత ఎన్వీ ప్రసాద్, దర్శకుడు మోహన్‌రాజా, సత్యదేవ్, మెహర్‌రమేష్, బాబీ తదితరులు మాట్లాడారు.



న్యూ ఈవెంట్ పిక్
ఫిల్మ్‌ఫేర్ బెంగళూరుకు హాజరవుతున్న బన్నీ, పూజాహెగ్డే, ప్రియా ప్రకాష్‌వారియర్





## ‘శాసన సభ’లో సూర్యగా ఇంద్రసేన

హీరోగా పలు చిత్రాల్లో నటించి మెగాస్టార్ చిరంజీవి సైరా, మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ ధృవ చిత్రాలతో మంచి గుర్తింపు పొందిన ఇంద్రసేన శాసన సభ చిత్రంతోపాన్‌ఇండియా హీరోగా రీఎంట్రీ ఇస్తున్నారు.. ఈ చిత్రంలో సూర్య అనే పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో హీరోగా కన్పించబో తున్నారు. ఈ సందర్భంగా న్యూలుక్ పోస్టర్‌ను విడుదల చేశారు..ప్రముఖ సంగీత దర్శకుడు రవిబసుర్ సంగీతం అందిస్తున్నారు.. ఐశ్వర్య రాజ్ హీరోయిన్‌గా



నటిస్తోంది.. ఈచిత్రంలో సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్, సోనియా అగర్వాల్, పృధ్వీరాజ్ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో తెరకెక్కు తోంది.. ఈచిత్రానికి వేణు మడికంటి దర్శ కుడు.. తులసీరామ్ సాప్పని,షణ్ముగం సాప్పని సాబ్రో ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మిస్తున్నారు.. ఈచిత్రం నిర్మాణా నంతర కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి.. ఈచిత్రం విశే షాలను నిర్మాత తెలిపారు. పాన్‌ఇండియాస్థాయిలో నిర్మిస్తున్నట్టు తెలిపారు. పొలిటికల్ థ్రిల్లర్ మూవీగా ఉంటుం దన్నారు.. యూనివర్సల్ కథాంశంతో రూపొం దుతోందని తెలిపారు.. ఈచిత్రం తప్పకుండా మా బ్యానర్ ప్రతిష్టను పెంచేవిధంగా

## భారీ వసూళ్ల పర్వం

కోలీవుడ్ నుంచి ఈ ఏడాది బిగ్గెస్ట్ హిట్‌చిత్రా ల్లో ఇపుడు భారీ చిత్రం పొన్నియిన్ సెల్వన్ కూడ నిలిచింది.. ఈచిత్రం భారీ



వసూళ్ల నమోదు చేయటం సంచలనంగా మారింది.. విక్రమ్, మణిరత్నం కాంబినేషన్‌లో ఈచిత్రం తెరకెక్కింది.. ఈచిత్రం తమిళ వెర్షన్‌కు ప్రపం చ వ్యాప్తంగా శరవేగంగా రికార్డు నంబర్లు నమోదు అవుతున్నాయి.. తమిళనాట అత్యం త వేగంగా 100 కోట్ల గ్రాసర్‌గా నిలిచింది.. ఇపుడు 300 కోట్ల క్లబ్‌లో ఈచిత్రం చేరిందని తెలిసింది. దీంతో కోలీవుడ్ నుంచి 300 కోట్ల క్లబ్‌లో చేరిన అతి తక్కువ చిత్రాల్లో పొన్నియన్ సెల్వన్ రికార్డు నెలకొల్పిందని తెలుస్తోంది.. ఈచిత్రానికి ఎఆర్ రెహమాన్ సంగీతం అందించారు. లైకా ప్రొడక్షన్స్ నిర్మిం చింది. ఇదిలా ఉండగా ఈచిత్రానికి సంబం ధించి పార్ట్2 త్వరలో రాబోతోందని తెలిసింది.

## మాన్‌స్టర్: ప్రయోగాత్మక థ్రిల్లర్

‘పులిమురుగన్’ మూవీతో వారేంటోనిరూపించుకున్న జోడీ లాల-వైశాఖ్ తాజాగా తెరపైమరో ప్రయోగం చేస్తున్నారు. మాన్ స్టర్ అనే ప్రయోగాత్మక థ్రిల్లర్ కోసం కలిశారు. ఈసినిమాకు సంబంధించిన థియేట్రికల్ ట్రైలర్ తాజాగా విడుదలైంది.. ఆద్యంతం ఆకట్టుకుంది. ఇందులో రెండు విషయాలు విశేషంగా అలరించాయి. ట్రైలర్‌లో మంచు లక్ష్మి ఓ కీలకపాత్రలో కన్పించారు.



నేరం చేసిన లక్ష్మిని విచారిస్తున్న పోలీసు అధికారిణికి చెమటలు పట్టేస్తున్నాయి. ఇంతలోనే డాడీ లక్కీసింగ్ అంటూ లక్ష్మి డైలాగ్‌తో మోహన్‌లాల్ కొత్తగెటప్ రివీలైంది.. అతనే సింతగ్ ఈజ్ బ్లింగ్ గెటప్‌లో దిగివపోటంతో లక్ష్మీమంచు పాత్రకు వెయిట్ ఎక్కువే అని అర్థమవుతోంది.. ఈచిత్రం మలయాళంలోలక్ష్మితనే డబ్బింగ్ చెప్పుకోవటం విశేషం. మాన్ స్టర్ పక్కా కమర్షియల్ ఎలిమెంట్‌తో కూడుకున్న ఇన్వెస్టిగేషన్ డ్రామాగా తెరకెక్కుతోంది. లక్కీసింగ్ అనే పాత్రలో మోహన్‌లాల్ కన్పించనున్నారు.. సిక్కుల గెటప్‌కు చక్కగా సూటయ్యారాయన.. ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ఆశీర్వాద్ సినిమాస్ బ్యానర్‌పై అంటోనీ పెరుంబావూరు మాన్‌స్టర్ ను నిర్మిస్తున్నారు. దీపావళి కానుకగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## ఆర్య 34 చిత్రం ప్రారంభం



ప్రముఖ నిర్మాణ సంస్థ జీస్టూడియోస్, డ్రమ్ స్టిక్స్ ప్రొడక్షన్స్, నిర్మాణ సంస్థల సంయుక్త నిర్మా ణంలో ఆర్య 34 వర్కింగ్ టైటిల్‌తో కొత్త ప్రాజెక్టును నిర్మిస్తున్నారు.. ఆర్య ఈచిత్రంలో హీరోగా నటిస్తున్నారు. గౌతమ్ వాసుదేవ్ మీనన్, సిద్ధి ఇద్నాని చిత్రంలో హీరో యిన్‌గా నటించింది.. జీ స్టూడియోస్ సౌత్ మూవీ స్ హెడ్ అక్షయ్ కేజ్రీవాల్ మాట్లాడుతూ,ఆర్య హీరో గా ముత్త య్య దర్శకత్వం లో డ్రమ్‌స్టిక్స్ ప్రొడ క్షన్స్‌తో కలిసి పనిచే యటం ఆనందంగా ఉంద న్నారు. ముత్తయ్య ఈ ప్రాజెక్టుకు దర్శకత్వం వహిస్తున్నారు.. జీవి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు..


## థియేటర్లలోకి రాబోతున్న ‘పంచతంత్రం’

కళాబ్రహ్మ బ్రహ్మానందం, సముద్రఖని, స్వాతిరెడ్డి, శివాత్మిక రాజశేఖర్, రాహుల్ విజయ్, నరేష్ అగస్త్య దివ్య శ్రీపాదల ప్రధాన తారాగణంగా నటిస్తున్నచిత్రం పంచతంత్రం.. టికెట్ ఫ్యాక్టరీ,ఎస్ ఒరిజినల్స్ సంస్థలు కలిసి నిర్మిస్తు న్నాయి.. హర్ష పులిపాక రచన, దర్శక త్వంలో రూపొందు తోంది.. ఈచిత్రానికి అఖిలేష్ వర్ధన్, సృజన్ యరబోలు నిర్మాతలు. ఈచిత్రాన్ని డిసెంబర్ 9న విడుదలచేస్తున్నట్టు యూనిట్ ప్రకటించింది.. ఈ మేరకు వీడియోను విడుదల చేసింది.. ఈ వీడియోలో బ్రహ్మానందం కాస్త సీరియస్‌గా , వ్యామో హంతో పంచతంత్రం అనే పదం రాసి ఉన్న క్యాసెట్‌ను చూస్తూ మొదలవుతుంది. నిర్మాతలు మాట్లాడుతూ, బ్రహ్మానందం గారు ఈచిత్రంలో వేదవ్యాస్‌గా ముఖ్య పాత్రలో నటిస్తున్నారని తెలిపారు. డిసెంబర్ 9న ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు తెలిపారు.





## రిషబ్‌శెట్టి ‘కాంతారా’ మూవీ



హోంబలే ఫిల్మ్స్ బ్యానర్‌లో వచ్చిన తొలి సినిమా పునీత్‌రాజ్‌కుమార్ నటించిన నిన్నిండలే.. దీనికి జయంత్ సి.పరాన్జీ దర్శకత్వం వహించారు. ఆ తర్వాత యష్‌తో మాస్టర్ పీస్ తీశారు.. మూడో సినిమాగా పునీత్‌తో తీసిన రాజకుమారిఆ ఏడాది టాప్‌గ్రాసర్‌గా నిలిచింది.. అప్పై చరిత్ర మొదలైంది.. యష్ ప్రశాంత్‌నీల్‌తో కేజీఎఫ్ తీశారు. అది బ్లాక్ బస్టరన హిట్‌ను సొంతం చేసుకుంది.. కేజీఎఫ్2 కి ముందు పునీత్ చివరి సినిమాగా వచ్చిన యువరత్నను నిర్మించి కూడ హోంబలే ఫిల్మ్స్ సంస్థే.. ఈ ఏడాది వచ్చిన కేజీఎఫ్2 ప్రపంచ వ్యాప్తంగా సంచలన విజయం సాధించింది.. ఇదిలా ఉండగా ప్రస్తుతం ఈ సంస్థ తీస్తున్న సినిమాల్లో ఎక్కువగా పాన్‌ఇండియా రేజ్ సినిమాలే ఉండటం గమనార్హం. తాజాగా హోంబలే ఫిల్మ్స్, రిషబ్ శెట్టి కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం కాంతారా.. ఈచిత్రానికి సంబంధించిన టీజర్, ట్రైలర్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి.. కన్నడలో సెప్టెంబర్ 30న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈచిత్రం విడుదలైన ప్రతి చోటా భారీ స్పందనను అందుకుంది.. ప్రస్తుతం ఈసినిమాను ఇతర భాషల్లో కూడ డబ్ చేసి విడుదల చేయనున్నారు. ఈసినిమా తెలుగు థియేట్రికల్ రైట్స్‌ను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సొంతం చేసుకున్నారు. గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా కాంతారా సినిమాను రిలీజ్ చేయనున్నారు. కాంతారా అంటే సంస్కృత భాషలో అడవి.. ప్రేమ చూపిస్తే అంతకు మించిన ప్రేమను , విధ్వంసం సృష్టిస్తే అంతకంటే ఎక్కువ విధ్వంసాన్ని రిటర్న్ గిఫ్ట్‌గా ఇవ్వటం అడవి తల్లి నైజం. ప్రేమ భావోద్వేగాలు, గ్రామీణ వాతావరణాన్ని ఆహ్లాదకరంగా చూపించిన ఈచిత్రం తెలుగు ట్రైలర్‌ను అధికారికంగా రిలీజ్ చేశారు. అక్టోబర్ 15న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రిషబ్‌శెట్టి, ఈచిత్రానికి నటనే కాకుండా స్వయంగా దర్శకత్వం వహించారు.. ఈచిత్రంలో అచ్యుత్ కుమార్, ప్రమోద్‌శెట్టి కీలకపాత్రల్లో కన్పించారు. హోంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై విజయ్ కిరగందూర్ నిర్మించారు.

## త్రివిక్రమ్‌ను దర్శకుడిగా పరిచయంచేసిన ‘నువ్వేనువ్వే’కు 20 ఏళ్లు



అమ్మ.. ఆవకాయ్.. అంజలి.. ఎపుడూ బోర్ కొట్టవు... నువ్వే నువ్వే సినిమాలో ఓ డైలాగ్ ఇది.. త్రివిక్రమ్ శ్రీని వాస్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ ప్రముఖ నిర్మాణ సంస్థ స్రవంతి మూవీస్ పతాకంపై స్రవంతి రవికిశోర్ నిర్మించిన చిత్రం ‘నువ్వే నువ్వే’.. తరుణ్ , శ్రియా శరణ్ జంటగా నటించారు. కాగా ఈచిత్రం విడుదలై ఈనెల 10వ తేదీ నాటికి 20 ఏళ్లు పూర్తిచేసుకుంది.. కాలంతో సంబంధం లేకుం డా కొన్ని సినిమాలు మన మనసులను తాకుతాయి. అన్ని వయసుల ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి.. అలాంటి సినిమాల్లో నువ్వే నువ్వే కూడ ఉంది.. ఇరవై ఏళ్లయినా ఇప్పటికీ ఈసినిమా టీవిలో వస్తే ప్రేక్షకులు సోఫాలో కూర్చొని చూస్తారు.. మళ్లీ మళ్లీ సినిమాలోని డైలాగులను యూట్యూబ్‌లో వీడియో పెట్టుకుని మరీ వింటారు. ప్రేమ, కుటుంబ అనుబంధాలను వినోదం మేళవించి రూపొందిన చిత్రమిది.. కూతురిపై తండ్రి ప్రేమను మాత్రమే కాదు. బాధ్యతను కూడ హృ ద్యంగా చూపిం చారు.. వెండితెరపై ఓ కథను కాకుండా జీవితాన్ని చూసిన భావన కలగటం వల్ల ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్ర వేసుకుంది ఈ సినిమా.. టాప్ రైటర్‌గా ఎదిగిన త్రివిక్రమ్‌ను ఈచిత్రం తో స్రవంతి రవికిశోర్ దర్శకుడిగా పరిచయం చేశారు. ఈచిత్రంతో దర్శకునిగా త్రివిక్రమ్ తన ప్రతిభను చాటారు. ఈసందర్భంగా నిర్మాత మాట్లాడుతూ, నా మనసుకు దగ్గరైన సినిమా నువ్వే నువ్వే అన్నారు. షూటింగ్ వనమాలి గెస్ట్‌హౌస్‌లో చేస్తున్నాం.. దాని పక్కన ఖాళీస్థలం ఉంది.. అందులో గంటన్నరపాటు త్రివిక్రమ్ ఈ కథ చెప్పాడు.. చెబుతు న్నంతసేపు నడుస్తూ ఉన్నాం. మా నడక ఎక్కడా ఆగలేదు.. త్రివిక్రమ్ నేరేషన్‌లో ఫ్లో కూడ.. నాకు నచ్చటంతో ఈ కథకు నువ్వే దర్శకుడివి అని చెప్పేశానని అన్నారు.



### ప్రేక్షకుల ఆదరణ పొందిన డైలాగులు

‘కన్నతల్లిని, దేవుడిని మనమే వెళ్లి చూడాలి.. వాళ్లు మన దగ్గరకు రావాలని కోరుకోవటం మూర్ఖత్వం .’

‘ఆడపిల్లలు పుట్టినపుడు వాళ్లు ఏడుస్తారు.. పెళ్లి చేసుకుని వెళ్లేటపుడు మనల్ని ఏడిపిస్తారు’

ప్రేమించే వయసులో పోషించే శక్తి ఉండదు.. పోషించే శక్తి వచ్చేసరికి ప్రేమించే టైం ఉండదు’


## ‘న్యూఏజ్ కాన్సెప్ట్ మూవీ ఇది’

విశ్వంత్ దుద్దుంపూడి , మాళవిక సతీషన్ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం బాయ్‌ఫ్రెండ్ ఫర్ హైర్.. స్వస్తిక సినిమా ప్రేమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వేణుమాధవ్ పెద్ది, కె. నిరంజన్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈనెల 14న ఈచిత్రం విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర



యూనిట్ మీడియాతో మాట్లాడింది.. విశ్వంత్ మాట్లాడుతూ, న్యూ ఏజ్ కాన్సెప్ట్ స్టోరీగా ఈచిత్రం ఉంటుందన్నారు. ఈచిత్రం కోసం రెండేళ్లపాటు అంకిత భావంతో పనిచేశామన్నారు.. దర్శకుడు సంతోష్ చాలా హార్డ్‌వర్క్ చేశారన్నారు. నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా నిర్మించా రన్నారు.. మాళవిక మాట్లాడుతూ,ఈసినిమా కోసం యూనిట్ చాలా హార్డ్‌వర్క్ చేసిందన్నారు.. యూనిక్ కాన్సెప్ట్ స్టోరీగా నిర్మించామన్నారు.. కార్యక్రమంలో దర్శకుడు సంతోష్ కంభంపాటి, వేణుమాధవ్, వెంకట్‌చ డిఒపి బాల సరస్వతి, శ్రుతి తదితరులు మాట్లాడారు.

## కూతురుతో ‘శ్రియ’ జలరాగాలు



ప్రముఖ నటి శ్రియాశరణ్ నటన గురించి తెలియంది కాదు. సినిమాల విషయం పక్కనపెడితే నెటిజనులు, అభిమానుల్లో నిరంతరం హాట్ టాపిక్ గా ఉండటం ఈ భామ ప్రత్యే కతగా చెప్పాల్సిందే.. నిత్యం ట్రెండీ ఫొటో లను షేర్ చేస్తూ క్రేజీ భామాగా వైరల్ అవుతూ ఉంటుందనే సంగతి తెలి సిందే. కాగా ఈ భామ స్విమ్ సూట్ లో చిలౌట్ అవుతున్న వీడియో, ఫొటోలు ఇపుడు వైరల్‌గా మారాయి.. ఆమె స్వీట్ డాటర్ రాధతో కలిసి ఉన్న సరదా మూమెంట్స్ ఆకట్టుకుం టు న్నాయి.. అమ్మడు బీలో స్విమ్ సూట్‌లో అదర గొట్టింది.. చిడ్డను ఎత్తుకుని పరిగెత్తే సీన్ వీడియోలో హైలెట్‌గా నిలిచింది. కెరీర్ విషయా నికొస్తే. బాలీవుడ్‌లో దృశ్యం-2లో శ్రియ నటిస్తోంది.. కన్నడ, తమిళంలో కొన్ని సినిమాలు చేస్తోంది..

# బేబీ హెయిర్ దాచేద్దాం !



**వేడుకల్లో ప్రత్యేకంగా కనిపించాలని ఏ అమ్మాయి మాత్రం కోరుకోదు? కానీ కొందరిలో చిన్న చిన్న వెంట్రుకలు ఎక్కువగా ఉంటాయి. అవి అస్తమానూ బయటికొచ్చి జుట్టు చెరిగినట్టుగా కనిపిస్తుంటుంది. ఇక స్టైల్ చేసుకున్నా లాభమేముంది? ఈ సమస్యకు చెక్ పెట్టే మార్గాలు కావాలా..**

- వాడని టూత్ బ్రష్ లేదా మస్కారా బ్రష్ తీసుకోండి. నచ్చిన హెయిర్ స్టైల్ చేసుకున్నాక ఈ చిన్న వెంట్రుకలు కనిపించేచోట వీటితో మృదువుగా దువ్వండి. లోపలికి వెళ్లిపోతాయి. టూత్ బ్రష్‌ను ఉపయోగిస్తోంటే మాత్రం దాన్ని కాస్త తడిచేయాలి.
- ఈ చిన్న వెంట్రుకలు ఎప్పుడూ బయటికి వచ్చేస్తుంటాయి కదా! ఎండ వేడి, కాలుష్యం ప్రభావం మామూలు వాటితో పోలిస్తే వాటి మీద ఇంకాస్త ఎక్కువగా ఉంటుందట. దీంతో పొడిబారి బయటకు వచ్చేస్తుంటాయి. తల త్వరగా ఆరడానికి హెయిర్ డ్రైయర్ వాడుతుంటాం. దాన్నుంచి వచ్చే వేడిగాలి సమస్యను పెంచేస్తుంది. ఈసారి నుంచి కూల్ సెట్టింగ్ తక్కువ, మధ్యమ స్థాయి వేగంతో ఆరబెట్టుకొని చూడండి. మీ బేబీ హెయిర్ చక్కగా ఆట వింటుంది.
- కాస్త కొబ్బరి నూనె అద్దండి. తలంతా జిడ్డు అంటారా! లైట్‌వెయిట్ ఆయిల్స్ అని దొరుకుతున్నాయి. దాన్ని రెండు, మూడు చుక్కలు బేబీ హెయిర్ ఉన్నచోట రాస్తే సరి! ఆపై దువ్వితే.. సమస్య ఉండదు.
- ఈ తలనొప్పి అంతా మా వల్ల కాదు అనుకుంటే తలంతా కవర్ చేసేలా క్లిప్‌లు, హెడ్‌బ్యాండ్‌లు, హెయిర్ స్కార్ఫ్‌లు వస్తున్నాయి. చిన్న వెంట్రులను స్టైల్‌గా దాచేయొచ్చు. లుక్ కూడా బాగుంటుంది లేదూ.. మెస్సీ బన్, మెస్సీ పోనీ టెయిల్ ప్రయత్నించవచ్చు. ❑

# మహిళలే మా సంస్థ విజయ రహస్యం



**తువాళ్లు, బెడ్‌షీట్ల రంగంలో అగ్రగామి సంస్థ వెల్‌స్పన్ గురించి మన దేశంలో కన్నా.. అమెరికా, చైనా జపాన్ వాళ్లకే ఎక్కువ తెలుసు. అంతెందుకు.. వింబుల్డన్, ఆస్ట్రేలియన్ ఓపెన్ టెన్నిస్ టోర్నీల్లో ఆటగాళ్ల కోసం అధికారికంగా ఉపయోగించే తువాళ్లు ఈ సంస్థవే! ఓ చిన్న టెక్స్‌టైల్ సంస్థని 50 దేశాల్లో విస్తరించి గ్లోబల్ లీడర్‌గా మార్చిన గొప్పతనం దీపాలీ గోయెంకాది..**

పుట్టింది జైపూర్ మార్వాడి కుటుంబంలో. మహారాణి గాయత్రిదేవి స్కూల్లో పదో తరగతి వరకే చదువుకుంది. కుటుంబ సంప్రదాయం అంటూ 18 ఏళ్లకే పెళ్లి చేశారు. అలా ముబాయిలో అడుగుపెట్టింది దీపాలి. భర్త బికె గోయెంకా వెల్‌స్పన్ అనే ఓ మోస్తరు టెక్స్‌టైల్ సంస్థకి యజమాని. తర్వాత ఇద్దరమ్మాయిలు రాధిక, వన్షిక, వాళ్లని చూసుకుంటూ వాళ్లతోపాటే ఆగిపోయిన తన చదువుని కొనసాగించి సైకాలజీలో డిగ్రీ పూర్తిచేసింది. వాళ్లకి కాస్త ఊహ తెలిశాక తనకి తీరిక, సమయం దొరికాయి. 'మా అమ్మ ఉద్యోగిని. తను ఒక్క క్షణం కూడా వృథా చేసేది కాదు. అంతచక్కగా సమయాన్ని ఉపయోగించుకొనేది. ఆ అలవాటే నాకూ వచ్చింది. ఖాళీగా ఉండటం ఎందుకని మా ఆఫీస్‌కి వెళ్లాను. 'ఇక్కడ నువ్వు శ్రీమతి గోయెంకావి కాదు. మామూలు ఉద్యోగివని గుర్తుంచుకో' అన్నారు మావారు. 'గోయెంకా భార్య కాబట్టి ఇక్కడ ఉంది. లేకపోతే ఈమెకి టెక్స్‌టైల్స్ గురించి ఏం తెలుసట' అన్న తోటి ఉద్యోగుల మాటలు నన్ను ఆలోచింప చేశాయి. నిజమే నాకు ఈ వ్యాపారం గురించి ఏమీ తెలియదు. కాబట్టి.. క్షేత్రస్థాయి నుంచే తెలుసుకోవానుకున్నా. పంపిణీదార్లూ, రీటైలర్లతో మాట్లాడేదాన్ని. బేరసారాలని గమనించే దాన్ని. మెషీన్ల వేగాన్ని అంచనా వేసేదాన్ని.

ఇందుకోసం ఉదయాన్నే ట్రైన్ పట్టుకుని ఆఫీసుకొచ్చి.. మళ్లీ సాయంత్రం పిల్లలు ఇంటికి చేరుకొనే సమయానికి అక్కడ ఉండేదాన్ని. ఆఖరుగా నాకు అసలు పరిచయం లేని బ్యాలెన్స్ షీట్ల గురించి తెలుసుకున్నా. మా సంస్థ 1985లో ప్రారంభమయినా నేను 2003లో సిఇఒగా బాధ్యతలు తీసుకున్నా. హోమ్ ఫర్నిషింగ్ ఉత్పత్తు లయిన దుప్పట్లు, తువాళ్లు వంటి వాటిపై దృష్టిపెట్టి కొత్త ఉత్పాదనలు తీసుకొచ్చా. ఒక్కో తువాలు రూ.400 నుంచి రూ.800 అంటే అమో అంత ఖరీదా.. అన్నవాళ్లే.. నెమ్మది టవల్స్ రంగంలో అగ్రగామిగా ఎదగడం చూశాక విమర్శలని వెనక్కి తీసుకున్నారు అనే దీపాలి ప్రజల అభిరుచులకు తగ్గట్టుగా భిన్నమైన బ్రాండ్లని మార్కెట్లోకి తీసుకొచ్చి వెల్‌స్పన్‌ని అంతర్జాతీయ సంస్థగా తీర్చిదిద్దారు. సంస్థ బాధ్యతలు చూసుకుంటూనే హార్వర్డ్ నుంచి బిజినెస్ మేనేజ్‌మెంట్ కోర్సు కూడా చేశారు.

**కొత్త ఉత్పత్తులు ...** వీరి హైగ్రో బెడ్‌షీట్లు.. ఇవి గదిలో ఉష్ణోగ్రతని నియంత్రిస్తాయి. ఫ్లెక్సీ బెడ్‌షీట్‌లు..మంచం సైజ్‌కి తగ్గట్టుగా ఒదిగిపోతాయి. స్విఫ్ట్ డ్రై టవల్.. ఇవి తడిని 30 శాతం వేగంగా పీల్చుకుంటాయి. అలాగే స్పిన్‌టేల్స్, వెల్‌ట్రాక్ వంటి కొత్త బ్రాండ్లకి శ్రీకారం చుట్టారు. ఈ బ్రాండ్ తువాళ్లకి మొదటిసారిగా ఆగ్మెంటెడ్ రియాలటీ టెక్నాలజీని జోడించి పేటెంట్లు తీసుకున్నారు. ఈ తువాళ్లని స్కాన్ చేస్తే అందులోని పాత్రలు కథలు చెబుతాయి. పిల్లల కోసం వీటిని తయారుచేశారు. 'మా ఉత్పత్తుల తయారీకి కావాల్సిన కాటన్‌ని నేరుగా రైతుల నుంచే కొనడం మొదలుపెట్టాం. గుజరాత్‌లోని అంజర్, వాపీ ప్లాంట్లలో నీటిని రీసైక్లింగ్ చేసి వ్యవసాయానికి వాడుతున్నాం' అనే దీపాలి 2016లో అతిపెద్ద సవాల్‌ని ఎదుర్కొన్నారు. బెడ్‌షీట్ల తయారీకోసం వాడిన పత్తి నాణ్యత లేదని వెనక్కి పంపించింది అమెరికా. దాంతో సంస్థ ఆదాయం సగానికి పైగా పడిపోయింది. అప్పుడే నిబ్బరంత వ్యవహరించి..వారం రోజులపాటు అమెరికా అంతా తిరిగి క్లైంట్ల నమ్మకాన్ని కూడగట్టుకున్నారు. అమెరికా, ఇంగ్లాండ్, చైనా, జపాన్, న్యూజిలాండ్ సహా 50 దేశాల్లో ఈ ఉత్పత్తులు అమ్ముడవుతున్నాయి.

**మహిళా ఉద్యోగులే.. విజయ రహస్యం !** నేను సంస్థలో చేరినప్పుడు ఆడవాళ్లు 7 శాతం ఉండేవారు. ప్రస్తుతం 23 శాతానికి చేర్చగలిగాను. మహిళలే మా సంస్థ విజయ రహస్యం. ఏ సంస్థ ఎదుగుదలకైనా ఐక్యూ ఒక్కటే సరిపోదు. ఈక్యూ కూడా అవసరం. ఈ విషయంలో మహిళ ఉద్యోగులు ముందుంటారు. మా పిల్లల్లో ఒకరు లోదుస్తుల తయారీ విభాగం చూస్తుండగా. మరొకరు బ్రాండ్ మేనేజర్. ఏ పని చేసినా మనస్ఫూర్తిగా, ఇష్టంగా చేయమని వాళ్లకి చెబుతా. అయినా సరే వైఫల్యాలు పలకరిస్తు న్నాయా?మరేం ఫర్వాలేదు. మనకూ టైమ్ వస్తుందని ఆశతోఎదురుచూడ మటా అని విజయ సూత్రాల్ని చెబుతున్నారు. 52 ఏళ్ల దీపాలి. ❑

# హార్డ్ వర్క్‌ను స్మార్ట్‌గా..

**ఉదయం నుంచి మహిళలకు ఇంట్లో క్షణం తీరిక ఉండరు. అయినా సమయానికి పనవ్వదు. పూర్తయినా పనిలో నాణ్యత ఉండదు. అలాగే ఆఫీస్‌లోనూ నిమిషం ఖాళీగా ఉండకుండా బాధ్యతలు పూర్తిచేద్దామని చూసినా వీలుకాదు. అందుకే ఎంతపని ఉన్నా స్మార్ట్‌గా పూర్తిచేసే నైపుణ్యాలను పెంచుకోవాలంటున్నారు నిపుణులు.**

పనుల్ని రోజూ ఒకే సమయానికి ప్రారంభించాలి. సమయం పాలన పాటించాలి. ప్రతి పనికీ నిర్ణీత సమయాన్ని కేటాయించుకోవాలి. ఆ రోజు చేయాల్సినవి ఓ చోట రాసుకోవాలి. దేనికి ఎంత సమయం పడుతుందో అంచనా వేసుకుని, ఆలోపే చేయడానికి ప్రయత్నించాలి. ఇవన్నీ పాటించాలంటే ముఖ్యంగా కావాల్సింది ఏకాగ్రత. ఇందుకోసం రోజూ ఉదయం అరగంట ధ్యానం, యోగా చేస్తే మనసు ప్రశాంతంగా, మెదడు ఉత్సాహంగా మారి ఏకాగ్రత పెరుగుతంది. పనిపైనే దృష్టి నిలిచి, నాణ్యతా ఉంటుంది.

**లెక్కగా..** మల్టీ టాస్కింగ్ చేసి ఎందులోనూ నాణ్యత లేకుండా చేస్తే విఫలం అయినట్టే. అందుకే రోజూ నిర్దిష్ట సంఖ్యలోనే పనులను కేటాయించుకోవాలి. వాటిని సవాలుగా తీసుకుని ఏకాగ్రతతో బాగా చేయాలి. అయ్యాక ఒకటికి రెండు సార్లు సరి చూసుకోవడం మంచిది. పొరపాట్లను గుర్తించగలిగితే, మరోసారి జరగకుండా జాగ్రత్త పడొచ్చు. ఈ పద్ధతి అలవడిన తర్వాత పనుల సంఖ్యను కాస్త పెంచుకోవాలి. చిన్న చిన్న లక్ష్యాల నుంచి మొదలు పెట్టి క్రమేపీ పెద్ద లక్ష్యాన్ని పెట్టుకోవడానికి అలవాటు పడాలి. ఇది మెదడుకు ప్రాక్టీస్‌గా మారుతుంది. మొదట రెండుమూడు పనుల నుంచి నాలుగైదింటిని సునాయసంగా చేసేలా మెదడు మారుతుంది. దీనివల్ల హార్డ్‌వర్క్ కూడా స్మార్ట్‌గా చేయగలుగుతాం.

**మరొకటి..** ఒక పని చేసేటప్పుడు మరొకపని గురించి ఆలోచించకూడదు. చేసే పనిపైనే ద్యాసపెట్టాలి. దీనికి మెదడుకు తగిన వ్యాయామన్ని అందించాలి. పజిల్స్ పూర్తి చేయడం. ఈ అంశాలకు సంబంధించిన పుస్తకాలు చదవడం మంచి ఫలితాన్నిస్తుంది. తెలియని అంశాలపై అవగాహన పెంచుకోవడం, ఏ విషయానికైనా త్వరగా స్పందించడం అలవాటు చేసుకోవాలి. ఇవన్నీ మెదడును చురుకుగా మార్చి క్లిష్టమైన సమస్యనైనా తేలికగా పరిష్కరించేలా చేస్తాయి. పని పూర్తయ్యాక ముందు నాణ్యత విషయాన్ని పరిశీలించాలే కానీ దానికి సమయమెంత పట్టిందన్నది కాదు. ముందు మెదడు వేగంగా ఆలోచించేలా చేయడం ప్రారంభిస్తే.. ఆ తర్వాత గడువులోగా పనులన్నీ పూర్తవడం మొదలవుతుంది. ❑



# మోతాదుకు మించితే ..

**ఆహారంలో ఉప్పు తగు మోతాదులో ఉంటే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. సగటున రోజుకు (8 గ్రాములు) సగం స్పూన్ ఉప్పు తినడం ఆరోగ్యదాయకం అదే మోతాదుకు మించితే శరీరానికి ఎక్కువ హాని చేస్తుంది. కొన్ని అలవాట్లు మానుకుంటే ఆహారంలో ఉప్పు తగ్గించడం అంత కష్టమేమి కాదు. అంటున్నారు. న్యూట్రిషనిస్ట్‌లు.**



- తొందరగా ఆకలి తీరుతుందని చాలా మంది ప్రాసెస్ట్ ఫుడ్, సాస్ తింటారు. వీటిలో రుచి కోసం ఎక్కువ ఉప్పులువాడుతారు. కాబట్టి వీటి బదులు పండ్లు నట్స్, గింజలు తినేందుకుప్రాధాన్యం ఇవ్వాలి.
- ఆహారంలో ఉప్పు తక్కువయిందని కొందరు ఉప్పుచల్లుకొని తింటారు. అయితే వండే సమయంలో ఉప్పులోని ఐరన్ రూపంమరుతుంది. దాంతో అది తేలిగ్గా జీర్ణమవుతుంది అలాకాకుండా ఆహారంలోఉప్పు చల్లుకొని తినడం వల్ల అది ఆలస్యంగా అరుగుతుంది. అంతేకాదు రక్తపీడనం పెరగడం నీటిని గ్రహించడం, గుండె జబ్బుల ముప్పు ఎక్కువ కావడానికి కారణం అవుతుంది.
- ఉప్పు తక్కువ యినప్పుడు పచ్చళ్ల లేదా అప్పడాలతో ఆహారం తినాలి. దీంతో ఆదనంగా ఉప్పు వేసుకోవల్సిన అవసరం ఉండదు. అయితే ఘాటుగా ఉంటే పచ్చళ్లలో సోడియం, ఫ్యాట్స్ ఎక్కువగా ఉంటాయి. కాబట్టి తక్కువ కారంగా ఉన్న పచ్చళ్లు ఎంచుకోవాలి.
- ఏం తింటున్నారు. అది ఆరోగ్యానికి మంచిదా కాదా! అనే విషయం గమనించాలి. కూరగాయలు, పండ్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అయితే సోడియం ఎక్కువగా ఉండే పాలకూర, క్యారెట్‌లను మితంగా తినాలి. ❑

# జలుబుకు చెక్ చెప్పేద్దాం..

వర్షాకాలం కదా.. చిరుజల్లులూ, జడివానలూ కురుస్తూనే ఉంటాయి. గొడుగులూ రెయిన్‌కోట్‌లూ సంచి లోంచి తీసేలోపే కాస్తయినా తడుస్తుంటాం. ఆ మాత్రానికే తమకేదో పిలుపు అందినట్టుగా జలుబూ జ్వరం వచ్చిపడతాయి. ఎంత విసుగ్గా, అసహనంగా ఉంటుందో కదూ! అందుకే పడిశం పది రోగాల పెట్టు అన్నారు. ఇక సైనసైటిస్ గనుక ఉంటే చెప్పాల్సిందే ముంది? కాస్త చల్లటి గాలి సోకినాముక్కు మూసుకుపోయి నానా యాతనగా ఉంటుంది. ఈ సమస్య నుంచి ఉపశమనం కోసం భుజంగాసనాన్ని ప్రయత్నించండి.



**ఎలా చేయాలంటే..** భుజంగమంటే పాము, పాములా శరీర ముందు భాగాన్ని పైకి లేపడమే భుజంగాసనం. బోర్లా పడుకుని రెండు అరచేతులూ ఉదరభాగానికి పక్కన అనించి ఉంచాలి. రెండు కాళ్లనూ దగ్గరగా పెట్టుకోవాలి. కదిలించకూడదు. మెల్లగా శ్వాస తీసుకుంటూ తలను పైకి లేపాలి. ఒకేసారి కాకుండా కొద్దికొద్దిగా వెనక్కి వంగాలి. కొన్ని క్షణాలు ఆగి మెల్లగా శ్వాస వదులుతూ నుదుటి భాగాన్ని కిందికి పెట్టాలి. భుజాలను, తలను ఎంత వరకూ లేపగలి గితే అంతవరకే పైకి లేపి వీలైనంత వెనక్కి వంగేందుకు ప్రయత్నించాలి. ఈ స్థితిలో 5 నుంచి 10 క్షణాల వరకూ ఉండి, శ్వాస వదులుతూ ముందుకు రావాలి. ఇలా 3 నుంచి 6 సార్లు జాగ్రత్తగా చేయాలి.

**ఇవీ లాభాలు..**

- ఊపిరితిత్తులు బలపడతాయి. ఉబ్బసం, సైన సైటిస్ సమస్యతో బాధపడుతున్న వారికి ఉపశమనం కలుగుతుంది.
- శరీరం సరళంగా వంగుతుంది. భుజాలు, నడుము, వెన్నెముక, పొత్తికడుపు భాగాలు ఉత్తేజితమవుతాయి. అధిక కొవ్వు తగ్గుతుంది.
- రక్త సరఫరా సవ్యంగా ఉంటుంది. జీర్ణప్రక్రియ మెరుగవుతుంది. నెలసరి సమస్యలు, మానసిక ఒత్తిడి నుంచి బయటపడొచ్చు. ❑

## చెలి చిట్కా

రోజూ వాడే వంటనూనె డబ్బాలో పొట్టుతీసిన రెండు మూడు వెల్లుల్లిరెబ్బలు వేస్తే మంచి వాసన వస్తుంది.



# సోదరవైరం

అమృతం తెచ్చి సవతితల్లి కద్రువకిచ్చి తల్లిని దాస్యవిముక్తురాలిని చేసేందుకు బయల్దేరాడు గరుత్మంతుడు. జలం కలిగే ఆహారం ప్రసాదించమని అడిగాడు. దానికి వినత 'సముద్రగర్భంలో లోకకంటకమైన నిషాద గణం ఉంది. దాన్ని నిమిషంలో తిని వెళ్లు' అంది. ఆమె మాట పాటించి తండ్రి కశ్యపుడి వద్దకు వెళ్లి నా తల్లి దాస్యాన్ని తొలగించేందుకు, పాములకు అమృతం తేవాలని వెళ్తున్నాను. ఆకలి తీరలేదు. మరేదైనా ఆహారాన్ని అనుగ్రహించు అన్నాడు. కశ్యపుడో కథ చెప్పాడు. నీకు ఆహారాన్ని అనుగ్రహించడమే కాదు, సోదరవైరం ఎంత ఘోరమో వివరించే కథ చెప్తా విను. ఇద్దరు బ్రాహ్మణ సోదరులున్నారు. వారిలో విభావసుడు నియమనిష్ఠలతో జీవితాన్ని గడుపుతుండగా సుప్రతీకుడు తాతల ఆస్తిని పంచి ఇవ్వమని అడిగాడు. విభావసుడికి కోపం వచ్చి ఏనుగువైపో అంటు శపించాడు. సుప్రతీకుడు సోదరుణ్ణి తాబేలుకమ్మంటూ ప్రతిశాపం ఇచ్చాడు. విభావసుడు 6 ఆమడల పొడవు, 12 ఆమడల వెడుల్పుతో మహాగజంగా మారి అడవిలో తిరుగుతున్నాడు. సుప్రతీకుడు 3 ఆమడల పొడు. 10 ఆమడల వెడల్పుతో తాబేలై చెరువులో జీవిస్తున్నాడు. జంతువులుగా ఆరినా పూర్వజన్మ శతృత్వం మర్చిపోలేదు. తరచు పోట్లాడుకుంటూనే ఉన్నాయవి అంటూ చెప్పిన కశ్యపుడు ఆ రెంటినీ తిని ఆకలి తీర్చుకోమన్నాడు. గరుత్మంతుడు ఒక రెక్కతో ఏనుగును, మరో రెక్కతో తాబేటిని కప్పి, రెండు కళ్లతో వాటిని నొక్కి పట్టి ఆకాశంలోకి ఎగిరాడు. ఎక్కడ పెట్టుకుని తినాలా అని ఆలోచిస్తుంటే రోహిణం అనే పెద్ద చెట్టు తన కొమ్మల మీద నిలిచి తినమంది గరుడుడు కొమ్మ మీద నిలవగానే చెట్టుకొమ్మ విరిగింది. వాలఖిల్యులు అనే మునులు ఆ కొమ్మకు వేలాడుతూ తపస్సు చేసుకుంటున్నారు ఏనుగు, తాబేలు కిందపడ కుండా ముక్కుతో పట్టుకుని తండ్రిని ఆశ్రయించాడు. ఆయన ప్రార్థించగా మునులు చెట్టుకొమ్మ వదిలి వెళ్లారు. ఆ కొమ్మతో పర్వతం చేరి వాటినితిని అమృతం కోసం స్వర్గానికి వెళ్లాడు గరుత్మంతుడు. ❑

ఆధ్యాత్మికం

# ఎంపికెలా ?

**దివాన్, సోఫా, కుర్చీ ఏదైనా.. చిన్న చిన్న కుషన్లు ఉంచడం సాధారణం. అయితే ఇవి కేవలం ఆసరాకేనా? అబ్బే.. కాదు.. అందానికి కూడా! మరి వాటి ఎంపికలో ఏం గమనించుకోవాలంటే ..**

- కుషన్ మెత్తగా ఉండటంతో సరిపోదు. పైకి అందంగానూ కనిపించాలి. కాబట్టి, ఆ కవర్లను జాగ్రత్తగా ఎంచుకోవాలి. కాటన్, పాలిస్టర్, లెదర్.. ఇలా భిన్న మెటీరియళ్లలో దొరుకుతున్నాయివి. ఎక్కువ కాలం మన్నాలంటే కాటన్‌వీ. తక్కువ నిర్వహణకు పాలియస్టర్‌వీ ఎంచుకోవచ్చు. రిచ్ లుక్ కావాలంటే లెదర్ తప్పనిసరి. అయితే దీనికి ఎక్కువ నిర్వహణ అవసరం. కాబట్టి, ఇవన్నీ సరి చూసుకొని ఆ తర్వాతే ఎంపిక చేసుకోవాలి. యాంటీ డస్ట్‌వి ఎంచుకుంటే పదే పదే మార్చాల్సిన అవసరం ఉండదు.
- పండగలు, వేడుకల్లో ఇంటి అందాన్ని పెంచడంలో వీటిదీ ప్రధాన పాత్రే. కాబట్టి, రోజువారివి కాస్త సాధారణంగా ఉన్నా ఫర్లేదు. ఇందుకు ప్రింటెడ్. తక్కువ ఎంబ్రాయిడరీవి ఎంచుకోవచ్చు. ఇక సంప్రదాయబద్ధంగా కనిపించేవి. నల్లరంగులో ఉన్నవైతే పూల డిజైన్లు, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్‌వి నప్పుతాయి. అధునిక వాటికి భిన్న ఆకారాలు, లేత రంగులవి బాగుంటాయ. పూసల, చంకీలు, రాళ్ల ఉన్నవి త్వరగా ఊడిపోతుంటాయి. వాటి నిర్వహణా కష్టమే! ఎవరూ తాకరు, కేవలం చూడటానికే అనుకున్నప్పుడే ఇలాంటివి ఎంచుకోవాలి.
- ఇంటీరియర్‌కు తగ్గవి తీసుకుంటే మంచిది. అలాగే అన్నీ ఒకే సైజులో ఉండాలన్న నిబంధనా లేదు. భిన్న సైజుల వాటిని ఒకచోట చేర్చి చూడండి. కొత్త లుక్ వస్తుంది. అన్నింటికీ ఒకే రంగు ఉండాలన్న నియమం ఏమీ లేదు. ముదురు లేత రంగుల మేళవింపుగా అమర్చినా చూడటానికి బాగుంటాయి.❑



# అన్నింటికీ అలకే..

**చిన్నారులు ప్రతి చిన్న విషమయానికీ అలుగుతూ ఉంటుంది. అది అలవాటుగా మారిపోయింది. ఎందుకు అలిగిందో కొన్నిసార్లు సౌమ్యకు కూడా అర్థం కాదు. ఇలా మాటిమాటికీ అలిగే లక్షణాన్ని మొదట్లోనే ఆన్పించడానికి ప్రయత్నించాలంటున్నారు నిపుణులు.**

కావాల్సినదాన్ని దక్కించుకోవడానికి, పెద్ద వాళ్లను తమవైపు తిప్పుకోవడానికి పిల్లలెక్కువగా ఆశ్రయించే ఎత్తుగడ అలక. విచారంగా లేదా అలక ప్రదర్శిస్తే తమ మాట వింటారన్నది వారి ఆలోచన, చిన్నప్పుడు ముద్దుగానే అనిపించినా, పెద్దైన తర్వాత ఇబ్బందికరంగా పరిణమిస్తుంది. అలిగినప్పుడు కొందరు గంటలకొద్దీ మాట్లాడకుండా ఒంటరిగా ఉంటారు. ఇది వారిని ఇంట్రావర్ట్‌లుగా మార్చే



ప్రమాదం ఉంది. ఈ అలవాటు కొనసాగితే, కుంగుబాటుకూ గురిచేస్తుంది.

**గుర్తించి...** కొందరు పిల్లలు తమ హావభావాలను, అభిప్రాయాన్ని, లేదా నచ్చని విషయాన్ని ఎలా వ్యక్తీకరించాలో తెలియక అలుగుతారు. మరి కొందరేమో తమపై తల్లిదండ్రులు ఏకాగ్రత చూపకపోయినా, తమతో సమయం గడపక పోయినా ఆ బాధను అలకగా మార్చుకొంటారు. మనసులోని మాట చెప్పడానికి భయపడి నప్పుడూ అలకను ఆశ్రయిస్తారు.

**ఏది ఏమైనా..** పిల్లలు ఎక్కువగా అలుగుతున్నట్లు గుర్తిస్తే, కారణం తెలుసుకోవాలి. సున్నితంగా మాట్లాడి, వారికి కలుగుతున్న అసౌకర్యం లేదా బాధను తొలగించడానికి ప్రయత్నించాలి.

**నియమం..** తామేదైనా తప్పు చేసినప్పుడు కోప్పడిన పెద్ద వాళ్లను చల్లబరచడానికి, చేసిన తప్పునుంచి తప్పించుకోవడానికి పిల్లలు అలుగుతారు. అప్పుడు అమ్మానాన్న తమతో మాట్లాడతారని ఎదురు చూస్తారు. ఇటువంటప్పుడు పెద్దవాళ్ల ప్రవర్తన సున్నితంగానే ఉండాలి. మరోసారి అలా చేయకుండా అవగాహన కలిగించాలి. పెద్ద పొరపాటు చేసి అలిగితే మాత్రం వెంటనే దగ్గరకు తీసుకోకూడదు. అలా చేయకుండా ఉండాల్సిందనే ఆలోచన వాళ్లకు వచ్చే వరకూ చూడాలి. కారణమేదైనా ఎక్కువ సేపు అలిగితే ఊరుకోవద్దు. ఏదైనా కాసేపే అని నియమం పెట్టాలి.

**డైరీ...** అలకకు కారణాన్ని డైరీలో రాయడం నేర్పించాలి. అది వారిని ఆ మూడ్ నుంచి బయటకొచ్చేలా చేస్తుంది. ఒక్కోసారి ఆ కారణం వారికే సిల్లీగా అనిపించొచ్చు. అభిప్రాయాన్ని ధైర్యంగా చెప్పడం అలవాటు చేస్తే అలకను మర్చిపోతారు. వారితో తల్లిదండ్రులు ఎక్కువ సమయం గడిపితే అదీ సంతోషాన్నిస్తుంది.❑




# సిరీస్ సమంచేసిన భారత్

## దక్షిణాఫ్రికాపై ఏడు వికెట్ల తేడాతో విక్టరీ

## విజేతను తేల్చనున్న ఢిల్లీ మూడోమ్యాచ్

**రాంచి:** దక్షిణాఫ్రికాతో భారత్ తలపడుతున్న మూడు వన్డేల సిరీస్‌లో రెండో వన్డేలో భారత్ రాంచి మ్యాచ్‌లో సులువుగా నెగ్గింది. దీనితో సిరీస్‌ను సమంచేసినట్లయింది. సిరీస్‌లో నిలిచేందుకు తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో టీమిండియా బ్యాటింగ్‌ను శ్రేయస్ అయ్యర్, ఇషాన్‌కిషన్‌లు చెలరేగిపోయి ఆడటంతో విజయం సులువయింది. దీనితో రెండో వన్డేలో భారత్ ఏడు వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాపై ఘనవిజయం సాధించింది. కష్టమైన పిచ్‌పై 279 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ 45.5 ఓవర్లలో మూడు వికెట్లు నష్టానికి 282 పరుగులుచేసి గెలిచింది. శ్రేయస్ అయ్యర్ 111 బంతుల్లో 113 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. 15 పోర్లు చేసాడు. ఇషాన్‌కిషన్ 84 బంతుల్లో 93 పరుగులుచేసాడు. నాలుగుఫోర్లు, ఏడుసిక్సర్లు బాదాడు అయితే తృటిలో శతకం మిస్ అయ్యాడు. ఇపుడు మూడు మ్యాచ్ల సిరీస్ 1:1తో సమం అయింది. ఇక సిరీస్ విజేతను ఢిల్లీలోజరిగే మూడో మ్యాచ్ తేల్చాల్సి ఉంది. ఈ మ్యాచ్ 11వ తేదీ జరుగుతుంది. మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన దక్షిణాఫ్రికా టీమ్ ఏడు వికెట్లు నష్టానికి 278 పరుగులుచేసింది.

ఆ టీమ్‌లో మార్‌క్రమ్ 89 బంతుల్లో ఏడుఫోర్లు, ఒకసిక్స్‌తో 79 పరుగులుచేసాడు. హెండ్రిక్స్ 89 బంతుల్లో 79 పరుగులు చేసాడు. ఇద్దరూ అర్ధసెంచరీలు నమోదుచేసారు. మూడో వికెట్‌కి 129 పరుగులు భాగస్వామ్యం సాధించారు. చివరిలో డేవిడ్‌మిల్లర్ 35 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. భారత బౌలర్లలో మహ్మద్‌సిరాజ్‌మూడు వికెట్లు, వాషింగ్టన్ సుందర్, షబాజ్ అహ్మద్, కుల్దీప్‌యాదవ్, శార్దూల్‌ఠాకూర్‌లు తలోవికెట్‌తీసారు. ఇక లక్ష్యఛేదనలో టీమిండియా సభ్యులు శుభమన్‌గిల్ 28, శిఖర్‌ధావన్ 13 తక్కువస్కోరుకే పెవిలియన్‌కు చేరారు.

మూడోవికెట్‌కి ఇషాన్‌కిషన్‌తో కలిసి 161 పరుగుల భాగస్వామ్యం చేసిన శ్రేయస్ అయ్యర్ వన్డేకెరీర్‌లో రెండోసెంచరీ నమోదుచేసాడు. టీమ్‌స్కోరు 209వద్ద ఇషాన్‌కిషన్ సెంచరీ ముంగిట ఔట్ అయిపోగా చివరిలో సంజుశాంసన్ 30 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 36 బంతుల్లో ఒకబౌండరీ, ఒక సిక్సర్‌సాధించి గెలుపు లాంఛనాన్ని 45.5 ఓవర్లలో చివరిగా శ్రేయస్ అయ్యర్ తన బౌండరీతో పూర్తిచేసాడు.

# బౌలర్‌క్యాచ్‌కు అడ్డుతగిలిన బ్యాటర్



## మాథ్యూవేడ్ వైఖరిపై ఇంగ్లండ్ అక్కసు

**పెర్త్:** ఆస్ట్రేలియా ఇంగ్లండ్‌మధ్య ఆదివార ంజరిగిన తొలి టి20 మ్యాచ్‌లో వివాదం రాజుకుంది. మొదట బ్యాటింగ్‌చేసిన ఇంగ్లండ్ టీమ్ ఆరువికెట్ల నష్టానికి 208 పరుగులుచేసింది. అనంతరం లక్ష్యఛేదనలో ఆసీస్ తొమ్మిది వికెట్ల నష్టానికి 200 పరుగులుమాత్రమేచేసపింది. దాంతో ఇంగ్లండ్ 9 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆస్ట్రేలియా విజయానికి 24 బంతుల్లో 40 పరుగులు అవసరమైన దశలో మాథ్యూవేడ్ వ్యవహరించిన తీరు వివాదాస్పదం అయింది. ఇన్నింగ్స్ 17వ ఓవర్‌వేసిన మార్క్‌వుడ్‌బౌలింగ్‌లో మడోబంతిని మాథ్యూవేడ్ పుల్‌చేసేందుకు యత్నించాడు. బ్యాట్ టాప్ ఎడ్జ్ తాకిన బంతి అనంతరం ఆతని హెల్మెట్‌ని తాకి గాల్లోకి లేచింది. దాంతో బంతి గమనాన్ని పట్టించుకోనిమాత్యూవేడ్ సింగిల్ కోసంముందుకు పరుగెత్తాడు. కానీ నాన్‌స్ట్రైక్ ఎండ్‌లో ఉన్న డేవిడ్‌వార్నర్ బంతి అక్కడే ఉందని హెచ్చరించడంతో పిచ్‌మధ్యలోనుంచి మళ్లీ మాథ్యూవేడ్ వెనక్కివచ్చేసాడు. గాల్లోకి లేచిన బంతిని క్యాచ్‌గా అందుకునేందుకు బౌలర్ మార్క్‌వుడ్ పరుగుతెత్తుకుంటూ స్ట్రైక్ ఎండ్‌వైపు రాగానే అదేసమయంలోమాథ్యూవేడ్‌కూడా క్రీజులోకి వచ్చేందుకు వెనక్కితిరిగాడు. ఈక్రమంలో మాథ్యూవేడ్‌చేయి మార్క్‌వుడ్‌కు తగిలింది. మార్క్‌వుడ్‌వేగంగా క్యాచ్‌కోసం ముందుకురాలేకపోయాడు. మాథ్యూవేడ్‌మాత్రం క్రీజులోకిరాగా క్యాచ్‌నేలపాలైంది. దాంతో క్యాచ్‌నిచేజార్చేందుకు మాథ్యూవేడ్ మార్క్‌వుడ్‌కి అడ్డుగా వచ్చాడని ఇంగ్లండ్‌టీమ్ ఆతడిపై ఫిర్యాదుచేసింది. అయితే థర్డ్ అంపైర్ పరిశీలనలో మాథ్యూవేడ్ ఉద్దేశ్యపూర్వకంగా చేయలేదని తేల్చాడు. అయినా ఇంగ్లండ్‌టీమ్ అసంతృప్తిని వెళ్లగక్కింది.

# డేనియల్‌బౌలింగ్‌లో ఎగిరిపడిన బెన్‌స్టోక్స్



**పెర్త్:** టి20 ప్రపంచకప్‌కు ముందు ఇంగ్లండ్‌స్టార్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్‌కి పెద్దప్రమాదం తప్పింది. పెర్త్ వేదికగా ఆసీస్‌తో ఆదివారం జరిగినమొదటి మ్యాచ్‌లో రివర్స్ స్వీప్ ఆడబోయి బెన్‌స్టోక్స్ బంతిని కనెక్ట్‌చేయడంలో విఫలం అయ్యాడు. దాంతో బంతినేరుగా ఆతని శరీరంపైకి దూసుకువచ్చింది. బంతి తగిలిన తీరుకి క్రీజులో బెన్‌స్టోక్స్ ఎగిరి కిందపడ్డాడు. మ్యాచ్‌లో ఇన్నింగ్స్ 14వ ఓవర్‌వేసిన ఫాస్ట్‌బౌలర్ డేనియల్‌శామ్స్ మొదటి బంతిని స్లోడెలివరీరూపంలో సంధించాడు. దాంతో ఆబంతిని మిడాన్‌దిశగా హిట్‌చేసిన బెన్‌స్టోక్స్ రెండుపరుగులుచేసాడు. తర్వాత బంతిని కూడా స్లోడెలివరీరూపంలో విసురుతాడని ఊహించిన స్టోక్స్ రివర్స్ స్వీప్‌షాట్ ఆడబోయాడు. కాని డేనియల్‌శామ్స్ బంతివేగం పెంచి గుడ్‌లెంగ్త్‌రూపంలో సంధించాడు. బంతిని కాస్తలోపలికి టర్న్‌చేసాడు. దాంతో బెన్‌స్టోక్స్ బంతినికనెక్ట్‌చేయలేకపోయాడు. దీనితో బంతిస్టోక్స్‌పైకి దూసుకువెళ్లి ఆతనిహెల్మెట్‌కిందభాగంలో తగిలింది. తప్పించుకునేందుకు యత్నించినా లాభంలేకపోయింది. బంతితగిలిన తీరుకు స్టోక్స్ గాల్లోనే ఒరౌండ్‌వేసి కిందపడ్డాడు. ఇంగ్లండ్ ఫిజియో మైదానంలోకి వెళ్లి బెన్‌స్టోక్స్ గాయం పరిశీలించాడు. కొద్దిసేపటికే బెన్‌స్టోక్స్ మళ్లీ బ్యాటింగ్‌ని కొనసాగించినా 9పరుగులతో నిమిషాల్లోనే ఔట్ అయ్యాడు.



# వెంటాడుతున్న ఊర్వశి

## టి20 ప్రపంచకప్‌మ్యాచ్‌లుచూస్తానని ఆసీస్‌కు పయనం

**ముంబయి:** టి20 ప్రపంచకప్‌కోసం టీమిండియా ఇటీవలే ఆస్ట్రేలియా బయలుదేరి వెళ్లింది. ఆసీస్‌గడ్డపై ఆటగాళ్లుప్రాక్టీస్‌కూడా ప్రారంభించారు. బాలివుడ్‌నటి ఊర్వశి రౌతేలా ఈ మ్యాచ్‌లకోసం ఇపుడు ఆస్ట్రేలియా వెళ్లింది. తాను విమానంలో వెళ్లే ఫోటోను దిగిన ఫోటోను ఇన్‌స్టాలోపోస్టుచేసింది. నామనసుమాట విన్నాను. ఆస్ట్రేలియా బయలుదేరాను అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఆమె పంత్‌కోసమే ఆస్ట్రేలియా వెళ్లిందని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. నువ్వెక్కడుంటే నేనక్కడుంటా అన్నట్టుగా పంత్‌నువెతుక్కుంటూ మరీ ఆసీస్‌వెళ్లిన నటిని రిషబ్‌ఫ్యాన్స్ ట్రోల్‌చేస్తున్నారు. కొంతకాలంగా ఈజోడీ సోషల్‌మీడియాలో హాట్‌టాపిక్ అయ్యారు. మిస్టర్ ఆర్పీ నాకోసం పదిగంటలపాటు హోటల్ లాబీలో వెయిట్‌చేసాడు. తాను షూటింగ్‌నుంచి వచ్చి నిద్రపోయానని, 17 మిస్డ్‌కాల్స్ ఆర్పీవే ఉన్నాయని, నాకు బాధ అనిపించిందని పోస్టులు కూడా పెట్టింది. మరోసారి ముంబైలో కలుస్తానని చెప్పానని అలాగే కలిశామని రౌతేలా ఒక ఇంటర్వ్యూలోకూడా చెప్పింది. దీనిపై పంత్‌కూడా సీరియస్ అయ్యాడు. పాపులారిటీకోసం హెడ్‌లైన్లలో నిలిచేందుకు ఇలా అలవోకగా అబద్ధాలు ఆడతారని, నన్ను వదిలేయ్ అక్క నీకో దండం అంటూ ఇన్‌స్టాస్టోరీ పోస్టుచేసాడు. తర్వాత ఇద్దరూసైలెంట్‌అయ్యారు. కానీ కథ అక్కడితోముగియలేదు. ఆసియాకప్‌లో కూడా ఊర్వశి మ్యాచ్‌లకోసం దుబాయ్‌వెళ్లింది. దీనితోమరోసారి వీరిద్దరిపైనా సోషల్‌మీడియాలో రచ్చలాంటి చర్చజరిగింది. భయ్యాను దీదీ వదలడంలేదని ఒక నెటిజన్ స్పందిస్తే పంత్ ఏకాగ్రతను దెబ్బతీసేందుకు రౌతేలా ఆసీస్‌కు వెళుతుందా అని మరొకరు ప్రశ్నించారు. పబ్లిసిటీకోసమే ఊర్వశి పంత్‌వెనుక పడుతోందన్న ట్రోలింగ్స్ ఎక్కువపెరిగాయి.

# చెలరేగిన బట్లర్,హేల్స్

## తొలిమ్యాచ్‌లో ఆసీస్‌పై ఇంగ్లండ్ గెలుపు

**పెర్త్:** టి20 ప్రపంచకప్‌కు ముందు మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్ ఆడేందుకు ఆస్ట్రేలియాలోపర్యటిస్తున్న ఇంగ్లండ్‌జట్టుకు మంచి సక్సెస్ వచ్చింది. ఆతిథ్యజట్టుతో ఆదివారం జరిగిన తొలిమ్యాచ్‌లో ఇంగ్లండ్ 8 పరుగులతేడాతో విజయం సాధించింది. చివరినిమిషంవరకూ ఉత్కంఠభరితంగా సాగిన ఈమ్యాచ్‌లో భారీ స్కోరుచేసిన ఇంగ్లండ్ ఎట్టకేలకు గెలిచింది. టాస్‌ఓడి తొలుత బ్యాటింగ్‌చేసిన ఇంగ్లండ్‌జట్టులో ఓపెనర్లు జోస్ బట్లర్ 32 బంతుల్లో 68 పరుగులుచేసాడు. ఎనిమిదిఫోర్లు, నాలుగు సిక్స్‌లుసాధించాడు. అలెక్స్ హేల్స్ 51 బంతుల్లో 84 పరుగులుచేసాడు. 12ఫోర్లు, మూడు సిక్స్‌లు చేసి ఇద్దరూ చెలరేగిపోయారు. నిర్ణీత ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 208 పరుగుల భారీస్కోరుచేసింది. ఇద్దరూ తొలివికెట్‌కు 11.2 ఓవర్లలో 132పరుగులుజోడించగా తర్వాతవచ్చిన బ్యాటర్లు విఫలం అయ్యారు. చివరిలో క్రిస్‌వోక్స్ ఐదు బంతుల్లో 13పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇంగ్లండ్‌స్కోరు 200దాటేసింది. ఆసీస్‌బౌలర్లలో స్వెప్సన్‌మూడు, కేన్‌రిచర్డ్‌సన్ డేనియల్‌సామ్స్, స్టోయినిస్ తలోవికెట్ తీసారు. లక్ష్యఛేదనకు బరిలోకి దిగిన ఆస్ట్రేలియా తొలినుంచేప్రత్యర్థిపై ఎదురుదాడికి దిగింది. ఓపెనర్ డేవిడ్ వార్నర్ 44 బంతుల్లో 73 పరుగులుచేసాడు. ఎనిమిదిఫోర్లు, రెండుసిక్సులుసాధించాడు. మిచేల్ మార్ష్ 26 బంతుల్లో 36 పరుగులుచేసాడు. స్టోయినిస్ 15 బంతుల్లో 35పరుగులుచేసి చెలరేగారు. ఓదశలో ఆసీస్‌సులువుగా గెలుస్తుందనిపించింది. చివరిలోమార్క్‌వుడ్ 3 వికెట్లుతీసాడు. ఆసీస్ లక్ష్యానికి తొమ్మిదిపరుగుల దూరంలోనే నిలిచిపోయింది. ఇంగ్లండ్ బౌలర్లలో మార్క్‌వుడ్ ఆసీస్‌పతనం శాసించాడు. రీస్‌టాప్లే, శామ్‌కరన్ తలో రెండువికెట్లు, ఆదిల్‌రషీద్ ఒకటివికెట్‌తీసారు. ఇక ఇంగ్లండ్‌బ్యాటర్ హేల్స్‌కు మాన్ ఆఫదిమ్యాచ్ అవార్డువచ్చింది. తదుపరిమ్యాచ్ బుధవారం జరుగుతుంది.



# వెండి నగలు, నాణేలకు హాల్‌మార్కింగ్?

**ముంబై, అక్టోబరు 9:** బంగారు ఆభరణాలకు హాల్‌మార్కింగ్ అవసరం. ఈ నియమాలు మనందరికీ తెలుసు. అయితే వెండి ఆభరణాలు, నాణేల హాల్‌మార్కింగ్ కూడా తప్పనిసరి కాదా? అనే ప్రశ్న తలెత్తుతోంది. పండుగసీజన్ నేపథ్యంలో బంగారం, వెండి ఆభరణాలు జోరుగా కొనసాగుతున్నాయి. వెండి ఆభరణాలకు హాల్‌మార్క్ ఎందుకు లేదన్న ప్రశ్న కూడా తలెత్తవచ్చు. విని



యోగదారులు స్వచ్ఛమైన ఆభరణాలను పొందాలంటే హాల్‌మార్క్ తప్పనిసరి చేసింది కేంద్రం. ఈ నిబంధనలు జూన్ 1, 2022న అమల్లోకి వచ్చింది. ఈ తేదీ తర్వాత ఏ నగల వ్యాపారి హాల్‌మార్క్ లేకుండా బంగారు ఆభరణాలను విక్రయించలేరు. బ్యూరోఆఫ్‌ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) ప్రకారం నగల వ్యాపారి హాల్‌మార్క్ ఉన్న వెండి ఆభరణాలను మాత్రమే విక్రయించడం తప్పనిసరి కాదు. ఎవరైనా స్వర్ణకారుడు హాల్ మార్కింగ్‌తో వెండి ఆభరణాలు విక్రయించాలనుకుంటే విక్రయించుకోవచ్చు. కానీ ప్రభుత్వం నుంచి తప్పనిసరిగా ఉండాలనే నిబంధన లేదు. దీంతో ఆభరణాల స్వచ్ఛత పెరిగి కస్టమర్లలో నగల వ్యాపారిపై నమ్మకం పెరుగుతోంది. కస్టమర్ కోరుకుంటే అతను ఆభరణాల వ్యాపారి నుంచి హాల్‌మార్కింగ్ కోరవచ్చు. దీని కోసం స్వర్ణకారుడు హాల్ మార్కింగ్ కోసం కొంత రుసుము వసూలు చేస్తారు. కస్టమర్‌కు హాల్‌మార్కింగ్ కావాలనుకుంటే నగల వ్యాపారి ఆభరణాలను తయారు చేసి హాల్‌మార్క్ పరీక్షా కేంద్రానికి పంపుతాడు. అప్పుడు హాల్ మార్కింగ్ ఛార్జీని జోడించి ఆభరణాలు కస్టమర్‌కు అందచేస్తాడు. బంగారంపై హాల్ మార్కింగ్ గుర్తు ఉన్నట్లే, వెండి ఆభరణాలకు కూడా హాల్‌మార్కింగ్ గుర్తు ఉంటుంది. బిఐఎస్ గుర్తుతో ఆభరణాలపై సిల్వర్ అని రాయబడుతుంది. వెండి స్వచ్ఛత గ్రేడ్ లేదా ఫైన్‌నెస్ కూడా రాయబడుతుంది. హాల్ మార్కింగ్ చేసే కేంద్రం, ఆ కేంద్రం గుర్తింపు గుర్తును వెండి నగలకు అతికిస్తారు. దీంతో పాటు వెండి ఆభరణాలపై నగల వ్యాపారి గుర్తు లేదా తయారీదారు గుర్తింపు గుర్తును కూడా ముద్రించాల్సి ఉంటుంది. వెండి ఆభరణాల హాల్ మార్కింగ్‌తో, ఏ గ్రేడ్ ఆభరణా లను కొనుగోలు చేశారో వినియోగదారుడికి తెలుస్తుంది. స్వర్ణకారులు తరచుగా వెండికి సీసం పదార్థాన్ని జోడిస్తారు. ఇది వెండి నగలు లేదా పాత్రలను తయారు చేయడానికి సులభతరం అవుతుంది. చాలా మంది ప్రజలు తినడానికి, తాగడానికి వెండి పాత్రలను ఉపయోగిస్తారు. అంటువంటి పరిస్థితిలో ఆ పాత్రలో ఎక్కువ సీసం ఉంటే అది ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుంది. హాల్‌మార్కింగ్ చేస్తే వెండి ఆభరణాలు, పాత్రల్లో సీసం ఎంత ఉందో తెలుస్తుంది. దీంతో వెండిస్వచ్ఛత గురించి కూడా కస్టమర్లకు సమాచారం అందుతుంది.


# యుఎస్ ఐటి దిగ్గజం రివర్స్ గేర్

**వాషింగ్టన్, అక్టోబరు 9:** ప్రస్తుతం ఐటి కంపెనీల్లో కోల్డ్ వార్ నడుస్తోంది. ఉద్యోగులకు యజమాన్యాలకు మధ్య ఇది గ్యాప్ పెంచుతోంది. ఇదే క్రమంలో అమెరికాకు చెందిన ప్రఖ్యాత టెక్ కంపెనీ కూడా జతకట్టింది. కరోనా తర్వాత పరిస్థితులు నార్మల్ అవుతాయని భావించిన కంపెనీలకు అనుకోని కష్టాలు వచ్చిపడ్డాయి. ఆర్థిక ప్రభావం ఉన్నప్పటికీ భారత్‌లోని ఐటి రంగం మాత్రం గత 3 యేళ్లుగా అభివృద్ధి చెందుతూనే ఉంది. కానీ రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఐటి రంగాన్ని పరోక్షంగా ప్రభావితం చేస్తోంది. ఇవిగో ఉద్యోగాలు అంటూ చేతిలో ఆఫర్ లెటర్లు పెట్టిన కంపెనీలు ఇప్పుడు వాటిని క్యాన్సిల్ చేసేస్తున్నాయి. అసలు ఎంపిక చేసుకున్న తర్వాత వారిని ఎందుకు పిలవడం లేదు? భారతీయ ఐటి కంపెనీలకు ఏమైంది? కొత్త ప్రాజెక్టులకు గ్లోబల్ మందగమనం, ఇప్పటికేఉన్న ప్రాజెక్ట్‌లలో తగినంత నగదు ప్రవాహ మార్జిన్‌ల కారణంగా భారతీయ ఐటి కంపెనీలు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నాయి. దీని వల్ల విప్రో, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రాలు ఎంపిక చేసుకున్న ఉద్యోగులను కూడా తిరస్కరిస్తున్నాయి. అమెరికాకు చెందిన యాక్సెంచర్ కూడా క్యాంపస్ ప్లేస్‌మెంట్ ద్వారా అక్టోబరు 2021లో ఎంపిక చేసుకుంది. వివిధ కారణాల చేత వారికి అందించిన ఆఫర్ లెటర్లను కంపెనీలు రిజెక్ట్ చేస్తున్నాయి. చేస్తున్నాయి. చాలా నెలల తర్వాత ఆన్‌బోర్డింగ్ లేకుండానే సెప్టెంబరు 30 ఇచ్చిన లేఖలో వారి నియామకాన్ని 2023కి వాయిదా వేసింది. ఈ విషయంపై యాక్సెంచర్ కానీ, కళాశాలలు యాజమాన్యాలు కానీ బాధ్యత స్వీకరించడానికి నిరాకరిస్తున్నారని బాధిత గ్రాడ్యుయేట్లు చెబుతున్నారు. ఇక విప్రో, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, యాక్సెంచర్ కంపెనీల్లో చేరేందుకు తమ పాత కంపెనీని వదిలి వెళ్లిన చాలా మందికి ఇప్పుడు ఉద్యోగం లేకుండా పోవడం బాధాకరం. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న గడ్డు పరిస్థితుల కారణంగా కేవలం భారతీయ ఐటి కంపెనీలకే కాకుండా, గూగుల్, మెటా, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజాలు కూడా ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఈ కంపెనీలు కొత్త ఉద్యోగుల నియామకాన్ని పూర్తిగా నిలిపివేశాయి.




# ఇకపై చెక్ బౌన్స్ కేసుల్లో కొత్త రూల్స్

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** చెక్ బౌన్స్ విషయంలో కఠినచర్యలు తీసుకోవాలని ఆర్థిక మంత్రిత్వ శాఖకు పరిశ్రమల విభాగం పిహెచ్‌డిసిసిఐ సూచించింది. చెక్ బౌన్స్ విషయంలో బ్యాంకు నుంచి చెక్కు జారీచేసిన వారి ఉపసంహారణను కొన్ని రోజుల పాటు నిలిపి వేయాలని పరిశ్రమ సంఘం తెలిపింది. ప్రభుత్వం అటువంటి చట్టాన్ని తీసుకురావాలని, చెక్కు చెల్లించని తేదీ నుంచి 90 రోజుల లోపు ఇరు పక్షాల మధ్య మధ్యవర్తిత్వం ద్వారా సమస్యను పరిష్కరించాలని పిహెచ్‌డిసిసిఐ తెలిపింది. ఓ నిర్దిష్ట బ్యాంకులో నిర్దిష్టవ్యక్తికి నిర్ణీత మొత్తంచెల్లించాలని కోరుతూ బేషరతుగా ఇచ్చిన లిఖిత పూర్వక ఆర్డరు చెక్కు అంటారు. నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ చట్టం



సెక్షన్ 6 ప్రకారం బ్యాంకు పేరిట రాసి ఇచ్చిన బిల్ ఆఫ్ ఎక్చేంజ్. చెక్కు గ్రహీతకు బ్యాంకు వారు చెక్కు రాసి ఇచ్చిన వ్యక్తి ఖాతాలో సరిపడ డబ్బు ఉన్నప్పుడు దానిని స్వీకరించి డబ్బు చెల్లిస్తారు. చెక్కును ఎండార్స్‌మెంట్ ద్వారాగాని స్వాధీనం చేయడం ద్వారా గానీ బదిలీ చేయవచ్చు. ఆర్థిక వ్యవస్థలో లావాదేవీలు నిర్వహించబడ దానికి చెక్కు అనేది చాలా ముఖ్యమైనదిగా సాధనం. ఆర్థిక లావాదేవీల్లో ఈ చెక్కు కీలక పాత్ర పోషిస్తోంది. వివిధ రకాల కొనుగోలుదారులు చేసే చెల్లింపుల కోసం దీనిని ఉపయోగిస్తారు. చెక్కునువ్యక్తులు, సంస్థలు, ప్రభుత్వాలు వినియోగిస్తుంటాయి. అంతర్గతంగా ఒక ఖాతా నుంచి మరొక ఖాతాకు నగదును బదిలీ చేయడానిక లేదా నగదును తీసుకోవడానికి ఈ చెక్కును వినియోగిస్తారన్న విషయం విదితమే. సేవింగ్స్ లేదా కరెంట్ ఖాతా కలిగిన వ్యక్తి చెక్కులను బ్యాంకు నుంచి తీసుకోవచ్చు. పలు రకాల చెల్లింపుల కోసం ఈ చెక్కులను వినియోగించవచ్చు. అయితే కొన్ని సందర్భాల్లో జారీచేసిన చెక్కు బౌన్స్ అవుతుంటుంది. ఇందుకు పలు రకాల కారణాలు ఉంటాయి.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | | (Rs. Per Kg) |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 129 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 151 |
| విత్ స్కిన్ | (with skin) | 291 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 249 |

# వీనస్ పైప్స్ అండ్ ట్యూబ్స్ ఇన్వెస్టర్లకు భారీ రిటర్న్‌లు

**ముంబై, అక్టోబరు 9:** వీనస్ పైప్స్ అండ్ ట్యూబ్స్ కంపెనీ ఐపిఒ నాలుగు నెలల కింద మే 24న మార్కెట్లో లిస్ట్ అయింది. ఇష్యూ సమయంలో కంపెనీ షేరు ధర రూ.326గా ఉంది. అప్పట్లో 4శాతం ప్రీమియంతో రూ.337.50కు జాబితా చేయబడింది. ఈ క్రమంలో స్టాక్ 92 శాతం పెరిగింది. స్టాక్ తాజాగా యేడాది గరిష్టధర అయిన రూ.652కు చేరింది. రానున్న కాలంలో కూడా కంపెనీ షేరు ధర తన పరుగున కొనసాగిస్తుందని సెంట్రమ్ బ్రోకరేజ్ అంచనా వేసింది. అలా స్టాక్‌కు రూ.764 స్థాయికి చేరుకుంటుందని వెల్లడిస్తూ బై రేటింగ్ అందించింది. కంపెనీ ప్రస్తుతం దేశంలో రెండవ అతిపెద్ద తయారీదారుగా అవతరించిందని బ్రోకరేజ్ వెల్లడించింది. ప్రస్తుతం కంపెనీ ఎబిటా మార్జిన్ రత్నమణి పైప్స్ కంటే తక్కువగా ఉందని వెల్లడించింది. ఐపిఒ నుంచి సేకరించిన నిధులను కంపెనీ ప్రాజెక్ట్‌ల కోసం ఉపయోగిస్తోంది. వీసన్ పైప్స్ అండ్ ట్యూబ్స్ గుజరాత్ కేంద్రంగా పనిచేస్తున్న కంపెనీ. ఇది స్టెయిన్‌లెస్ స్టీల్ పైప్స్, ట్యూబ్‌ల తయారీ, ఎగుమతి వ్యాపారంలో నిమగ్నమై ఉంది. ప్రస్తుతం కంపెనీ కెమికల్స్, ఇంజినీరింగ్, ఫెర్టిలైజర్స్, ఫార్మాస్యూటికల్స్, పవర్, ఫుడ్ ప్రాసెసింగ్, పేపర్, ఆయిల్ అండ్ గ్యాస్ వంటి రంగాల్లోని కంపెనీల అవసరాల కోసం వీనస్ బ్రాండ్ పేరుతో ఉత్పత్తులను సరఫరా చేస్తోంది.



## వాణిజ్యం

# క్వాంట్ మ్యూచువల్ ఫండ్స్ రిటర్న్స్ అదుర్స్

**ముంబై, అక్టోబరు 9:** ప్రస్తుతం మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెరుగుతున్నాయి. క్వాంట్ మ్యూచువల్ ఫండ్ పథకాల్లో క్వాంట్ యాక్టివ్ ఫండ్, క్వాంట్ స్మాల్ క్యాప్ ఫండ్, క్వాంట్ మిడ్ క్యాప్ ఫండ్ ఉన్నాయి. ఈ మ్యూచువల్ ఫండ్‌లు గత 5 సంవత్సరాలలో 20శాతం, లేదా అంతకంటే ఎక్కువ కార్గ్‌ని అందించాయి. దాదాపు 3.5సంవత్సరాలలో పెట్టుబడిదారుడి డబ్బును రెట్టింపు చేశాయి. గత 5 సంవత్సరాలలో క్వాంట్ టాక్స్ ప్లాన్ గ్రోత్ ప్లాన్, క్వాంట్ యాక్టివ్ ఫండ్ 22 శాతం కంటే ఎక్కువ కార్గ్‌ని నమోదు చేశాయి. క్వాంట్ మిడ్ క్యాప్ ఫండ్ గ్రోత్ ప్లాన్ గత 5 సంవత్సరాలలో సుమారు 20 శాతం కార్గ్ నమోదు చేసింది. క్వాంట్ స్మాల్ క్యాప్ ఫండ్‌లో ఐదేళ్ల క్రితం రూ.లక్షల ఇన్వెస్ట్ చేసి ఉంటే ప్రస్తుతం 2.60లక్షలకు పెరిగి ఉండేది. క్వాంట్ యాక్టివ్ ఫండ్, క్వాంట్ స్మాల్ క్యాప్ ఫండ్, క్వాంట్ మిడ్‌క్యాప్ ఫండ్ దాని పెట్టుబడిదారులకు 20శాతం లేదా అంతకంటే ఎక్కువ రాబడిని ఇచ్చిందని ప్రొఫిషియెంట్ ఈక్విటీస్ వ్యవస్థాపకుడు అండ్ డైరెక్టర్ అన్నారు. క్వాంట్ యాక్టివ్ ఫండ్ జనవరి 2013న ప్రారంభమైంది. క్వాంట్‌యాక్టివ్ ఫండ్ డైరెక్ట్-గ్రోత్ నిర్వహణలో ఉన్న ఆస్తులు జూన్ 30, 2022 నాటికి 2856.6 కోట్ల రూపాయలుగా ఉన్నాయి. ఫండ్ ఎక్స్‌పెన్స్ రేషియో




0.58శాతం, ఇది అదే కేటగిరీలోని మెజారిటీ ఇతర ఫండ్‌ల కంటే తక్కువగాఉంది. మునుపటి ఐద సంవత్సరాలలో ఫండ్ వార్షిక సిప్ రాబడి 31.88 శాతంగా ఉంది. గత సంవత్సరంలో ఫండ్ రాబడి 12.65 శాతం నమోదు చేసింది.

# సెబి నిర్ణయంతో పెరగనున్న స్టాక్ బ్రోకరేజ్ ఫీజులు !

**ముంబై, అక్టోబరు 9:** దేశంలోని స్టాక్‌మార్కెట్ల పనితీరు, పెట్టుబడిదారుల రక్షణకు సంబంధించిన విషయాలను సెబి చూసుకుంటుంది. ఇందులో భాగంగా సెబి తాజాగా కొత్త నిబంధనలను ప్రవేశపెడుతోంది. వీటి అమలు వల్ల ఇన్వెస్టర్లు బ్రోకరేజ్ ఛార్జీలు పెరగవచ్చని జెరోధా సంస్థ సిఇఒ నితిన్ కామత్ వెల్లడించారు. పెట్టుబడిదారుల భద్రతను పెంచే పనిలో భాగంగా కొత్త నిబంధనను అమ ల్లోకి తెచ్చింది. వీటి ప్రకారం బ్రోకరేజ్ సంస్థలు తమ డీమ్యాట్ ఖాతాలో వినియో గించని మొత్తాన్ని కస్టమర్‌ల బ్యాంకు ఖాతాకు తిరిగి చెల్లించాల్సి ఉంటుందని ప్రకటించాయి. దీని కారణంగా కంపెనీలకు ఖర్చులతో పాటు ఆపరేటింగ్ రిస్క్ పెరుగుతుందని నితిన్ కామత్ అన్నారు. దీని వల్ల ఆదాయంపై ప్రభావంపడుతుందని అన్నారు. ఇదే సమయంలో కంపెనీలురోజువారీ వర్కింగ్ కేపిటల్ కోసం మరింత సొమ్మును సమీకరించుకోవాల్సి రావచ్చని అభిప్రాయపడ్డారు. తాజా నిబంధనల ప్రకారం బ్రోకరేజ్ కంపెనీలు ప్రతి నెల మొదటి శుక్రవారం ఇన్వెస్టర్ల అకౌంట్లో మిగిలిన బ్యాలెన్స్ తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఈ రెండు ఎంపికల్లో ఏది కావాలనే విషయాన్ని కస్టమర్లే ఎంచుకోవచ్చని సెబి వెల్లడించింది. ట్రేడింగ్ ఖాతాల్లోని నిధులు సురక్షితంగా ఉన్నాయని ఇది నిర్ధారిస్తుంది. అయితే నిబంధన కస్టమర్ భద్రతకు మంచివే అయినప్పటికీ, ఫలితంగా బ్రోకరేజ్‌రేట్లపై ఒత్తిడి పెరుగుతుందని కామత్ చెప్పారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.